Pubilshed from Vijayawada
PRGI NO : APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




విజయవాడ VIJAYAWADA | సంపుటి : 15 Vol.No : 15 | సంచిక : 79 Issue No : 79 | శుక్రవారం Friday | జూన్ 26, 2026 26 JUNE 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## వెనిజువెలాను వణికించిన వరుస

# భూకంపాలు

## 164 మంది మృతి



- 971 మందికి పైగా గాయాలు
- లా గ్వైరా ప్రాంతంలో భారీ విధ్వంసం
- నేలమట్టం అయిన భారీ భవనాలు..ఇళ్లు, భవన సముదాయాలు
- ప్రధాన విమానాశ్రయం, మెట్రో సేవలకు అంతరాయం
- పలు దేశాల నుంచి సహాయక బృందాల రాక



వెనిజులా : వరుస భూకంపాల ధాటికి వెనిజులాలో ఇప్పటి వరకు 164 మంది చనిపోయినట్లు గుర్తించారు. మరో 971 మంది తీవ్రంగా గాయపడ్డారు. భవనాల శిథిలాల కింద చాలా మంది చిక్కుకుపోయినట్లు అనుమానిస్తు న్నారు. దీంతో మృతుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. గత వందేళ్లలో ఆ దేశాన్ని తాకిన అత్యంత శక్తిమంతమైన భూకంపాల్లో ఇవి ఒకటిగా నమోదయ్యాయి.

⏭ వివరాలు 2లో..



## వెనిజులా భూకంప మృతులకు మోడీ సంతాపం

న్యూఢిల్లీ : వెనిజులా రాజధాని కారకాస్‌లో సంభవించిన తీవ్ర భూకంపాల వల్ల 32 మంది మృతి చెందారు. వరుస భూప్రకంపనల వల్ల పలు భవనాలు కుప్పకూలి పోయాయి. ఆస్తి, ప్రాణ నష్టం జరిగింది. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోడీ విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలోని మృతులకు సంతాపం, బాధిత కుటుం బాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కాగా, వెనిజులాలో సంభవించిన తీవ్రమైన భూకంపాల వల్ల జరిగిన విధ్వంసం పట్ల నేను తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాను. భారత ప్రజల తరపున, వెనిజులా ప్రభుత్వానికి, ప్రజలకు, ముఖ్యంగా తమ ప్రియమైన వారిని కోల్పోయిన కుటుంబాలకు నా హృదయ పూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాను.

2 లో

## గంగా-కావేరి అనుసంధానంతో భారత్

# అన్ స్టాపబుల్



- తుంగభద్ర గేట్ల పునరుద్ధరణతో రైతుల ప్రయోజనాలు కాపాడాం
- ఏపీ,కర్ణాటక, తెలంగాణా సీఎంల సమావేశం ఓ చారిత్రాత్మకం
- కర్ణాటకలోని హోసపేట బహిరంగసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్, కర్ణాటక, తెలంగాణ సీఎంలతో కలిసి క్రస్ట్ గేట్లు ప్రారంభించిన సీఎం

ప్రజాభూమి ప్రతినిధి,హోసపేట :

కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలిసి తుంగభద్ర ప్రాంత రైతుల ప్రయోజనాలపై చర్చించడం చారిత్రాత్మక ఘట్టమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రాలు వేరైనా దేశంగా మనమంతా ఒక్కటేనని, రైతుల సంక్షేమం కోసం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. మూడు రాష్ట్రాల రైతులకు సాగునీటిని, ప్రజలకు తాగు నీటిని అందిస్తున్న తుంగభద్ర డ్యామ్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని సీఎం చెప్పారు.

2

2024 ఆగస్టులో తుంగభద్ర ప్రాజెక్టులో 19వ నెంబరు గేటు కొట్టుకుపోవటంతో తక్షణం స్పందించి స్టాప్ లాక్ గేట్ అమర్చామని అన్నారు. ప్రాజెక్టు మరమ్మతులో భాగంగా రూ.51 కోట్ల వ్యయంతో మొత్తం 33 కొత్త గేట్లను ఏపీ, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా వీటిని ఏర్పాటు చేశామన్నారు. ఈ గేట్ల ప్రారంభోత్సవంలో ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి,

## తిరువళ్లూర్ సీఫుడ్ ప్రాసెసింగ్ కేంద్రంలో గ్యాస్ లీక్



**11 మంది మృతి**

తిరువళ్లూర్ : ఇటీవల తిరువళ్లూర్ జిల్లాలో సీ ఫుడ్ ప్రాసెసింగ్, ఎక్స్‌పోర్ట్ కేంద్రంలో అమ్మోనియా గ్యాస్ లీక్ అయిన ఘటనలో మృతుల సంఖ్య గురువారం నాటికి 11కి చేరింది. మృతుల్లో ఒక మహిళ కూడా ఉన్నారు.

2 లో




## త్వరలో ఇరాన్ అణు కేంద్రాల తనిఖీ

- ఐఏఈఏ

టోక్యో: ఇరాన్ అణు కేంద్రాల తనిఖీల అంశంలో అంతర్జాతీయ అణుశక్తి సంస్థ (ఐఏఈఏ) మరియు ఇరాన్ ప్రభుత్వాల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమవు తున్నాయి. అమెరికా-ఇరాన్ ఒప్పందం ప్రకారం అణు కేంద్రాల్లో తనిఖీలు త్వరలో ప్రారంభమవుతాయని

2 లో



## ప్రభుత్వ బస్సులో ప్రయాణించిన తమిళనాడు సీఎం విజయ్

- 300 కొత్త బస్సులను ప్రారంభించిన విజయ్
- ఒక బస్సు ఎక్కి ప్రయాణించిన సీఎం
- డ్రైవర్, కండక్టర్‌తో ఫొటోలకు పోజులిచ్చిన విజయ్

తమిళనాడు : తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ఈరోజు చెన్నైలో రాష్ట్ర ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ బస్సులో ప్రయాణించారు. తమిళనాడు వ్యాప్తంగా ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయడానికి, కనెక్టివిటీని పెంచడానికి ఆ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 300 బస్సులను ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ లో ప్రవేశపెట్టింది. ఈ బస్సులను విజయ్ అధికారికంగా జెండా ఊపి ప్రారంభించారు.

- మిగతా 2లో..

## రాష్ట్రం ఆర్థిక మాంద్యం వైపు

# వెళుతోంది

- వైసీపీ అధినేత జగన్
- డ్వాక్రా సంఘాలకు వడ్డీ రాయితీపై కూటమి ప్రభుత్వం మాట తప్పిందన్న జగన్
- వడ్డీ రాయితీ కింద ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని మండిపాటు
- 2025-26లో రాష్ట్ర పన్ను ఆదాయ వృద్ధి -3.22 శాతంగా నమోదైందని విమర్శ

**ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :** ఏపీలోని కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. డ్వాక్రా మహిళలకు ఇచ్చిన కీలక హామీలను చంద్రబాబు సర్కార్ పూర్తిగా విస్మరించిందని, వడ్డీ రాయితీ పథకాన్ని నిలిపివేసి మహిళా సంఘాలను నిర్వీర్యం చేస్తోందంటూ ఎక్స్ వేదికగా ఆయన సుదీర్ఘమైన పోస్ట్ పెట్టారు. ఏపీలో పన్ను ఆదాయ వృద్ధి పడిపోయిందని, రాష్ట్రం ఆర్థిక మాంద్యం వైపు వెళ్తోందంటూ ఆందోళన వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం డ్వాక్రా సంఘాల రుణాలపై వడ్డీ రాయితీ పరిమితిని

- మిగతా 2లో..





## ఉద్యోగులకు భారీ భరోసా..

**ఉచిత బీమా, పీఆర్సీపైనా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ**

- రాష్ట్ర ఉద్యోగులు, పెన్షనర్లకు ఉచిత ప్రమాద బీమా
- 14 బ్యాంకులతో తెలంగాణ ప్రభుత్వం ఎంఓయూలు
- కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా వర్తింపు
- ప్రమాద బీమా కవరేజీ రూ.1 కోటి నుంచి రూ.1.5 కోట్లు
- విమాన ప్రమాద బీమా రూ.2 కోట్ల నుంచి రూ.3 కోట్లు
- పీఆర్సీ హామీని తప్పకుండా అమలు చేస్తామని సీఎం స్పష్టం

ప్రజాభూమి ప్రతినిధి, తెలంగాణ :

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రెగ్యులర్ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, ఇతర తాత్కాలిక ఉద్యోగులకు కూడా ఉచిత ప్రమాద బీమా సదుపాయం కల్పించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు 14 బ్యాంకులతో ప్రభుత్వం అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో సీఎం స్వయంగా ఒప్పందాలపై సంతకాలు చేసి పథకాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం, ప్రభుత్వం కోసం కష్టపడే ఉద్యోగుల భద్రతను కాపాడటం తమ బాధ్యత అని చెప్పారు. ఉద్యోగులు అడగక ముందే ప్రభుత్వం ముందడుగు వేసి ఈ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. పదవీ విరమణ తర్వాత కూడా బీమా ప్రయోజనాలు కొనసాగించేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు.ప్రమాద బీమా కింద ఉద్యోగులకు రూ.1 కోటి నుంచి రూ.1.5 కోట్ల వరకు కవరేజీ లభిస్తుందని తెలిపారు. విమాన ప్రమాదాల సందర్భంలో బ్యాంకులు రూ.2 కోట్ల నుంచి రూ.3 కోట్ల వరకు బీమా రక్షణ అందిస్తాయని వివరించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఉద్యోగులందరికీ సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల సంక్షేమంపై ప్రభుత్వం కట్టుబడి ఉందని రేవంత్ స్పష్టం చేశారు. పీఆర్సీ విషయంలో ఇచ్చిన హామీని

2

## యువతకు క్షమాపణ చెప్పి..

# రాజీనామా చేయండి



- ప్రధాన్‌పై రాహుల్ విమర్శలు

2లో..

న్యూఢిల్లీ : నీట్ ప్రశ్నాపత్రాల లీక్‌పై ఆందోళన చేస్తున్న యువతను ఉగ్రవాదులని కేంద్ర విద్యాశాఖా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలను లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ఖండించారు. యువతను అవమానించినందుకు దేశ యువతకు క్షమాపణ చెప్పి.. పదవికి రాజీనామా చేయాలని ధర్మేంద్ర ప్రధాన్‌ను రాహుల్ డిమాండ్ చేశారు.కాగా, అధికార అహంకారంలో మునిగిపోయిన మోడీ ప్రభుత్వం ఇప్పుడు అధ్వాన్న స్థితికి చేరుకుంది. తమ హక్కులు, న్యాయమైన పరీక్షలు, సురక్షితమైన భవిష్యత్తును మాత్రమే కోరుకుంటున్న విద్యార్థులను విద్యాశాఖ మంత్రి ఉగ్రవాదులు అని సంబోధించారు.

## పాస్‌పోర్ట్ ఫీజుల భారీ పెంపు..

- జూలై 1 నుంచి కొత్త ధరలు
- సాధారణ పాస్‌పోర్ట్‌పై రూ.1000 నుంచి రూ.1500 వరకు పెంపు
- తత్కాల్, మైనర్ల పాస్‌పోర్ట్ రుసుముల్లో కూడా గణనీయమైన మార్పులు
- నిర్వహణ ఖర్చులు పెరగడమే కారణమన్న విదేశాంగ శాఖ

న్యూఢిల్లీ : పాస్‌పోర్ట్ జారీకి సంబంధించిన రుసుములను కేంద్ర ప్రభుత్వం భారీగా పెంచింది. సవరించిన ధరలు 2026 జూలై 1 నుంచి అమల్లోకి రానున్నాయని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) వెల్లడించింది. ఈ మేరకు జూన్ 20న గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. పాస్‌పోర్ట్ సేవల నిర్వహణ ఖర్చులు పెరగడంతో సుదీర్ఘ విరామం తర్వాత ఈ పెంపు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

- మిగతా 2లో..




# సంపాదకీయం

## ఇరాన్‌తో ఆయిల్ డీల్‌కు మళ్లీ అవకాశం !

ప్రపంచం బాగుండాలంటే ముందు ట్రంప్ దూకుడుకు అక్కడి పార్లమెంట్ కళ్లెం వేయాలి. ఇరాన్‌పై ఇంకా ఆంక్షలు విధించడం, బెదిరించడం వంటివి చేయకుండా చూసుకోవాలి. ఎందుకంటే ఒక్క ట్రంప్ కారణంగా ప్రపంచం యావత్తూ అతలాకుతలం అయ్యింది. సునీమా వచ్చినంత పనయ్యింది. మళ్లీ కోలుకోవడమెలా అన్న సందిగ్ధంలో ప్రపంచ దేశాలు ఉన్నాయి. అన్ని దేశాల ఆర్థిక స్థితి దిగజారింది. ముఖ్యంగా భారత్ లాంటి అనేక దేశాల్లో ఆర్థిక సంక్షోభం నెలకొంది. ఈ క్రమంలో ఇరాన్‌ను తన మానా తను బతికేలా చూడాలి. ట్రంప్ ఇక తన దేశ పురోగతికి సమయం కేటాయిస్తే చాలు. హర్మూజ్ తెరుచుకోవడం, చమురు ధరలు దిగిరావడం అన్నది ఊరటనిచ్చే అంశం. ముఖ్యంగా భారత్‌కు పెద్ద ఊరట అని చెప్పాలి. అలాగే భారత్ ఎవరి వద్ద చమురు కొనాలో వద్దో అన్నది అమెరికాకు సంబంధించిన వ్యవహారం కాదు. భారత్ ఎవరితో వాణిజ్యం చేయాలో చేస్తుంది. ఎవరితో చమురు డీల్ చేసుకోవాలో చేసుకుంటుంది. అంతేగానీ వేలుపెట్టాలని ఇక ట్రంప్ చేడడం మానుకోవాలి. ట్రంప్ తీరువల్ల అమెరికా ఇప్పటికీ పీకల్లోతు ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయింది. అక్కడా చమురు ధరలు పెరిగాయి. నిరుద్యోగం పెరిగింది. అక్కడున్న వారిని వెళ్లగొట్టే ప్రయత్నంలో తీసుకుంటున్న నిర్ణయాలు ప్రణసంకటంగా మారాయి. ముఖ్యంగా భారతీయ టెక్కీలకు ఇదొక సమస్యగా మారింది. ఇకపోతే చమురు ధరలు దిగిరావడం, మళ్లీ హర్మోజ్ తెరుచుకోవడం తో ఇక స్వేచ్ఛా వాణిజ్యానికి అవకాశం వచ్చింది. దీనిపై అటు ట్రంప్ కానీ, ఇటు ఇరాన్ కానీ పేచీలు లేకుండా చూసుకోవాలి. పశ్చిమాసియాలో యుద్ధం ముగియడంతో పాటు ఇరాన్ చమురుపై అమెరికా ఆంక్షలను సడలించడం వంటి కారణాలతో క్రూడాయిల్ ధరలు దిగొస్తున్నాయి.అటు బంగారం, వెండి ధరలు కూడా తగ్గుముఖం పట్టాయి. ఈ క్రమంలో భారత్-ఇరాన్ మధ్య ఇంధన రంగంలో మళ్లీ కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇరాన్ చమురు మంత్రి మొహ్సెన్ పక్‌నెజాద్ ఈ వారం భారత పెట్రోలియం మరియు సహజ వాయు మంత్రిత్వ శాఖ అధికారులతో సమావేశం కానున్న నేపథ్యంలో, భారత్‌కు ఇరాన్ నుంచి ముడి చమురు సరఫరాల భవిష్యత్తుపై ఆసక్తి నెలకొంది. దాదాపు ఏడేళ్ల విరామం తర్వాత ఈ ఏడాది ప్రారంభంలో పరిమిత స్థాయిలో ఇరాన్ చమురు దిగుమతులు తిరిగి ప్రారంభమయ్యాయి. అమెరికా ఆంక్షలకు ముందు భారత్‌కు ప్రధాన ముడి చమురు సరఫరాదారుల్లో ఇరాన్ ఒకటి. ముఖ్యంగా తక్కువ ధరలు, అనుకూల క్రెడిట్ సౌకర్యాలు, భారత రిఫైనరీలకు అనువైన నాణ్యత కారణంగా ఇరాన్ చమురుకు మంచి డిమాండ్ ఉండేది. భారత్-ఇరాన్ మధ్య జరగనున్న తాజా చర్చలు ఇంధన రంగంలో కొత్త అవకాశాలకు దారితీయవచ్చని నిపుణులు భావిస్తున్నారు. అయితే పూర్తి స్థాయిలో ఇరాన్ చమురు దిగుమతులు పునరుద్ధరించబడేందుకు ఇంకా సమయం పట్టే అవకాశం ఉందని, భవిష్యత్ కొనుగోళ్లు వాణిజ్య ప్రయోజనాలు, అంతర్జాతీయ రాజకీయ పరిణామాలు మరియు ఆంక్షల పరిస్థితులపై ఆధారపడి ఉంటాయని విశ్లేషకులు చెబుతున్నారు. 2015లో భారత్ సుమారు 11 మిలియన్ మెట్రిక్ టన్నుల ముడి చమురును ఇరాన్ నుంచి దిగుమతి చేసుకుంది. అది దేశ మొత్తం చమురు దిగుమతుల్లో 6 శాతం వాటాను కలిగి ఉంది. 2016లో ఈ దిగుమతులు 14 ఎంఎంటీలకు చేరి వాటా 6.7 శాతానికి పెరిగింది. అయితే, 2017లో ఇరాన్ నుంచి దిగుమతులు భారీగా పెరిగాయి. ఆ ఏడాది భారత్ 27 ఎంఎంటీల చమురును కొనుగోలు చేయగా, దేశ మొత్తం చమురు అవసరాల్లో ఇరాన్ వాటా 12.6 శాతానికి చేరుకుంది. ఇదే గరిష్ట స్థాయి. 2018లో దిగుమతులు 23 ఎంఎంటీలకు తగ్గినా, ఇరాన్ వాటా 10.4 శాతంగా కొనసాగింది. 2019లో 24 ఎంఎంటీల దిగుమతులతో ఇరాన్ వాటా 10.6 శాతంగా నమోదైంది. అయితే 2019 మేలో అమెరికా ఇరాన్‌పై ఆంక్షలను కఠినతరం చేసి, చమురు కొనుగోలు చేసే దేశాలకు ఇచ్చిన మినహాయింపులను రద్దు చేయడంతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. దీంతో భారత్ ఇరాన్ నుంచి చమురు కొనుగోళ్లను నిలిపి వేయాల్సి వచ్చింది. ఈ ప్రభావం 2020లో స్పష్టంగా కనిపించింది. ఆ ఏడాది భారత్ కేవలం 2 ఎంఎంటీల చమురును మాత్రమే ఇరాన్ నుంచి దిగుమతి చేసుకుంది. దీంతో దేశ మొత్తం చమురు దిగుమతుల్లో ఇరాన్ వాటా 1 శాతం కంటే దిగువకు పడిపోయింది. ఇటీవల నేషనల్ ఇరానియన్ ఆయిల్ కంపెనీ (ఎన్ఐఓసీ) భారత రిఫైనరీలు, వ్యాపార సంస్థలను సంప్రదించి భవిష్యత్ చమురు సరఫరాలపై చర్చలు ప్రారంభించి నట్లు సమాచారం. అయితే భారత రి÷నైరీలు ప్రస్తుతం జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాయి. అమెరికా ఆంక్షలపై స్పష్టత, చెల్లింపు విధానాలు, షిప్పింగ్ మరియు బీమా సౌకర్యాలపై భరోసా లభించిన తర్వాతే పెద్ద ఎత్తున కొనుగోళ్లపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. కెప్లర్ డేటా ప్రకారం, జూన్ నెలలో భారత్ రోజుకు సుమారు 73 వేల బ్యారెళ్ల ఇరాన్ ముడి చమురును దిగుమతి చేసుకుంది. ఏప్రిల్‌లో పరిమిత స్థాయిలో పునఃప్రారంభమైన సరఫరాలు క్రమంగా పెరుగుతున్నట్లు ఇది సూచిస్తోంది.

## వెనిజువెలాను వణికించిన
# వరుస భూకంపాలు



రాజధాని కారకాస్‌తో పాటు పలు రాష్ట్రాల్లో తీవ్ర నష్టం సంభవించింది. ముఖ్యంగా లా గ్వైరా ప్రాంతం అత్యంత ప్రభావితమైంది. డజన్ల కొద్దీ భవనాలు నేలమట్టమవగా, శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికితీసేందుకు సహాయక బృందాలు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాయి. రాష్ట్ర టెలివిజన్ ప్రసారం చేసిన దృశ్యాల్లో శిథిలాల కింద చిక్కుకున్న ముగ్గురు చిన్నారులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చిన ఘటన కనిపించింది. భూకంపాల సమయంలో కారకాస్‌లో భవనాలు ఊగిపోవడంతో ప్రజలు భయంతో రోడ్లపైకి పరుగులు తీశారు. పలుచోట్ల విద్యుత్, మొబైల్ సేవలు నిలిచిపోయాయి. ప్రధాన అంతర్జాతీయ విమానాశ్రయానికి కూడా నష్టం వాటిల్లడంతో విమాన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మెట్రో సేవలను నిలిపివేయగా, పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. అమెరికా భూకంప పరిశోధనా సంస్థ తెలిపిన వివరాల ప్రకారం మొదటి భూకంపం కారకాస్‌కు పశ్చిమాన ఉన్న మోరాన్ సమీపంలో సంభవించగా, కేవలం నిమిషం వ్యవధిలోనే మరో భారీ భూకంపం నమోదైంది. ఈ ప్రకంపనలు బ్రెజిల్, కొలంబియా వరకు అనిపించాయి. విపత్తు తీవ్రత దృష్ట్యా అమెరికా, మెక్సికో, ఖతార్, ఎల్‌సాల్వడార్ సహా పలు దేశాలు సహాయక బృందాలు, వైద్య సాయం పంపుతున్నాయి. ప్రభుత్వం అత్యవసర పరిస్థితిని ప్రకటించి సహాయక చర్యలను ముమ్మరం చేసింది.

## వెనిజులా భూకంప మృతులకు మోడీ సంతాపం

గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాము. ఈ క్లిష్ట సమయంలో బాధితులందరికీ సంఘీభావం తెలుపుతున్నాము. సాధ్యమైన అన్ని సహాయ సహకారాలు అందించడానికి భారతదేశం సిద్ధంగా ఉంది అని మోడీ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.

## గంగా-కావేరి అనుసంధానంతో
# భారత్ అన్ స్టాపబుల్



కర్ణాటక సీఎం డీకే శివకుమార్, కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ పాల్గొన్నారు. తుంగ భద్ర డ్యామ్ లోని సీఎం చంద్రబాబు 19వ నెంబరు గేటు, కర్ణాటక ముఖ్యమంత్రి 18వ గేటును, కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ 17వ గేటును, అలాగే 20 గేటును తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముందు కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తుంగభద్ర ప్రాజెక్టు, జలాల వినియోగంపై సమావేశమయ్యారు. మూడు రాష్ట్రాల ప్రయోజనాలపై నలుగురు నేతలు విస్తృతంగా చర్చించారు.

దేశ భవిష్యత్‌కు నదుల అనుసంధానం అవసరం : 2024లో 19వ గేట్ కొట్టుకుపోయినప్పుడు స్టాప్ లాక్ గేట్ ఏర్పాటు చేసి నీటి వృథాను అరికట్టామని, ప్రస్తుతం 33 క్రస్ట్ గేట్లను పునరుద్ధరించి ప్రాజెక్టును మరింత బలోపేతం చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఈ ప్రక్రియలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేశాయని వెల్లడించారు. 'తుంగభద్ర నది చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యతను గుర్తుచేశారు. విజయనగర సామ్రాజ్యానికి, హంపీకి తుంగభద్ర నది సహజ రక్షణ కవచంగా నిలిచిందన్నారు. జోగులాంబ ఆలయం, హంపీ విరూపాక్ష ఆలయం, మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠం వంటి పుణ్యక్షేత్రాలు ఈ నదీ తీరానే వెలిశాయని సీఎం పేర్కొన్నారు. దేశ భవిష్యత్తు కోసం నదుల అనుసంధానం అత్యంత అవసరమని సీఎం అభిప్రాయపడ్డారు. కెన్--బేత్వా ప్రాజెక్టు ద్వారా ఉత్తర భారతదేశంలో నదుల అనుసంధానం విజయవంతంగా అమలవుతోందని, అదే తరహాలో గోదావరి--కావేరి అనుసంధానం జరిగితే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూరతాయని సీఎం చంద్రబాబు అన్నారు. 1983లో ప్రధానితో పాటు నలుగురు ముఖ్యమంత్రులు కలిసి తమిళనాడుకు 5 టీఎంసీల నీళ్లు ఇవ్వాలని నిర్ణయించారని, ఉమ్మడి ఏపీ, కర్ణాటక, మహారాష్ట్ర అంగీకారంతో చెన్నైకి 15 టీఎంసీల తాగు నీటిని అందించామని గుర్తు చేశారు. గంగా-కావేరీ నదుల అనుసంధానం జరిగితే భారత్ అభివృద్ధి అన్ స్టాపబుల్ అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

నీటి వనరుల్ని పొదుపుగా వినియోగించాలి : ఎల్‌నినో ప్రభావంతో జలాశయాలకు నీటి ప్రవాహాలు తగ్గుతున్న నేపథ్యంలో నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముందుగా రాష్ట్రాలు అంతర్గతంగా నదుల అనుసంధానం చేపట్టి, ఆ తర్వాత రాష్ట్రాల మధ్య అనుసంధానానికి అడుగులు వేయాలని సూచించారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణే అన్ని ప్రభుత్వాల ఉమ్మడి లక్ష్యమని స్పష్టం చేశారు. దక్షిణాది రాష్ట్రాల మధ్య జరిగిన ఈ సమావేశం చరిత్రలో నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు. అంతా కలిసి రైతుల ప్రయోజనాలను కాపాడుకుందామని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.ఆధునిక దేవాలయాలైన ప్రాజెక్టులను పరిరక్షించుకుంటే దేశాభివృద్ధికి అవి కీలకం అవుతాయని అన్నారు. ఈ సమావేశానికి ఏపీ మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, తెలంగాణా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సహా మూడు రాష్ట్రాల స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

# రాష్ట్రం ఆర్థిక మాంద్యం వైపు వెళుతోంది

రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతామని సూపర్ సిక్స్ తరహాలో హామీ ఇచ్చిందని జగన్ అన్నారు. కానీ అధికారంలోకి వచ్చాక ఆ మాట తప్పారని మండిపడ్డారు. తమ వైసీపీ ప్రభుత్వ హయాంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.4,969 కోట్ల మేర వడ్డీ రాయితీతో పాటు ఆసరా, చేయూత వంటి స్కీమ్స్‌తో ఆర్థిక భరోసా ఇచ్చామని తెలిపారు.కూటమి ప్రభుత్వం వచ్చాక 2024-25 ఆర్థిక సంవత్సరంలో వడ్డీ రాయితీ కింద ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని జగన్ ఆరోపించారు. 2025-26 బడ్జెట్‌లో రూ.100 కోట్లు, మళ్లీ ఇప్పుడు 2026-27 బడ్జెట్‌లోనూ రూ.100 కోట్లు కేటాయించినప్పటికీ.. ఆ నిధులు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని, గ్రౌండ్ లెవెల్లో ఒక్క పైసా కూడా విడుదల కాలేదన్నారు. ఈ వడ్డీ రాయితీ అమలు చేయకపోవడం వల్ల గత రెండేళ్లలో డ్వాక్రా మహిళలకు సుమారు రూ.6 వేల కోట్ల మేర నష్టం జరిగిందని విమర్శించారు. 2023-24లో రూ.49,696 కోట్లుగా ఉన్న డ్వాక్రా రుణ వృద్ధి.. కూటమి పాలనలో 2024-25 నాటికి రూ.41,623 కోట్లకు, 2025-26లో మరింత తగ్గి రూ.41,105 కోట్లకు పడిపోయిందని అన్నారు. అంతేకాదు, 2025-26లో రాష్ట్ర పన్ను ఆదాయ వృద్ధి -3.22 శాతంగా నమోదైందని... ఇది ఏపీలో స్పష్టమైన ఆర్థిక మాంద్యానికి సంకేతమని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న మహిళా సంఘాలను నిర్లక్ష్యం చేస్తే రాష్ట్రం మరింత సంక్షోభంలో పడుతుందని హెచ్చరిస్తూ, బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# యువతకు క్షమాపణ చెప్పి..రాజీనామా చేయండి

మొదటి పేజీ తరువాయి

అని రాహుల్ ఎక్స్ పోస్టులో విమర్శించారు.అలాగే పదేపదే పరీక్షా పత్రాలు లీక్ కావడం, విద్యా వ్యవస్థలోని వైఫల్యాలు దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఒక్కసారి ఆలోచించండి.. ఎవరి వైఫల్యాల వల్ల అనేకసార్లు పేపర్ లీక్‌లు జరిగాయి. ఎవరి పాలనలో 20 మంది పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. లక్షలాది మంది యువత భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన వ్యక్తే... నేడు బాధపడుతున్న పిల్లలను, తమ గళాన్ని వినిపిస్తున్న వారిని ఉగ్రవాదులుగా ముద్ర వేస్తున్నారు. బిజెపి నేతలు ఇలాంటి



వ్యాఖ్యలు చేయడం కొత్తేమీ కాదు. గతంలో దేశానికి ఆహారాన్ని సమకూర్చే రైతులను "వృత్తిపరమైన ఆందోళనకారులు, పరాన్నజీవులు" అని పిలిచారు. ప్రశ్నలు అడిగే వారిని 'దేశద్రోహులు'గా ముద్రవేశారు. ఇక ఇప్పుడు, యువతను 'ఉగ్రవాదులు' అని పిలుస్తున్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే ఎవరినైనా వారు దేశద్రోహిగా ముద్ర వేస్తారు. అదే వారి రాజకీయాల సారాంశం అని రాహుల్ పోస్టులో బిజెపి పాలనపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. 'నేను గతంలో కోటాలో చెప్పిన మాటనే మళ్లీ చెబుతున్నాను. నేడు ఈ విద్యా వ్యవస్థ కేవలం ఒక దోపిడీ దందాగా మారిపోయింది. దీన్ని ఇలాగే కొనసాగనివ్వను. ప్రతి బిడ్డకూ అందుబాటు ధరలో నాణ్యమైన విద్య, న్యాయమైన పరీక్షలు అందేలా చూడటం నా బాధ్యత. నా గళాన్ని వినిపించడంలో నేను ఎప్పటికీ ఆపను అని రాహుల్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

# పాస్‌పోర్ట్ ఫీజుల భారీ పెంపు..

మొదటి పేజీ తరువాయి

తాజా సవరణల ప్రకారం, సాధారణ కేటగిరీలో 36 పేజీల అడల్ట్ పాస్‌పోర్ట్ ఫీజు రూ.1,500 నుంచి రూ.2,500కి (67 శాతం పెంపు) పెరిగింది.

అదేవిధంగా, 60 పేజీల పాస్‌పోర్ట్ రుసుము రూ.2,000 నుంచి రూ.3,500కి (75 శాతం పెంపు) చేరింది. తత్కాల్ స్కీమ్ కింద 36 పేజీల పాస్‌పోర్ట్‌కు రూ.5,000, 60 పేజీల పాస్‌పోర్ట్‌కు రూ.6,000 చెల్లించాల్సి ఉంటుంది. ఇక 18 ఏళ్లలోపు మైనర్లకు 36 పేజీల పాస్‌పోర్ట్ ఫీజును రూ.1,750గా నిర్ణయించారు.

పాస్‌పోర్ట్ పోగొట్టుకున్నా లేదా పాడైపోయినా తిరిగి పొందేందుకు అయ్యే రీప్లేస్‌మెంట్ ఖర్చులను కూడా గణనీయంగా పెంచారు. సాధారణ విధానంలో 36 పేజీల పాస్‌పోర్ట్ రీప్లేస్‌మెంట్‌కు రూ.5,000, 60 పేజీల పాస్‌పోర్ట్‌కు రూ.6,000 చెల్లించాలి. వీటినే




తత్కాల్ విధానంలో పొందాలంటే వరుసగా రూ.7,500, రూ.8,500 ఖర్చవుతుంది. కాగా, పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్ (పీసీసీ) ఫీజును రూ.750గా ఖరారు చేశారు. ప్రస్తుతం పాస్‌పోర్ట్ సేవా పోర్టల్‌లో పాత రుసుములే కనిపిస్తున్నప్పటికీ, జూలై 1 నుంచి కొత్త ధరలు వర్తిస్తాయి. అయితే పాస్‌పోర్ట్ కాలపరిమితిలో ఎలాంటి మార్పులు లేవని అధికారులు స్పష్టం చేశారు. పెద్దలకు 10 ఏళ్లు, మైనర్లకు 5 ఏళ్ల పాటు పాస్‌పోర్ట్ చెల్లుబాటు కానుంది.

# త్వరలో ఇరాన్ అణు కేంద్రాల తనిఖీ : ఐఏఈఏ

### తుది ఒప్పందం తర్వాతే అనుమతి: ఇరాన్ స్పష్టీకరణ

ఐఏఈఏ డైరెక్టర్ జనరల్ రాఫెల్ మరియానో గ్రోస్సీ వెల్లడించగా, తుది ఒప్పందం కుదరకుండా ఎలాంటి తనిఖీలకూ అనుమతి ఇవ్వబోమని ఇరాన్ స్పష్టం చేసింది. జపాన్‌లోని ఫుకుషిమా డైచి అణు విద్యుత్ కేంద్రం వద్ద జరిగిన మీడియా సమావేశంలో గ్రోస్సీ మాట్లాడుతూ, అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన అవగాహనలో భాగంగా అణు కేంద్రాల తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన తేదీలు, విధివిధానాలను త్వరలో ఖరారు చేస్తామని చెప్పారు. అయితే ఈ ప్రకటనపై ఇరాన్ స్పందిస్తూ, సమగ్ర మరియు తుది ఒప్పందం కుదిరిన తర్వాతే తనిఖీల




అంశాన్ని పరిశీలిస్తామని పేర్కొంది. ఇరాన్ ఉప విదేశాంగ మంత్రి ఖాసెమ్ గరీబాబాది మాట్లాడుతూ, ఇటీవల దాడులకు గురైన అణు స్థావరాల్లోకి ప్రస్తుతం ఎవరినీ అనుమతించబోమని స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్'లో చేసిన పోస్టులో, అణు కేంద్రాల భద్రతకు ప్రాధాన్యం ఇస్తున్నామని, అన్ని అంశాలపై తుది అంగీకారం వచ్చిన తర్వాతే తదుపరి చర్యలు ఉంటాయని గరీబాబాది పేర్కొన్నారు.



## ఉద్యోగులకు భారీ భరోసా..

కూడా తప్పకుండా అమలు చేస్తామని చెప్పారు. ఉద్యోగుల నమ్మకమే ప్రభుత్వానికి బలమని, ప్రభుత్వాలు మారినా ఉద్యోగ వ్యవస్థ శాశ్వతమని పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయాంలో జీతాలు చెల్లించలేని పరిస్థితి ఉండేదని విమర్శించిన సీఎం విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి నెలా తొలి రోజే జీతాలు చెల్లిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ఆదాయం పెరిగేలా ఉద్యోగులు ప్రతిరోజూ అదనంగా గంట పనిచేయాలని కోరారు. వచ్చే అదనపు ఆదాయాన్ని ఉద్యోగుల సంక్షేమానికే వినియోగిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రాజకీయ అంశాలపైనా స్పందించిన సీఎం తాను "గుంపు మేస్త్రీ"నని, రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేసే తన బృందానికి నాయకత్వం వహిస్తున్నానని అన్నారు. మూసీ నది ప్రక్షాళన, మెట్రో విస్తరణ వంటి అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతిపక్షాలు అడ్డంకులు సృష్టిస్తున్నాయని ఆరోపించారు.




## తిరువళ్లూర్ సీఫుడ్ ప్రాసెసింగ్ కేంద్రంలో గ్యాస్ లీక్

ఆమెను ఒడిశాకు చెందిన రీటా జువాంగాగా ధృవీకరించారు. సీఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లో జరిగిన ఈ ఘటన వల్ల 67 మంది గాయాలపాలై చికిత్స పొందుతున్నారు.

వీరిలో 64 మంది మహిళలు, ముగ్గురు పురుషులున్నారు. 16 మంది వెంటిలేటర్ సహాయంతో ఉండగా, 21 మంది నాసల్ ఆక్సిజన్‌ను అందుతోందని, 30 మంది రోగుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని ఆ రాష్ట్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ గురువారం ప్రకటన వెల్లడించింది. వెల్లడించింది. కాగా, ఇప్పటివరకు ఏడుగురి మృతుదేహాలను విమానం ద్వారా ఒడిశాకు తరలించారు. మిగిలిన నలుగురి మృతదేహాలను, చట్టపరమైన లాంఛనాలన్నీ పూర్తయిన తర్వాత తగిన సమయంలో తరలిస్తామని తమిళనాడు ఆరోగ్య మంత్రిత్వశాఖ ప్రకటన పేర్కొంది.

## ప్రభుత్వ బస్సులో ప్రయాణించిన తమిళనాడు సీఎం విజయ్



బస్సులను ప్రారంభించిన వెంటనే విజయ్ ఒక బస్సు ఎక్కారు. తెల్లటి చొక్కా, కళ్లద్దాలు ధరించి పక్కా స్టైలిష్ లుక్‌లో కనిపించిన సీఎం విజయ్.. కండక్టర్ సీటు పక్కన కూర్చుని బస్సు సిబ్బందితో ముచ్చటించారు. తోటి మంత్రులు పక్కనే నిలబడి చూస్తుండగా... కండక్టర్‌తో సరదాగా నవ్వుతూ ఫొటోలకు పోజులిచ్చారు. బస్సు దిగే ముందు డ్రైవర్ సీటు వద్దకు వెళ్లి, అతని భుజం తట్టి అభినందించిన ఫొటోలు, వీడియోలు వైరల్ అవుతున్నాయి.

# ఏపీలో చిత్ర పరిశ్రమకు పెద్దపీట



**సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్**
**ప్రజారాజధాని అమరావతిలో ప్రముఖ సినీనటులు నందమూరి బాలకృష్ణ నటిస్తున్న 'NBK 112' చిత్రానికి ముఖ్య అతిథులుగా హాజరై ముహూర్తపు షాట్‌కు క్లాప్ కొట్టిన మంత్రులు నారా లోకేష్, కందుల దుర్గేష్**
**ఏపీలో చిత్ర పరిశ్రమ స్థిరపడటానికి ఇదొక బలమైన పునాది అని పేర్కొన్న మంత్రి దుర్గేష్**
**ఏపీలో స్టూడియోలు, రికార్డింగ్, రీరికార్డింగ్ థియేటర్లు డబ్బింగ్ థియేటర్ల నిర్మాణం.. సినిమా పరిశ్రమ అభివృద్ధికి సర్వశక్తులూ ఒడ్డుతాం: మంత్రి కందుల దుర్గేష్**

అమరావతి ప్రజాభూమి ప్రతినిధి

పద్మభూషణ్,ప్రముఖ సినీనటుడు నందమూరి బాలకృష్ణ 112వ చిత్రం ప్రజా రాజధాని అమరావతిలో ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందని సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. గురువారం వెంకటాయపాలెంలో ఏర్పాటు చేసిన 'NBK 112' చిత్రం ముహూర్తపు వేడుకకు ముఖ్య అతిథులుగా సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, మంత్రి నారాలోకేష్ లు హాజరయ్యారు.శాస్త్రోక్తంగా జరిగిన పూజా కార్యక్రమాల అనంతరం, మంత్రులు నారా లోకేష్, కందుల దుర్గేష్ లు స్క్రిప్ట్‌ను చిత్ర బృందానికి అందించారు. ముహూర్తపు షాట్‌కు మంత్రులు క్లాప్ కొట్టి, కెమెరా స్విచ్చాన్ చేయ గా.. మంత్రి దుర్గేష్ 'యాక్షన్' చెప్పారు. ఈ సందర్భంగా హీరో నందమూరి బాలకృష్ణకు, చిత్ర బృందానికి మంత్రులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ..తెలుగు చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఏపీలో స్టూడియోల నిర్మాణం, రీ-రికార్డింగ్ థియేటర్లు, డబ్బింగ్ థియేటర్ల వంటి మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, హీరో బాలకృష్ణ ప్రోత్సాహంతో ఇటీవలే భరత్ భూషణ్ ఛైర్మన్ గా ఎఫ్ డీసీ కార్యవర్గం ఏర్పాటు చేశామన్నారు. ఏపీ రాజధాని వేదికగా ఒక పెద్ద సినిమా గ్రాండ్ గా లాంఛ్ అవ్వడం, అధిక భాగం షూటింగ్ ఏపీలో చిత్రీకరిస్తామనడం శుభపరిణామమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు చిత్ర పరిశ్రమ స్థిరపడేందుకు ఇదొక బలమైన పునాది అన్నారు. చెరుకూరి సుధాకర్, మిక్కిలినేని సుధాకర్ ల నిర్మాణ సారథ్యంలో కొరటాల శివ దర్శకత్వంలో సాంకేతిక నిపుణుల సమక్షంలో అద్భుతమైన కథతో, నటవర్గంతో తెరకెక్కుతున్న నందమూరి బాలకృష్ణ 'NBK 112' చిత్రం శరవేగంగా షూటింగ్ జరుపుకొని ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద అఖండ విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఏపీలో తెలుగు చలనచిత్ర పరిశ్రమ వేళ్లూనుకోవాలని, గతంలో ఘన చరిత్ర కలిగిన విజయవాడలో మళ్లీ ఈ పరిశ్రమను మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలో నవ్యాంధ్రలో సినిమా పరిశ్రమ అభివృద్ధికి సినిమాటోగ్రఫీ మంత్రిగా సర్వశక్తులూ ఒడ్డుతానన్నారు.




# ఏపీ పర్యాటక రంగ అభివృద్ధికి పక్కా ప్రణాళిక





**త్వరలోనే టూర్ ఆపరేటర్లు, ఆంధ్రప్రదేశ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ మరియు ఇండస్ట్రీ ఫెడరేషన్ ప్రతినిధులతో ఉన్నత స్థాయి సమావేశం**
**సచివాలయంలో మంత్రి కందుల దుర్గేష్ ని కలిసి పలు కీలక ప్రతిపాదనలు సమర్పించిన ఆంధ్రప్రదేశ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ ఫెడరేషన్**

అమరావతి ప్రజాభూమి ప్రతినిధి

రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. గురువారం సచివాలయంలో ఆంధ్ర ప్ర దేశ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ప్రతినిధి బృందం మంత్రి దుర్గేష్ ని కలిసి రాష్ట్రంలో పర్యాటక రంగ బలోపేతానికి, పెట్టుబడుల ఆకర్షణకు సంబంధించిన పలు కీలక సూచనలతో కూడిన వినతిపత్రాన్ని అందించింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన ప్రగతిశీల కార్యక్రమాలను ఏపీ ఛాంబర్స్ ప్రతినిధులు కొనియాడారు. ముఖ్యంగా ఏపీ పర్యాటక విధానం 2024-29, ఏపీ పర్యాటక భూమి కేటాయింపు విధానం, కార్యాచరణ మార్గదర్శకాలు, బీచ్ షాక్ విధానం, 'హాలిడే ఇన్ ఏపీ / విజిట్ ఏపీ' గ్లోబల్ ప్రచారం తదితర నిర్ణయాలు పర్యాటక రంగ పెట్టుబడిదారులలో నమ్మకాన్ని రెట్టింపు చేశాయని, ఆర్థిక వృద్ధికి బలమైన పునాది వేశాయని మంత్రి దుర్గేష్‌కు ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. పర్యాటక మంత్రిగా ఆయన పనితీరును ప్రశంసించారు.ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ త్వరలోనే రాష్ట్రంలో టూర్ ఆపరేటర్లు,ఆంధ్రప్రదేశ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ మరియు ఇండస్ట్రీ ఫెడరేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తామని అన్నారు. "రాబోయే సెప్టెంబర్‌లో నిర్వహించనున్న 'ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ టూర్ ఆపరేటర్స్' సమావేశానికి సంబంధించి అవసరమైన అధ్యయనం చేసి, నివేదికను సిద్ధం చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు." జూలై రెండవ వారంలో పర్యాటక శాఖతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, ఆ తదనంతరం తీసుకునే నిర్ణయాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల దృష్టికి తీసుకెళ్లి వారి మార్గదర్శకాలతో ముందుకు సాగుతామని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు.మంత్రి దుర్గేష్ కి ఏపీ ఛాంబర్స్ సమర్పించిన ప్రధాన ప్రతిపాదనలు పరిశీలిస్తే.. పరిశ్రమలు, హాస్పిటాలిటీ, ట్రావెల్, ఏవియేషన్, లాజిస్టిక్స్ రంగాలు మరియు ఏపీ ఛాంబర్స్ ప్రతినిధులతో టూరిజం స్టాక్‌హోల్డర్ అడ్వైజరీ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న 30 లక్షల మంది ప్రవాసాంధ్రులను భాగస్వాములను చేస్తూ, అంతర్జాతీయ రోడ్‌షోల ద్వారా 'విజిట్ ఏపీ' ప్రచారాన్ని గ్లోబల్‌గా ప్రమోట్ చేయాలని కోరారు.రూ.50 కోట్ల లోపు వ్యయంతో కూడిన ఎంఎస్ఎంఈ పర్యాటక ప్రాజెక్టులకు త్వరితగతిన అనుమతులు ఇచ్చేలా ఫాస్ట్ ట్రాక్ విధానం ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. హోమ్ స్టేల విషయంలో భద్రతా ప్రమాణాలతో కూడిన సింగిల్-విండో రిజిస్ట్రేషన్ ప్రక్రియను తెచ్చి, వాటిని పర్యాటక శాఖ అధికారిక పోర్టల్ ద్వారా ప్రమోట్ చేయాల న్నారు.ప్రైవేట్ భూముల్లో కొత్త సంస్థలు ప్రతిపా దించే ప్రాజెక్టులను పరిశీలించేటప్పుడు, ప్రమోటర్ల ఆర్థిక బలం, గత రికార్డులను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు.విజయవాడ - అమరావతి - సూర్యలంక - పాండురంగాపురం - ఓడరేవు - చీరాల బీచ్ కారిడార్, విశాఖ ప ట్నం - అరకు లోయ సర్క్యూట్, గండికోట - బెలూమ్ గుహలు - యాగంటి తదితర పర్యాటక సర్క్యూట్‌ల అభివృద్ధి మరియు లేపాక్షి, గండికోట, బెలూమ్ గుహలకు యునెస్కో గుర్తింపుకు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రధాన పర్యాటక ప్రాంతాలలో స్థానిక ప్రజలు, అధికారులు, ఆపరేటర్ల భాగస్వామ్యంతో డెస్టినేషన్ మేనేజ్‌మెంట్ కమిటీలు వేయాలని, ప్రత్యేక యాత్రా సర్క్యూట్‌ల కోసం రైల్వేలు, ఎయిర్‌లైన్స్, క్రూజ్ ఆపరేటర్లతో చర్చించాలని మంత్రి దుర్గేష్ కోరారు.ఏపీ ఛాంబర్స్ చేసిన ప్రతిపాదనలపై మంత్రి కందుల దుర్గేష్ సానుకూలంగా స్పందించారు.

పెండింగ్‌లో ఉన్న పర్యాటక ప్రతిపాదనల క్లియరెన్స్‌ను వేగవంతం చేస్తామని, పర్యాటక ప్యాకేజీల ప్రమోషన్ కోసం ఏపీ ఛాంబర్స్ నెట్‌వర్క్‌ను పూర్తి స్థాయిలో ఉపయోగించుకుంటామని హామీ ఇచ్చారు.ఈ భేటీలో ఆంధ్రప్రదేశ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ప్రెసిడెంట్ పొట్లూరి భాస్కర్ రావు, ఆంధ్రప్రదేశ్ హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్.వి. స్వామి, రాష్ట్ర టూరిజం మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు మరియు సలహాదారు లక్ష్మీనారాయణ, జీఆర్టీ హోటల్స్ జీఎం హరిప్రసాద్, సేల్స్ మేనేజర్ శ్రీకాంత్, హిరణ్య జర్నీస్ ప్రతినిధి కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ ప్రజా వేదికలో అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**సమస్యల పరిష్కారానికి అధికారులకు ఫోన్‌లో సూచనలు చేసిన ఎమ్మెల్యే....**
**వాహన యాప్ రెండు రోజుల్లో ఓపెన్ అవుతుందని స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌కు హామీ...**
**సీఎం రిలీఫ్ ఫండ్ బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే రాము...**

గుడివాడ/ప్రజాభూమి ప్రతినిధి

ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు క్రమం తప్పకుండా ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు.సమస్యల పరిష్కార నిరంతర ప్రక్రియగా ప్రజా వేదిక కార్యాలయంలో ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. గుడివాడ ప్రజా వేదిక కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించారు. పలువురు బాధితులు, ప్రజాప్రతినిధులు, సంఘాల నేతలు ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యలను విన్నవించారు. నందివాడ మండలం పోనుకుమాడు గ్రామంలో స్థల సమస్యను పరిష్కరించాలని గ్రామస్తుడు వెంకన్న ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల పురస్కార కార్యక్రమానికి హాజరుకావాలని జై భీమ్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు కాకోళ్లు భస్మకరరావు ఆహ్వానించగా, ఎమ్మెల్యే రాము పాల్గొంటానని హామీ ఇచ్చారు.వాహన యాప్ ఓపెన్ కాక ఇబ్బందులు పడుతున్నామని ఆటోనగర్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ నిర్వాహకులు నుగలాపు సురేష్ తదితరులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే రాము రెండు రోజుల్లో యాప్ ఓపెన్ అవుతుందని నిర్వాహకులకు తెలిపారు.నందివాడ మండలంలోని పలు గ్రామాల సమస్యలపై టీడీపీ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, డీసీఎంఎస్ చైర్మన్ ఏసుబాబు, పలు గ్రామ పెద్దలు ఎమ్మెల్యేను కలిసి విన్నవించారు. మున్సిపల్ వర్కర్స్ వెల్ఫేర్ సొసైటీ పెద్దలు చేసిన మోసంతో నెలకు రూ.18 వేలు బ్యాంకులో కట్ అవుతున్నాయని కార్మికురాలు వడ్డాది లక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే రాము లక్ష్మి సమస్యను పరిష్కరించాలని సూచిస్తూ, ఆమెకు భరోసా ఇచ్చారు.17వ వార్డుకు చెందిన వృద్ధురాలిని నగదు విషయంలో మోసం చేస్తున్నారన్న ఫిర్యాదుపై స్థానిక వార్డు పెద్దలతో మాట్లాడిన ఎమ్మెల్యే, విచారించి న్యాయం చేయాలని సూచించారు. పరిష్కారం కాకుంటే పోలీసులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు.దొండపాడు పంచాయతీ చెరువు పూడిక తీయాలని గ్రామ పెద్దలు అమర్ బాబు, వీర బసవయ్య, కుటుంబ రావు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. పూడిక తీయక పోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని తెలపగా, ఎంపీడీఓ విష్ణు ప్రసాద్‌తో మా ట్లాడిన ఎమ్మెల్యే రాము పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. గుడివాడ రూరల్ మండలంలో రోజు వారీ పంచాయతీ బిల్లుల మంజూరులో ఇబ్బందులు వస్తున్నాయని పలువురు గ్రామ పెద్దలు చెప్పడంతో ఎంపీడీఓకు చర్యలు తీసుకోవాలని సూచించారు.సీఎం రిలీఫ్ ఫండ్ సాయం అందించాలని 13వ వార్డుకు చెందిన రాజు విజ్ఞప్తి చేయగా, వైద్య పత్రాలు పరిశీలించిన ఎమ్మెల్యే వాటిని ఆన్‌లైన్ చేయాలని సిబ్బందికి సూచించారు.



బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా ఉంటుందని ఆందోళన చెందవద్దని రాజుకు భరోసా ఇచ్చారు.జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్, సీనియర్ టీడీపీ నేత లింగం ప్రసాద్, గుడివాడ టీడీపీ అధ్యక్షుడు పంద్రాజు సాంబయ్య, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు నేరుసు కాశి, కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు, జనసేన జిల్లా నేత పాలంకి సారథి, టీడీపీ నేత సయ్యద్ జబీన్, వివిధ ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే రామును కలిశారు. కూటమి నేతలు, ప్రజలతో మాట్లాడిన ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులకు ఫోన్ చేసి చర్యలు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ, "ప్రజల సమ స్యల పరిష్కారానికే ప్రజా వేదిక కార్యాలయంలో ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు నేరుగా వచ్చి తమ సమస్యలను అర్జీల రూపంలో అందించవచ్చన్నారు. గుడివాడ వరకు రాలేని వారి కోసం ప్రతి వారం క్రమం తప్పకుండా గ్రామాల్లో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామనీ ఎమ్మెల్యే రాము తెలిపారు. అప్పుడు గ్రామంలో లేకపోతే సమీప గ్రామాల్లో నిర్వహించినప్పుడు వచ్చి అర్జీలు ఇవ్వవచ్చనీ ప్రజానీకానికి ఆయన సూచించారు. కొన్ని సమస్యలు సాంకేతిక కారణాలతో ఆలస్యమైనా శక్తి వంచన లేకుండా పరిష్కరిస్తామని, ప్రజా శ్రేయస్సు కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు.



# డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణ పనులపై జిల్లా కలెక్టర్ సమీక్ష

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

మచిలీపట్నం నగరంలో నిర్మించ తలపెట్టిన ఆంధ్ర బ్యాంకు వ్యవస్థాపకుడు, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణానికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్టుపై జిల్లా కలెక్టర్ డీకే బాలాజి శుక్రవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్లో జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్‌తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టులో భాగంగా డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య విగ్రహం, ఆధునిక సదుపాయాలతో కూడిన ఆడిటోరియం, వైజ్ఞానిక ప్రదర్శనశాల, డిజిటల్ గ్రంథాలయం, విద్యా, ఆరోగ్య, సాంస్కృతిక విభాగాలు, అలాగే యూనియన్ బ్యాంకు పరిపాలన భవనం నిర్మాణం చేపట్టనున్నట్లు అధికారులు వివరించారు.ఈ సందర్భంగా అధికారులు రూపొందించిన ఆడిటోరియం నిర్మాణ నమూనా (మ్యాప్)ను కలెక్టర్ పరిశీలించారు. ఆడిటోరియం నిర్మాణ వ్యయం, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు, టెండర్ల ప్రక్రియ, నిర్మాణ పనుల అమలు విధానాలపై అధికారులతో చర్చించారు.మొదటి దశలో చేపట్టవలసిన నిర్మాణాలకు సంబంధించి పూర్తిస్థాయి ప్రతిపాదనలు సిద్ధం చేసి త్వరితగతిన సమర్పించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సమావేశంలో ఇంచార్జ్ డిఆర్ఓ పి పోతురాజు, యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ జోగారావు, ఎన్బీసీసీ జనరల్ మేనేజర్ వెంకబొన్న, జిల్లా పర్యాటక అధికారి రామ్ లక్ష్మణరావు, ఆర్కిటెక్చర్ వినీత్, యూనియన్ బ్యాంక్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# లోకనాథుడు జగన్నాథుడి కళ్యాణ శుభ పత్రిక ఆవిష్కరణ



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

శ్రీ జగన్నాథ స్వామి వారి దేవస్థానం మచిలీపట్నం జగన్నాథపురం లో వేంచేసి ఉన్న "శ్రీ రుక్మిణి సత్యభామ సమేత జగన్నాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవ ఆహ్వాన శుభ పత్రిక ను ఈరోజు ఆలయ చైర్మన్ గంపల దుర్గాభవాని,ఈవో కొండవేటిమురళీకృష్ణ జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు, ఆలయ అర్చకులు బృందావనం సుధీర ఆచార్యులు, ట్రస్ట్ సభ్యులు బత్రాజు మహాలక్ష్మి, అడపాల సత్యకుమారి, ముత్యాలపల్లి సత్యనారాయణ, కూతాడిజయలక్ష్మి, తంగిరాల మిధున వ్యాస్, దేవగుప్తపు సత్యవాణి,కాజా ఫణీంద్ర బాబు, బత్తిన అగస్తేశ్వరరావు గంపల కృష్ణ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ మహోత్సవ ఆహ్వాన శుభ పత్రికను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ భవాని,ఈవో కొండవీటి మురళీకృష్ణ నగర అధ్యక్షుడు గడ్డంరాజు, ప్రతినిధులు మాట్లాడుతూమచిలీపట్నం జగన్నాథపురం శ్రీ జగన్నాథ స్వామి వారి దేవస్థానం నందు శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ జగన్నాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవం 27/6/26 వతేది శనివారం నుండీ 29/6/26 వరకు సనాతన ధర్మ హైందవ సంస్కృతి ఆగమ శాస్త్ర ప్రకారం కళ్యాణం నిర్వహిస్తామని పేర్కొన్నారుఆదివారం జరుగు కళ్యాణానికి పీటలపై కూర్చునే దంపతులు ముందుగానే శనివారం ఉదయం లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు దంపతులు కావలసిన పూజా సామాగ్రి అంతా దేవాలయం నుండి అందిస్తామని అన్నారు స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో భాగంగా పెండ్లి కుమారుడు పెండ్లి కుమార్తెలను చేయుట, ఎదుర్కోలు, భక్తి సంగీత విభావరి, దివ్య తిరు కళ్యాణం, గ్రామోత్సవం,హరినామ సంకీర్తన కోలాటం, పూర్ణాహుతి చక్రస్నానం, అన్న సమారాధన వివిధ కార్యక్రమాలు శనివారం నుండి సోమవారం వరకు జరుగుతాయని భక్తులందరూ పాల్గొని స్వామివారి సేవలో తరించి స్వామివారి కృపకు పాత్రులుకావలసిందిగా ఆలయ ప్రతినిధులు ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గంపల దుర్గాభవాని, ఈవో కొండవేటి మురళీకృష్ణ జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు, ఆలయ అర్చకులుబృందావనం సుధీరఆచార్యులు, ట్రస్ట్ సభ్యులు బత్రాజు మహాలక్ష్మి, అడపాల సత్యకుమారి, ముత్యాలపల్లి సత్యనారాయణ, శ్రీమతి కూతాడిజయలక్ష్మి, తంగిరాల మిధున వ్యాస్, దేవగుప్తపు సత్యవాణి,కాజా ఫణీంద్ర బాబు, బత్తిన అగస్తేశ్వరరావుగంపల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అంకితభావంతో విధులు నిర్వహించాలి : జిల్లా కలెక్టర్

కృష్ణా మచిలీపట్నం

కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు పొందిన వారు అంకితభావంతో విధులు నిర్వహించాలని కలెక్టర్ డీకే బాలాజీ సూచించారు. నలుగురి అభ్యర్థులకు గురువారం కలెక్టరేట్లో ఆయన నియామక పత్రాలు అందజేశారు. వారి అర్హతలు బట్టి నలుగురికి వివిధ కార్యాలయాల్లో నియమించారు.



ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

శుక్రవారం 26, జూన్ 2026

### శ్రీ కనకదుర్గ అమ్మవారి
## ఆలయ జీర్ణోద్ధరణ,శిఖర ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహణ


**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**



ఏలూరులోని బావిశెట్టి వారి పేట, అల్లూరి సీతా రామరాజు కాలనీలో వెలసిన శ్రీ కనకదుర్గ అమ్మ వారి ఆలయ జీర్ణోద్ధరణ మరియు శిఖర ప్రతిష్ట మహోత్సవం గురువారం భక్తిశ్రద్ధలతో అంగరం గ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, జనసేన పార్టీ ఏలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి రెడ్డి అప్పలనాయుడు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు లక్కోజు లక్ష్మణ వెంకట దుర్గాప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, అఖండ దీపారాధన, పంచగవ్య ప్రాశనం, సర్వతోభద్ర మండల ఆవాహన, అగ్ని ప్రతిష్ట, వాస్తు పూజ,వాస్తు బలి, శిఖర ప్రతిష్ట, పూర్ణా హుతి తదితర విశేష పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక అలం కరణలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశా రు. ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ,లోకక్షేమాన్ని కాపాడే శ్రీ కనకదుర్గ అమ్మవారి కటాక్షం రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తు న్న కమిటీ సభ్యులను అభినందించి, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐకమ త్యాన్ని, భక్తి భావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## ఎమ్మెల్యే బడేటి చంటి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**



ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిం చాలనే లక్ష్యంతో ఏలూరు ఎమ్మెల్యే,జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బడేటి చంటి ఆధ్వర్యంలో ప్రతి గురువారం నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరం పవర్‌పేటలోని ఎమ్మె ల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం కూడా కొనసాగింది. ఏలూరు పరిసర ప్రాం తాలకు చెందిన ప్రజలు శిబిరానికి హాజరై ఉచిత వైద్య సేవలు పొందారు. శిబిరంలో వైద్యులు రక్త పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే బడేటి చంటి వైద్యులతో మాట్లాడి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పలువురు రోగులకు స్వయంగా మందులు అందించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమం త్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజలకు మరింత చేరువగా ఉంటూ విద్య, వైద్య సేవలను విస్తృతం చేస్తున్నామని తెలిపారు. దాతల సహకారంతో ఏలూరు నియోజ కవర్గంలో సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, టీడీపీ నగర అధ్యక్షుడు చోడే వెంకటర త్నం,సీనియర్ నాయకులు బెల్లపుకొండ కిషోర్, లంకపల్లి మాణిక్యాలరావు, కార్పొరేటర్లు, క్లస్టర్ డివిజన్ ఇంచార్జ్‌లు పాల్గొన్నారు.


## ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్)గా వై. ప్రసాదరావు బాధ్యతల స్వీకరణ.

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.**



ఏలూరు జిల్లా పోలీస్ కార్యాలయం లో వై. ప్రసాదరావు అదనపు పోలీస్ సూపరింటెండెం ట్ (అడ్మిన్), ఏలూరు జిల్లాగా అధికారికంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. పదవీ బాధ్యత లు స్వీకరించిన అనంతరం, ఆయన ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమును అందించా రు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వై. ప్రసాదరావు కి అభినందనలు తెలియజేసి, జిల్లా పోలీసు పరిపాలనను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తూ సిబ్బంది యొక్క పరిపాలన విధానం అయిన టువంటి విషయాలలో మెరుగైన సేవలు అందించే దిశగా కృషి చేయాలని ఆకాంక్షించారు. వై. ప్రసాదరావు తనకి ఈ అవకాశం ఇచ్చినటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన వై ప్రసాదరావు యొక్క అనుభవం, పరిపాలనా నైపుణ్యం మరియు సేవా దృక్పథంతో జిల్లా పోలీసు శాఖ పనితీరును మరింత బలో పేతం చేస్తారని జిల్లా పోలీసు అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయ ఏ ఓ షేక్ మస్తాన్, ఆఫీస్ సూపర్నెంట్ నాగేశ్వరరావు, సువర్చల, సిబ్బంది ఏ ఆర్ ఆర్ ఐ పవన్ కుమార్, పోలీస్ అధికారులు, సిబ్బంది వై. ప్రసాదరావుకి శుభాకాంక్షలు తెలిపారు.

## పొగాకు బ్యారెన్ కోటా 40 క్వింటాళ్లకు పెంచాలి
### -ఎంపీ పుట్టా మహేష్ కుమార్



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

పొగాకు రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచు కుని బ్యారెన్‌కు ఉత్పత్తి పరిమితి (కోటా)ని 40 క్వింటాళ్లకు పెంచాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పొగాకు బోర్డును కోరారు. గుంటూరులో గురువారం జరిగిన పొగాకు బోర్డు సమావేశంలో ఆయన వర్చువల్‌గా పాల్గొని రైతుల సమస్యలను బోర్డు దృష్టికి తీసుకు వచ్చారు. యార్డుల్లో కొనుగోలు ధరలు తగ్గిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నా రని ఎంపీ తెలిపారు. ప్రస్తుతం బ్యారెన్‌కు 35 క్వింటాళ్లుగా నిర్ణయించిన ఉత్పత్తి పరిమితి రైతులకు గిట్టుబాటు కాదని, పెట్టుబడి ఖర్చులు పెరిగిన నేపథ్యంలో గతేడాది మాదిరిగానే 40 క్వింటాళ్లకు పెంచాల్సిన అవసరం ఉందని వివరించారు. ఎంపీ విజ్ఞప్తిపై స్పందించిన పొగాకు బోర్డు ఛైర్మన్ యశ్వంత్ కుమార్,రైతుల డిమాండ్లను సానుకూలంగా పరిశీలిస్తామని తెలిపారు. కొనుగోలు ధరల అంశంపై కూడా కొనుగోలుదారులతో చర్చిస్తామని హామీ ఇచ్చారు.

### మాదకద్రవ్యాల మహమ్మారిని జిల్లా నుండి
# పార ద్రోలేందుకు అధికార యంత్రాంగం సమిష్టిగా కృషి చెయ్యాలి

**జిల్లా కలెక్టరు కె. వెట్రిసెల్వి, ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, పిలుపు**

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

ఏలూరు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన మాదక ద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం లో వారు కీలక ఆదేశాలు జారీ చేశారు. నార్కోటిక్స్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం లో ఏలూరు జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూ లనకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఈ మేరకు నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ జిల్లా లో గంజాయి వినియోగదారులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఈగల్ విభాగం పోలీస్ డిపార్ట్మెంట్ ద్వారా గంజాయి డిటెక్షన్ కిట్స్, ఆపరేషన్ వజ్రప్రహార్ మరియు డ్రోన్ సర్వైలెన్స్ ద్వారా గంజాయి వినియోగదారులను గుర్తించి, వారి పై తగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటు న్నట్లు వెల్లడించారు. జిల్లాలో మరింత విస్తృ తంగా తనిఖీలు నిర్వహించేందుకు అవసర మైన డిటెక్షన్ కిట్స్ అందుబాటులో ఉంచి,




మాదకద్రవ్యాల నిర్మూలనను మరింత సమర్థ వంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు. జిల్లాలో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యా లకు సంబంధించిన సమాచారం తెలిసిన ప్రజలు 1972 టోల్ ఫ్రీ నంబర్‌కు తెలియజే యాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడ తాయి. విలువైన సమాచారం అందించి మాదకద్రవ్యాల నియంత్రణకు సహకరించిన వారికి నగదు బహుమతి కూడా అందచేయ పడుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమావేశంలో ఏలూరు జిల్లా అదనపు ఎస్పి అడ్మిన్ వై ప్రసాద్ రావు, ఏలూరు డీఎ స్పీ డి శ్రావణ్ కుమార్, ఎక్సైజ్ ఈగల్ టీం ఆర్ఎస్ఐ ఉదయ భాస్కర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కొల్లేరు కాంటూరు 5 నుండి 3కు కుదించి కొల్లేరు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

- **కొల్లేరు ప్రజలకు జీవనోపాధి కల్పించాలి.**
- **ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర పూర్వ అధ్యక్షులు బి. బలరాం డిమాండ్.**

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

కొల్లేరు కాంటూరును 5 నుండి 3కు కుదించి కొల్లేరు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర పూర్వ అధ్యక్షులు, రైతు సంఘం రాష్ట్ర మహాసభల అసోసియేట్ అధ్యక్షులు బి.బలరాం డిమాండ్ చేశారు. గురువారం ఏలూరు పవర్ పేటలోని అన్నే భవనంలో ఆయన మీడియాతో మాట్లా డారు. జులై 3,4,5 తేదీలలో ఏలూరులో పెద్ద ఎత్తున జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ రైతు సం ఘం రాష్ట్ర 23వ మహాసభలలో కొల్లేరు ప్రజలు, రైతాంగం, జురాయితీదారులు, సొసైటీలు, బి ఫారం పట్టాదారుల సమస్యలపై చర్చించి తీర్మానం చేయనున్నామని చెప్పారు. కొల్లేరు ఆపరేషన్ తర్వాత కొల్లేరు ప్రజల జీవి తాలు సర్వనాశనం అయ్యాయని ఆయన ఆం దోళన వ్యక్తం చేశారు. కొల్లేరు ప్రజల పోరాట ఫలితంగా అప్పటి అసెంబ్లీలో కొల్లేరు కాంటూ రు కుదింపుకు తీర్మానం చేశారని ఆ తీర్మానా న్ని అమలు చేయాలని కోరారు. కొల్లేరు సరస్సు నుండి 20వేల ఎకరాలు మినహాయి స్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని తక్షణం అమలు చేసి జిరాయితీ,డి ఫారం పట్టా భూముల రైతులకు, సొసైటీలకు న్యా యం చేయాలని కోరారు. కొల్లేరు మిగులు భూములు పేదలకు పంపిణీ చేయాలన్నారు. కొల్లేరులో మౌలిక సౌకర్యాలు కల్పనకు నిధు లు కేటాయించాలని, రోడ్లు,విద్యుత్, విద్యా,




వైద్యం వంటి కొల్లేరు ప్రజల సమస్యలు పరి ష్కారం చేయాలన్నారు. కొల్లేరుకు జబ్బు ఒకటైతే మందు మరొకటి వేయటం తగదన్నా రు. కొల్లేరు కాలుష్యానికి ప్రజలు కారణం కాదని, పరిశ్రమల నుండి వచ్చే కాలుష్యమే ప్రధానంగా ఉందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వా లు కొల్లేరు ప్రజలకు పొగబెట్టే చర్యలు మానుకోవాలన్నారు. కొల్లేరు ముంపు నివారణ కు చానలైజేషన్ పనులు చేయాలని కోరారు. పుల్లేరు ఇన్ ఫ్లో లక్ష 40 వేలు క్యూసెక్కులు అయితే అవుట్ ఫ్లో ఉప్పుటేరు నుండి కేవలం 7 వేల క్యూసెక్కులుగా ఉందన్నారు. ఉప్పుటేరును వెడల్పు చేయాలని,లోతు పెంచాలన్నారు. కొల్లేరులో వేసిన మేట్లను తొలగించాలన్నారు. కొల్లేరు ప్రజల ఉపాధికి బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదేనిని అందుకు తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయాలని, జులై 3న జరుగుతున్న రైతుల బహిరంగ సభలో కొల్లేరు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పూర్వ రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు పాల్గొన్నారు.

# స్కూల్ పిల్లలకు నోట్ పుస్తకాలు, డైరీ, స్టేషనరీ పంపిణీ

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

పాలకొల్లు మండలం ఎన్ ఆర్ పేట ఆఫ్ సగం చెరువు ఎంపీపీ స్కూల్ నందు గురువారం దాత గుడాల సాగర్ శ్రీనివాస్ సహాయంతో స్కూల్ పిల్లలకు నోట్ పుస్తకాలు, డైరీ, స్టేషనరీ అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ లు గుమ్మళ్ల వీరస్వామి, శర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ వీరాస్వామి మాట్లాడు తూ ఇదే గ్రామంలో పుట్టి, ఇదే స్కూల్ నందు చదివి సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా స్థిరపడి పిల్లలు చదువుకునే విధంగా ప్రోత్సహిస్తున్న సాగర్



శ్రీనివాస్ ను అభినందించి సత్కరించారు. ఎం ఈఓ 2 శర్మ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలలో స్థిరపడి తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసు కురావాలని ఆకాంక్షించారు. దాత సాగర్ శ్రీని వాస్ మాట్లాడుతూ విద్యార్థులందరూ చదువుతో పాటు క్రీడలలో కూడా పాల్గొని ఆరోగ్యంగా మానసిక ఉల్లాసంగా ఉండాలని, మొబైల్ ఫోన్‌కి దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యురాలు కళావతి, ఉపాధ్యాయులు సాదిక్ ఉనిషా, పం పన లక్ష్మీనారాయణ, ఎస్ఎంసి చైర్మన్ కుడిపూ డి అనిత, మాజీ ఎంపీటీసీ మల్లుల రవీంద్ర కుమార్, గుడాల బాలాజీ, బొక్కా బాలకృష్ణ, వీరవల్లి శ్రీనివాసరావు, గుడా ల గోపి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఓరియంటేషన్ కార్యక్రమం

**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

అగ్రహారంలోని శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాలలో నూతన విద్యా సంవత్సరానికి సంబంధించిన మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యా విధానం, క్రమశిక్షణ, పరీక్షా విధానం, ఉపాధి అవకాశా లు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై విద్యార్థుల కు అవగాహన కల్పించారు. విద్యార్థులు




ఉన్నత లక్ష్యాలతో విద్యాభ్యాసంలో రాణించా లని కళాశాల చైర్మన్ నల్లమెల్లి శేషారెడ్డి, సెక్రటరీ డా. ఎన్. సుగుణ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డా. బి.వి.ఎల్. నాయుడు సూచించా రు. అనంతరం నిర్వహించిన పోటీల్లో విజేత లకు బహుమతులు అందజేశారు. కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ జి. చంద్రరావు, వైస్ ప్రిన్సిపాల్ వి. సుభాష్ రావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. నూతన విద్యార్థులను కళాశాల కుటుంబంలోకి ఆహ్వానిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తును ఆకాంక్షించారు.

# రోడ్డు ప్రమాదాల కారణంగా ఏ ఒక్కరూ చనిపోకూడదు

- **రహదారి ప్రమాదరహిత జిల్లాగా ఏలూరు జిల్లాను రూపొందించాలి.**
- **జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిశోర్, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి సమీక్ష.**

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.**

రహదారి భద్రత ప్రతిఒక్కరి బాధ్యతని, రహదారి భద్రతా నియమాలను ప్రతీ ఒక్కరూ పాటించేలా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. . స్థానిక కలెక్ట రేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో గురు వారం జిల్లా రహదారి భద్రత కమిటీ సమా వేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. రహదారి ప్రమాదాల నివారణకు తీసుకోవలసి న చర్యలపై జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ తో కలిసి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంబం ధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడు తూ రహదారి ప్రమాదాల కారణంగా జిల్లాలో ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకుండా చూడాల న్నారు. మానవ తప్పిదాల వల్లే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించేలా విస్తృతంగా అవగా హన కలిగించాలన్నారు. జాతీయ రహదా రిపై ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి ఆ ప్రాంతాలలో హెచ్చరిక బోర్డు లు ఏర్పాటుచేయడంతోపాటు ఆ ప్రదేశాలలో లైట్లు, స్పీడ్ బ్రేకర్లు వంటి ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. హెల్మెట్స్, సీట్ బెల్ట్ లు అసౌకర్యంగా భావించకుండా వాహ నాలు నడిపే ప్రతీ ఒక్కరూ ధరించేలా



అవగాహన కలిగించాలన్నారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణీకులు ప్రయాణించ కుండా చూడాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాం తాలలో పాఠశాల విద్యార్థులను తీసుకువెళ్లే ఆటోలు జాతీయ రహదారిపై ప్రయాణించే సమయంలో పరిమితికి మించకుండా చూడా లన్నారు. బస్సులు, భారీ వాహనాలకు నిబం ధనలకు విరుద్ధంగా ఫ్లాష్, డాజిలింగ్ లైట్లు ఏర్పాటుచేస్తున్నారని, వీటి కారణంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నా రని, వీటిని నియంత్రించాలన్నారు. క్షతగాత్రు లకు తక్షణం చికిత్స అందించి ప్రాణాలు కాపాడేందుకు ఉద్దేశించిన పి .ఎం. రాహత్ , ఈడార్ యాప్ లపై అవగాహన కలిగించాల న్నారు. ఎప్పటికప్పుడూ రోడ్డు ప్రమాదాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు మూలం గా సత్ఫలితాలు వస్తున్నప్పటికీ వాహనాలు మితిమీరిన వేగంగా నడపడం కారణంగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. వాటిని నియంత్రించేలా చర్యలు తీసుకోవా లన్నారు. అతివేగంతో వెళ్లే వాహనాలను గుర్తించి కేసులు నమోదు చేయాలనీ అధికా రులను కలెక్టర్ ఆదేశించారు. రహదారి ప్రమాదాలు నియంత్రణకు రహదారి భద్రత నియమాలపై ప్రతీ ఒక్కరికీ అవగాహన కలిగించాలని, ప్రతీ పాఠశాల, కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన సమావేశాలు నిర్వ హించాలన్నారు. జాతీయ రహదారి వెంట గ్రామ సరిహ ద్దు ప్రాంతాలలో వీధి దీపాలు ఉండేలా చూడాలన్నారు. జాతీయ రహదారిపై వ్యర్థాల ను వేసేవారిపై కేసులు నమోదు చేయాలన్నారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కె. ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా ఎన్ ఫోర్స్ లో భాగంగా పోలీస్ శాఖ ద్వారా హెల్మెట్ , సీటుబెల్ట్ ధారణపై అవగాహన కలిగిస్తున్నామ న్నారు. ప్రమాదాలలో గాయపడిన క్షతగా త్రులకు మొదటి గంట(గోల్డెన్ అవర్)లో చికిత్స అందితే ప్రాణాపాయం తప్పించవచ్చు ని, జాతీయ రహదారికి చెందిన అంబులెన్స్ లు ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్స్ అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ వై. ప్రసాదరావు, రవాణా శాఖ ఉప కమీషనర్ ఎస్.కె. కరీం, ఆర్అండ్ బి ఎస్ఈ కె. విజయరత్నం, జిల్లా ప్రజా రవాణాధికారి షేక్ షబ్నం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.యు.శోభ, నగర పాలక సంస్థ కమీషనరు ఎ.భానుప్రతాప్, ఎన్టిఆర్ వైద్యసేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా. రాజీవ్ , డీఈఓ వెంకటలక్ష్మమ్మ , జిల్లా ప్రజా రవాణాధికారి షబ్నమ్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ జెడి వై.విశ్వమోహన్ రెడ్డి, డిఎ స్పి డి.శ్రావణ్ కుమార్, డిఎస్పీ డి.శ్రావణ్ కుమార్, ఈగిల్ టీమ్ ఇంచార్చి బి.ఉదయ భాస్కర్, సంబంధిత శాఖల అధికారులు, జిల్లా ట్రాన్స్ ఫోర్ట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల్లో ఉద్యానవన కార్యక్రమాలపై అవగాహన



**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ఉపాధి హామీ పథకం 2026-27 సంవత్స రానికి సంబంధించిన ఉద్యానవన కార్యక్రమా ల అమలుపై గురువారం ఆగిరిపల్లి మం డలం చిన్న ఆగిరిపల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టనున్న ఉద్యానవన అభివృద్ధి పనులు, వాటి ప్రయో జనాలు, అమలు విధానాల గురించి వివరిం చారు. మండల అభివృద్ధి అధికారి అబ్దుల్ సలాం, అదనపు పథక అధికారి ఖాజావలి పాల్గొని పథకం లక్ష్యాలను వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో పచ్చదనాన్ని పెంపొందిం చడంతో పాటు కూలీలకు ఉపాధి అవకాశా లు కల్పించడంలో ఈ కార్యక్రమాలు కీలకం గా ఉంటాయని తెలిపారు. అనంతరం ఉపాధి కూలీలతో మాట్లాడి వారి అభిప్రాయా లు, సమస్యలను తెలుసుకుని సూచనలు చేశా రు. కార్యక్రమంలో సాంకేతిక సిబ్బంది, ఉపా ధి హామీ కూలీలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనజీవామృతం తయారీపై రైతులకు అవగాహన



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు**

పెదవేగి మండలం భోగాపురం గ్రామంలో గురువారం నిర్వహించిన "రైతన్న మీకోసం" కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ ట్రైనింగ్ అసోసియేట్ (ఎన్ఎఫ్ఏ) నవీన ఘనజీవా మృతం తయారీ విధానం, ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా రైతుల సమక్షంలో 100 కిలోల ఘనజీవామృతం తయారు చేసి ప్రదర్శించా రు. ఆవుపేడ, ఆవుమూత్రం, బెల్లం, శనగపిం డి, మట్టితో ఘనజీవామృతాన్ని తయారు చేసే విధానాన్ని వివరించారు. దీని వినియోగంతో భూసారం పెరగడం,సూక్ష్మజీవుల వృద్ధి, వేర్ల అభివృద్ధి,నేలలో తేమ నిల్వ ఉండటం,పంటల దిగుబడి మరియు నాణ్యత మెరుగుపడతా యని తెలిపారు. అలాగే వానపాముల సంఖ్య పెరిగి పంటలకు అవసరమైన పోషకాలు సమృద్ధిగా లభిస్తాయని చెప్పారు. ఈ కార్యక్ర మంలో ఈఎన్ఎఫ్ఏ జ్ఞానాంబిక, ఎఫ్ఎమ్‌టీ సత్తిబాబు, వీహెచ్ఏ అనూష, రంగయ్య, రైతులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# నవ్యాంధ్రలో సరికొత్త 'క్రియేటివ్ ఎకానమీ విప్లవం'

- జూలైలో మెగా ఫిల్మ్ వర్క్‌షాప్:సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్
- స్థానిక యువత ప్రతిభకు రెక్కలు తొడిగేలా మంత్రి కందుల దుర్గేష్ నిర్ణయం.. సినిమా మేకింగ్‌తో 'ఏఐ'అనుసంధానం.. 24 క్రాఫ్ట్స్‌పై ట్రైనింగ్‌కు 'జాడెక్స్' సంస్థ యాక్షన్ ప్లాన్
- సచివాలయంలో మంత్రి కందుల దుర్గేష్‌ను కలిసిన 'జాడెక్స్ ఇన్నోవిజన్ ప్రైవేట్ లిమిటెడ్' ప్రతినిధులు



ప్రజా భూమి ప్రతినిధి–అమరావతి

ఇక్కడ మరి ఇక్కడ దిగిపోతే సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర రంగానికి సరికొత్త గ్లామర్, గ్లోబల్ టెక్నాలజీని అద్దడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం సరికొత్త 'క్రియేటివ్ ఎకానమీ'కి తెరలేపింది. ఏపీ యువతలోని సినిమా ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేస్తూ, ఫిల్మ్ డెవలప్‌మెంట్‌కు అత్యంత ప్రాధాన్యతనిచ్చేలా జూలైలో 'క్రియేటివ్ ఎకానమీ'పై ఒక వర్క్‌షాప్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. గురువారం సచివాలయంలో మంత్రి కందుల దుర్గేష్‌ను 'జాడెక్స్ ఇన్నోవిజన్ ప్రైవేట్ లిమిటెడ్' ఫౌండర్ దివ్య కొనకళ్ల, కో–ఫౌండర్ శశి కుమార్ పెయ్యాల మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో క్రియేటివ్ ఎకానమీ, ఫిల్మ్ మేకింగ్‌పై వర్క్‌షాప్ నిర్వహించాలన్న వారి వినూత్న ప్రతిపాదనకు మంత్రి దుర్గేష్ సానుకూలంగా స్పందించారు. తద్వారా ఔత్సాహిక చిత్ర నిర్మాతలు, నూతన కళాకారులు, సాంకేతిక నిపుణులు, రచయితలు, డిజిటల్ కంటెంట్ క్రియేటర్లకు సినిమా నిర్మాణంలోని అత్యాధునిక సాంకేతికతలను పరిచయం చేయడం జరుగుతుందన్నారు. అంతేగాక పరిశ్రమ నిపుణుల పర్యవేక్షణలో వెండితెర అద్భుతాన్ని ఆవిష్కరించే 24 క్రాఫ్ట్స్ లో మెళకువలపై ఈ వర్క్‌షాప్‌లో ప్రత్యేక శిక్షణ ఉంటుందన్నారు. కథాభివృద్ధి, స్క్రీన్ ప్లే, ఏఐ సహాయక చిత్ర నిర్మాణం తదితర అంశాలపై పాల్గొనే వారికి లైవ్ ఎక్స్ పీరియన్స్ అందిస్తామన్నారు. "ఆంధ్రప్రదేశ్ యువతలో అద్భుతమైన సృజనాత్మకత ఉంది. వారికి సరైన వేదిక, ఆధునిక సాంకేతికత తోడైతే టాలీవుడ్‌లో సరికొత్త సంచలనాలు సృష్టిస్తారు. ఈ క్రియేటివ్ ఎకానమీ వర్క్‌షాప్ ద్వారా స్థానిక టాలెంట్‌కు పెద్దపీట వేసి, ఏపీని సినిమా హబ్‌గా మారుస్తాం." అని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ అన్నారు.జాడెక్స్ ఫౌండర్ దివ్య కొనకళ్ల మాట్లాడుతూ.. మంత్రి కందుల దుర్గేష్ విజనరీ ఆలోచనలకు తగ్గట్టుగా, ఈ వర్క్‌షాప్‌ను కేవలం థియరీ క్లాసుల్లా కాకుండా, ప్రతి ఒక్కరికీ ప్రాక్టికల్ అనుభూతిని ఇచ్చేలా అత్యంత ప్రతిష్టాత్మకంగా డిజైన్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# జిల్లాను 'డ్రగ్ ఫ్రీ కాకినాడ'గా రూపొందించడమే మనందరి లక్ష్యం

## జిల్లా కలెక్టర్ శ్రీ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

ప్రజా భూమి ప్రతినిధి–కాకినాడ








ప్రధానమంత్రి పిలుపు మేరకు దేశవ్యాప్తంగా సాగుతున్న 'నషా ముక్త్ భారత్ అభియాన్',లో భాగంగా, ఈనెల 26వ తేదీన అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించి గురువారం ఉదయం జిల్లా కేంద్రంలో కాకినాడలో ఎస్పీ ఆఫీసు నుండి భానుగుడి సెంటరు వరకూ విద్యార్థులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, పోలీసులు ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వ్యతిరేకంగా నినదిస్తూ భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ జి. బిందుమాధవ్ ముఖ్య అతిథులుగా హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంబించారు. అనంతరం భానుగుడి సెంటర్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో జిల్లా కలెక్టర్ హాజరైన యువత, ప్రజల చేత మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా, డ్రగ్స్ నిర్మూలనకు దృఢ సంకల్పం చేపడతామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ప్రజల నుద్దేశించి ప్రసంగిస్తూజిల్లాను 'డ్రగ్ ఫ్రీ కాకినాడ'గా మార్చడానికి యువత, విద్యార్థులు అంతా ముందుకు రావాలని పిలుపునిచ్చిన ఆయన, సమాజంలో యువత మత్తుపదార్థాలు, మద్యపానానికి బానిసలవుతుండటంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రారంభంలో డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలు తెలియకపోయినా, ఒకసారి దానికి అలవాటు పడితే విడిచిపెట్టడం సాధ్యం కాదని, దీనివల్ల శారీరక, మానసిక ఆరోగ్యాలు దెబ్బతినడమే కాకుండా చదువు, భవిష్యత్తు నాశనమై కుటుంబాలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ముప్పు నుండి రక్షించేందుకు ప్రభుత్వం ఒకవైపు అవగాహన కల్పిస్తూ, మరోవైపు డ్రగ్స్ సరఫరాను అరికట్టే రెండంచుల వ్యూహంతో పనిచేస్తోందని స్పష్టం చేసారు. క్యాంపస్‌లలో జూనియర్లు, సీనియర్లు అందరూ డ్రగ్స్‌కు దూరంగా ఉండేలా బాధ్యత వహించాలని, ఎక్కడైనా డ్రగ్స్ విక్రయిస్తున్నా లేదా వినియోగిస్తున్నా తెలిస్తే వెంటనే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలని లేదా ప్రభుత్వం ఏర్పాటు చేసిన 14446, 1972 ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్లకు, అలాగే లి'ఈగల్'లి సంస్థకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందిన వెంటనే అధికారులు స్పందిస్తారని కలెక్టర్ తెలిపారు. ఒకవేళ పిల్లలు ఎవరైనా డ్రగ్స్‌కు బానిసలైనట్లు తెలిస్తే తల్లిదండ్రులు భయపడకుండా వెంటనే కాకినాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లోని 'డ్రగ్ డీ–అడిక్షన్ సెంటర్'నులి సంప్రదిస్తే ఉచిత వైద్య సేవలు అందించి వారు పూర్తిగా కోలుకునేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. యువత దేశ భవిష్యత్తును నాశనం చేసే ఈ మహమ్మారి నిర్మూలనకు సహకరించాలని కోరుతూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జిల్లా ఎస్పీ, ఏడీ డిసేబుల్డ్ వెల్ఫేర్, పోలీస్ ఉన్నతాధికారులకు, ఈగల్ సంస్థ ప్రతినిధులకు, వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి, పెద్ద సంఖ్యలో పాల్గొన్న విద్యార్థులకు, స్వచ్ఛంధ సంస్థలకు జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

**డ్రగ్స్ కేసులో ఇరుక్కుంటే భవిష్యత్తు అంధకారమే – జిల్లా ఎస్పీ శ్రీ బిందుమాధవ్**

జిల్లా ఎస్పీ బిందుమాధవ్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిర్మూలనకు తాము మూడు అంచెల వ్యూహంతో ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేసారు. అందులో మొదటిది డ్రగ్స్ బారిన పడిన వారిని గుర్తించడం, రెండవది విస్తృతంగా అవగాహన కల్పించడం అని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ఈనెల 17 నుండి గత పది రోజులుగా విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశామని తెలిపారు. ఇక మూడవదైన చట్టపరమైన చర్యల (ఎన్‌ఫోర్స్‌మెంట్) గురించి మాట్లాడుతూ, నార్కోటిక్ డ్రగ్స్ సరఫరా మరియు విక్రయాలకు పాల్పడే వారిపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. యువతే దేశ భవిష్యత్తు అని, జిల్లాలో కేవలం వెయ్యి మంది లోపే పోలీసులు ఉంటే, లక్షలాది మంది విద్యార్థులు ఉన్నారని, ప్రతి విద్యార్థి డ్రగ్స్ నిర్మూలనలో పోలీసులకు కన్ను, ముక్కులా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఎక్కడైనా డ్రగ్స్ విక్రయాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే లి'1972'లి హెల్ప్‌లైన్ నెంబర్‌కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా రహస్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. పౌరులుగా బాధ్యత తీసుకున్నప్పుడే ప్రభుత్వ వ్యవస్థలు మరింత సమర్థవంతంగా పనిచేస్తాయని ఇటీవల కాకినాడ పర్యటనలో డిప్యూటీ సీఎం కూడా పేర్కొన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. యువతకు గట్టి హెచ్చరిక చేస్తూ, కొందరు విద్యార్థులు చేతిలో డబ్బులు ఉండటంతో అడ్వెంచర్ లేదా సరదా కోసం డ్రగ్స్ వైపు ఆకర్షితులవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ వాడితే ఆరోగ్యం పాడవుతుందని, వాడి పోలీసులకు దొరికితే కఠిన చట్టాల వల్ల వారి కెరీర్ నాశనమవుతుందన్నారు. ఒక్కసారి డ్రగ్స్ కేసులో ఇరుక్కుంటే ప్రభుత్వ ఉద్యోగమే కాకుండా ప్రైవేట్ రంగంలో కూడా ఎలాంటి ఉద్యోగం పొందే అవకాశం ఉండదని ఎస్పీ హెచ్చరించారు.కార్యక్రమంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఈ నెల 17వ తేదీ నుండి 10 రోజులు జిల్లాలో విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో విజేతలకు జిల్లా కలెక్టర్, ఎస్పీ బహుమతును అందజేసారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, ఏఆర్ డిఎస్ పి శ్రీ హరి ఈగల్ సీఐ వెంకటేష్ విభిన్న ప్రతిభావంతుల వయావృద్ధుల సంక్షేమ అధికారి ఏవై. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ట్యూనా ఫిషింగ్‌పై మత్స్యకారుల సంఘాలకు అవగాహన సదస్సు

ప్రజాభూమి ప్రతినిధి – కాకినాడ



ట్యూనా ఫిషింగ్ ను ప్రోత్సహిస్తూ డీప్ సీ వెసెల్స్ అందించుటపై జాతీయ సహకార అభివృద్ధి సంస్థ(ఎన్సీడీసీ),ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్యకారుల సహకార సంఘాల సమాఖ్య(ఆఫ్కాబ్) వారి ఆర్థిక సహకారంతో మత్స్యకార సహకార సంఘాలకు గురువారం కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశ హాలులో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్కుషాపుకు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్.. రాష్ట్ర మత్స్య శాఖ కమీషనర్ రమా శంకర్ నాయక్, ఎన్సీడీసీ రీజనల్ డైరెక్టర్ ఎస్ గోస్వామి, కాకినాడ జగన్నాథపురం ఎస్ఐఎఫ్టి ప్రిన్సిపల్ డా.ఎస్.అంజలి, రాష్ట్ర ఆఫ్కాఫ్ వైస్ చైర్మన్ బలసాడి రంగారావు, ట్రైనీ కలెక్టర్ ప్రియ, మెరైన్ ఫిషరీష్ ఎండి ఆఫ్కాఫ్ డైరెక్టర్ పి సురేష్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ వర్క్ షాప్ లో లోతట్టు సముద్ర మత్స్య వేట(డీప్సీ సీ ఫిషింగ్) తీరానికి 12 నాటికల్ మైళ్లకు నుంచి సముద్రంలోని లోతైన ప్రాంతాల్లో చేపల వేట నిర్వహించడం, మత్స్యకార సహకార సంఘాలను బలోపేతం చేయడం, సముద్రపు వేటలో నూతన టెక్నిక్ లు, మత్స్యకారుల జీవనోపాధి ఆదాయ మార్గాలను విస్తృతం చేయడం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారులకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, జాతీయ సహకార అభివృద్ధి సంస్థ–ఎన్సీడీసీ ద్వారా అందించే ప్రోత్సాహకాల గురించి కాకినాడ, డా.బీఆర్.అంబేద్కర్– కోనసీమ, అనకాపల్లి జిల్లాల మత్స్యకార సహకార సంఘాలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రస్తుతం మత్స్యకారులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాలు, మత్స్యకారులు ఆర్థికంగా ఎదిగేందుకు నాణ్యమైన చేపల వేట, చేపల ఉత్పాదకత పెంచేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. మత్స్యకారులు 12 నాటికల్ మైళ్ళు ఆవల గల లోతట్టు సముద్ర జలాలలో డీప్ సీ ఫిషింగ్ వెస్సెల్స్ ద్వారా వేట చేయడం ద్వారా నాణ్యమైన, అధిక ధర వచ్చే ట్యూనా రకపు చేపలను వేటాడి, అధిక ఆర్థిక ప్రయోజనాలు పొందవచ్చునని, ఇందుకు ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన ద్వారా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందన్నారు. ఈ ఆర్థిక సహాయం పొంది సహకార సంస్థలను, మత్స్య సహకార సంఘాలను బలోపేతం చేసుకుని ఆర్థిక పరిపుష్టిని పొందాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ రమా శంకర్ నాయక్.. మాట్లాడుతూ ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారులకు అందిస్తున్న ఆర్థిక సహాయాలను వివరించారు. ఎన్సీడీసీ సహాయాలతో మత్స్యకారులు సహకార సంఘాలను బలోపేతం చేసుకోవాలని, వాటి ద్వారా ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన క్రింద డీప్ సీ ఫిషింగ్ వెస్సెల్స్ ను రాయితీ ద్వారా పొందాలని కోరారు. లోతట్టు సముద్ర జలాలలో చేపల వేట చేయడానికి డీప్ సీ ఫిషింగ్ వెస్సెల్స్ ఉపయోగం, వాటి నుంచి లభించే చేపలకు గల అధిక ధరలను, లాభాలను వివరించారు. మత్స్యకారుల సంక్షేమానికి ఎన్సీడీసీ, ఆఫ్ కాఫ్, రాష్ట్ర ప్రభుత్వం సమన్వయంతో పనిచేస్తున్నాయని. ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకుని మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం కావాలని ఆయన కోరారు.ఆఫ్కాఫ్ వైస్ చైర్మన్ బలసాడి రంగారావు మాట్లాడుతూ .. మత్స్యకారులు ఎదుర్కొన్న సమస్యలు ప్రభుత్వం చేపట్టిన చర్యలు ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం గురించి వివరించారు ఆప్కాఫ్, ఎన్సీడీసీ డీప్ సీ ఫిషింగ్ వెస్సెల్స్ కి ఇస్తున్న రుణాలు సద్వినియోగం చేసుకోవాలని తద్వారా మత్స్యకారులు డీప్ సీ ఫిషింగ్ చేపట్టి లోతట్టు సముద్ర జలాలలో ఉన్న మత్యసంపదను వేట చేయడం ద్వారా అధిక లాభాలను పొందవచ్చన్నారు. ప్రస్తుతం కొందరు మత్స్యకారులు చేస్తున్న వేటల వల్ల తీర ప్రాంతంలోని ప్రాదేశిక జలాల్లోని మత్స్య సంపద తగ్గిపోవడం ద్వారా మత్స్యకారులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ ఆర్థిక ఇబ్బందులను నుంచి గట్టెక్కి ముందుకు వెళ్లడానికి డీప్ సీ ఫిషింగ్ వెస్సెల్స్ చాలా ఉపయోగకరంగా ఉంటాయని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ మెరైన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఆఫ్ కాఫ్ ఆంధ్ర ప్రదేశ్ డాక్టర్ పి సురేష్ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు.

ఎన్సీడీసీ రీజినల్ డైరెక్టర్ ఎస్ గోస్వామి ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం వివరించి ఎన్సీడీసీ సహకార రంగ వ్యవస్థకు చేస్తున్న ఆర్థిక సహాయాన్ని వివరించి డీప్ సీ ఫిషింగ్ వెసెల్స్ యొక్క ఉపయోగాలను ఎన్సీడీసీ అందిస్తున్న సబ్సిడీ వివరాలను తెలియజేశారు. జిల్లా మత్స్యశాఖ అధికారి వి.కృష్ణారావు మాట్లాడుతూ.. మన ప్రాదేశిక జలాలలోని చేపలు తగ్గిపోవడం వల్ల మత్స్యకారులకు సరైన ధర, నాణ్యమైన చేపలు దొరకకపోవడం చేత డీప్ సీ ఫిషింగ్ చేయడం వల్ల కలిగే లాభాలను తద్వారా వచ్చే ఆర్థిక ప్రయోజనాలను వివరించారు. ఈ వర్క్ షాప్ ను మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.అనంతరం ఫిషరీస్ సర్వే ఆఫ్ ఇండియా విశాఖపట్నం నుంచి డాక్టర్ ప్రసాద్ డీప్ సీ ఫిషింగ్ పద్ధతులు భవిష్యత్తు ఉపయోగాలపై మత్స్యకారులకు తెలిపారు. సీఎంఎఫ్ఆర్ఐ విశాఖపట్నం నుంచి డాక్టర్ మానస్ డీప్ సీ ఫిషింగ్ లో చేపల వేట పద్ధతులు, సంరక్షణ పద్ధతుల గురించి వివరించారు.అనంతరం జరిగిన టెక్నికల్ సెషన్ లో పీఎంఎంఎస్వై, పీఎంకెఎస్ఎస్వై, ఎన్సీడీసీ పథకాలను గురించి ఆంధ్రప్రదేశ్ మత్స్యశాఖ కమిషనర్ రమా శంకర్ నాయక్ గారు వివరించారు.తదుపరి ఆంధ్రప్రదేశ్ మెరైన్ ఫిషింగ్ రెగ్యులేషన్ యాక్ట్ (ఆ్రావీఖీ=ాజు) లోని సవరణలు మరియు జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ మెరైన్ ఎండి ఆఫ్ కాఫ్ డాక్టర్ పి సురేష్ వివరించి మత్స్యకారుల నుంచి సవరణలపై వారి యొక్క ఫీడ్ బ్యాక్ ను తీసుకున్నారు. ఈ సందర్భంగా కార్యశాలలో పాల్గొన్న వారితో ముఖాముఖి చర్చలు జరిపి, వారి యొక్క సందేహాలను నివృత్తి చేశారు. డీప్ సీ ఫిషింగ్ వెస్సెల్స్ పై కార్యశాల నిర్వహించడంపై మూడు తూర్పుగోదావరి జిల్లా లోని వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన మత్స్య సహకార సంఘ ప్రెసిడెంట్లు, మత్స్యకార నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ వర్క్ షాప్ లో డా.బీఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా మత్స్యశాఖ అధికారి కె. కరుణాకర్, మత్స్యశాఖ ఏడీలు, ఎఫ్డిఓలు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట పైర్లను పూత దశకు ముందే కలియదున్నాలి



ప్రజా భూమి ప్రతినిధి–చాట్రాయి

తొలకరిలో వరి, ఇతర పంటలు సాగు చేసే రైతులు పెసలు, అలసంద,జనుము జీలుగా,పిల్లి పెసర వంటి పచ్చిరొట్ట పైర్లను పూత దశకు ముందే కలియ దున్నడంవల్ల భూమిలో సేంద్రీయ కర్బనాన్ని పెంపొదించుటపాటు భూసారాన్ని పెంచుకోవచ్చని చాట్రాయి మండల వ్యవసాయ శాఖ అధికారి బి. శివశంకర్ అన్నారు. గురువారం చాట్రాయి గ్రామానికి చెందిన రైతులతో మాట్లాడుతూ అజోస్పైరిల్లం,పాస్ఫో బ్యాక్టీరియా జీవన ఎరువులను ఎకరానికి 2–3 కేజీలు వాడి రసాయనిక ఎరువులను వాడకం ని తగ్గించవచ్చు.పశువుల ఎరువు కంపోస్టు పంట వ్యర్థాలు ఎకరానికి 4 టన్నులు వాడినట్లయితే భూమి యొక్క భౌతిక, రసాయనిక,జీవన పరిస్థితులను మార్చి భూసారాన్ని పెంచుకోవచ్చు అని అన్నారు.ముఖ్యంగా పోటాష్ లోపం ఉన్న పొలాల్లో పొటాష్ అధికంగా ఉండే వరిగడ్డిని తొక్కించడం వలన చాలా లాభం చేకూరుతుంది.సేంద్రియ ఎరువుల ద్వారా ఒక హెక్టారుకు 20– 40 కేజీల నత్రజని, 10–15 కేజీలు బాస్వరం ,30– 40 కేజీలు పొటాష్ లభ్యమవుతుంది. అని రైతుల కు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చాట్రాయి గ్రామానికి చెందిన రైతులు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## శానిటేషన్ పనులను పరిశీలించిన టీడీపీ నాయకులు



ప్రజా భూమి ప్రతినిధి–వి.ఆర్.పురం.

మండలంలోని వడ్డిగూడెం పంచాయతీ ధర్మతాళ్ల గూడెం గ్రామంలో గురువారం గ్రామపంచాయతీ అధికారుల ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికులు నిర్వహిస్తున్న శానిటేషన్ పనులను మండల టీడీపీ నాయకులు పరిశీలించారు. వడ్డిగూడెం పంచాయతీ పరిధిలోని గ్రామాలలో వర్షాకాలం వస్తుందని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా చర్యలను చేపట్టి గ్రామాలలోని రహదారులను, సందులను బ్లీచింగ్ చల్లి సుబ్రతా పనులను గ్రామపంచాయతీ అధికారులు, పారిశుద్ధ కార్మికులు చేపట్టారు. ఈకార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి పాయం రామారావు, మాజీ జడ్పిటిసి ముత్యాల రామారావు, గ్రామ శాఖ అధ్యక్షుడు బొర్రా సూరిబాబు, ముత్యాల చంద్రశేఖర్, కడుపు రాజు, అడవి సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి గొల్లపల్లిని పరామర్శించిన మంత్రి సుభాష్



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

పుత్ర వియోగంతో బాధపడుతున్న మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యరావును రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి పరామర్శించారు. గొల్లపల్లి సూర్యారావు రెండవ కుమారుడు గొల్లపల్లి ప్రసాద్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కుమారుడి మృతితో తీవ్ర విషాదంలో ఉన్న మాజీ మంత్రి సూర్యరావును పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు మంత్రి సుభాష్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని గొల్లపల్లి ప్రసాద్ చిత్రపటానికి పుష్పాలువేసి నివాళులర్పించారు. వారితో పాటు మాజీ శాసనసభ్యులు చెల్లి వివేకనంద, గొలుగూరి వెంకటరెడ్డి, యస్సీ కార్పోరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కేతా శ్రీను, జిల్లా తెదేపా ఉపాధ్యక్షులు తాడి నర్సింహరావు, రాష్ట్ర తెదేపా హెచ్ ఆర్ డి సభ్యుడు దళిత రత్న నేదునూరి వీర్రాజు, ముమ్మిడివరం తెలుగురైతు అధ్యక్షులు యాళ్ళ ఉదయ్, పెన్మత్స కృష్ణవర్మ, తెదేపా సీనియర్ నాయకులు గుబ్బల మూర్తి, అచ్చిరెడ్డి, కోట వెంకటేశ్వరరావు చిట్టూరి నాగేశ్వరరావు తదితర కూటమి నాయకులు పరామర్శలో పాల్గొన్నారు.

## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి.

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం



మాదకద్రవ్యాలు మనిషి ఆరోగ్యాన్ని కుటుంబాన్ని సమాజాన్ని నాశనం చేస్తాయని ప్రమాద కరమైన వ్యసనాలు మొదట సరదాగా లేదా స్నేహితుల ఒత్తిడితో ప్రారంభమైన అలవాటు తరువాత జీవితాన్నే చీకటిలోకి నెట్టు వేస్తుందని ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలు బారిన పడితే వారి విద్య ఆరోగ్యం భవిష్యత్తు తీవ్రంగా దెబ్బతింటాయని రామచంద్రపురం బార్ అసోసి యేషన్ మాజీ అధ్యక్షుడు,మండల లోక్ అదాలత్ ప్యానెల్ న్యాయవాది దొమ్మలపాటి సత్యనా రాయణ అన్నారు. ఈమేరకు గురువారం శ్రీ కృత్తివేంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఆయన అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం , అక్రమ రవాణా నిరోధక దినోత్సవం ఈనెల 26న జరుగుతున్న సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మండల లోక్ అదాలత్ చైర్మన్ బి హెచ్ వి లక్ష్మీ కుమారి ఆదేశాల మేరకు ఈ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మనదేశంలో ఎన్ డి పి ఎస్ చట్టం 1985 ద్వారా మాదకద్రవ్యాల తయారీ నిల్వ అమ్మకం రవాణా మరియు వినియోగంపై కఠినమైన శిక్షలు ఉన్నాయని జీవిత ఖైదీతో పాటు 20 సంవత్సరాలు వరకు శిక్షలు పడే అవకాశం ఉందని కాబట్టి చట్టపరంగాను నైతికంగానూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ప్యానల్ న్యాయవాది నందిక కళ్యాణి మాట్లాడుతూ మాదకద్రవ్యాలు క్షణిక కాలం ఆనందాన్ని ఇవ్వచ్చు గాని జీవితకాలం బాధలు ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకుడు బి సునీత్ కుమార్,విద్యార్థులు పాల్గొన్నారు.

## 11న జాతీయ మెగా లోక్ అదాలత్

### -కేసుల పరిష్కారానికి న్యాయవాదులు సహకరించాలి

### -అదనపు జిల్లా జడ్జి వెంకటేశ్వరరావు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఉన్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు జూలై 11వ తేదీన జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని అదనపు జిల్లా జడ్జి వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం స్థానిక అదనపు జిల్లా కోర్టు ఆవరణలో న్యాయవాదులతో లోక్ అదాలత్ నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ, వీలైనంత ఎక్కువగా కేసులను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. రాజీ కాదగిన క్రిమినల్ కేసులు, భరణం కేసులు, చెక్ బౌన్స్, ప్రమాద కేసులు, బ్యాంకు, బిఎస్ఎన్ఎల్, చిన్నపాటి తగాదా కేసులు పరిష్కరించుకోవచ్చన్నారు. రాజీకాదగిన కేసులను గుర్తించి కక్షిదారులకు తగిన విధంగా అవగాహన కల్పించాలన్నారు. లోక్ అదాలత్ లో కేసులను పరిష్కరించుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలను కక్షిదారులకు వివరించాలన్నారు. న్యాయశాఖ పరంగా రాజీ అయ్యే కేసులకు అవసరమైన సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని తెలిపారు. జూలై 1వ తేదీ నుండి ప్రీ సిట్టింగ్ నిర్వహించడం జరుగుతుందని, న్యాయవాదులు అప్పటి నుండే కేసుల పరిష్కారంపై దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుదర్శన్, ఏపీపీ గోపాల్ కృష్ణ, ఏజిపి రామచంద్రప్ప, న్యాయవాదులు పాల్గొన్నారు.

## ముగిసిన వైఎస్ జగన్ పులివెందుల పర్యటన

### -జగన్ పర్యటనతో వైకాపా కార్యకర్తలు జోష్



ప్రజాభూమి,పులివెందుల

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి మూడు రోజుల పర్యటన విజయవం తంగా ముగిసింది. మూడు రోజుల పాటు సొంత నియోజ క వర్గంలో ఆయన పలు కార్యక్రమాల్లో బిజీ బిజీగా గడిపారు. వైయస్ జగన్ బాకరా పురంలోని తన క్యాంపు కార్యాల యంలో ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల వద్ద నుంచి అర్జీలను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని భరోసాని ఇచ్చారు. జగన్ కాన్వాయ్ కి ప్రజలు అడ్డుగా నిలుచుకొని సెల్ఫీల కోసం పోటీ పడ్డారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరిని గుర్తుపెట్టుకుని న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ మూడు రోజుల పర్యటన వైకాపా నాయకులు కార్యకర్తలలో జోష్ నింపిందని చెప్పవచ్చు. మూడు రోజుల పర్యటన అనంతరం గురువారం బాకరాపురంలోని హెలిపాడ్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో వైయస్ జగన్మోహన్ రెడ్డి బెంగళూరుకు పయనమయ్యారు.

## మత్తు పదర్థాలు మానసిక శరీరక వ్యవస్థ పై తీవ్ర ప్రభావం -జూనియర్ సివిల్ జడ్జి చంద్రశేఖర్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

మత్తు పదార్థాలు మానసిక శారీరక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతాయని జూనియర్ సివిల్ జడ్జి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్స వం సందర్భంగా స్థానిక సబ్ జైల్లో జడ్జి చంద్రశేఖర్ రెడ్డి మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను ఖైదీలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాలు మానవ శరీరానికి హాని కలిగించే పదార్థాలన్నారు. డ్రగ్స్ మానసిక శరీరక వ్యవస్థ పై తీవ్ర ప్రభావం చూపు తుందన్నారు. ప్రతి ఒక్కరు మంచి అలవాట్లు నేర్చుకోవాలి అని,కొన్ని నేరాలు, ఘోరాలు ఈ మత్తు పదార్థాల వల్ల జరుగుతుంటాయన్నారు. వ్యతిరేక దినోత్సవం జూన్ 26న ప్రకటించినారని ఆయన తెలిపారు. ఈ డ్రగ్స్ వలన యువకులు, బాల, బాలికలు కూడా అలవాటు పడి వారి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారన్నారు. మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ప్రతి ఒక్కరూ మంచిగా జీవించాలని ఆయన ఖైదీలను కోరారు. ఈ కార్యక్రమంలో ప్యానెల్ అడ్వకేట్ రామ్మోహన్ అడ్వకేట్ శివరాజ్, ఖైదీలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా కొనసాగుతోన్న గూగూడు కుళ్ళాయిస్వామి బ్రహ్మోత్సవాలు

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

ప్రశాంతంగా కొనసాగుతోన్న గూగూడు కుళ్ళాయిస్వామి బ్రహ్మోత్సవాలు... డ్రోన్లతో పటిష్ట నిఘా నార్పల మండలం ?గూగూడు కుళ్ళాయిస్వామి బ్రహ్మోత్సవాలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయి. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు... ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ యంత్రాంగం ముందస్తుగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలను చేపట్టింది. క్షేత్ర పరిధిలో భద్రతను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా భారీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. డ్రోన్ కెమెరాల నిఘా – కంట్రోల్ రూమ్ పర్యవేక్షణ?భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా ఉపయోగిస్తున్నారు. డ్రోన్ల వినియోగం ఉత్సవ ప్రాంగణాలు, వాహనాల పార్కింగ్ స్థలాలు, క్యూ లైన్లు, గ్రామ పరిసరాలు మరియు ప్రధాన రహదారులపై డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతరం నిఘా ఉంచారు. క్షేత్రంలోని ప్రతి కదలికను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తాత్కాలిక పోలీస్ కంట్రోల్ రూమ్ నుండి సిబ్బంది 24/7 నిశితంగా పరిశీలిస్తున్నారు. భక్తులకు పోలీసుల సూచనలు రద్దీ నియంత్రణ భక్తులకు ఇబ్బంది కలగకుండా క్యూ లైన్లను క్రమబద్ధీకరిస్తూ, ట్రాఫిక్ జామ్ కాకుండా ప్రత్యేక పార్కింగ్ జోన్లను ఏర్పాటు చేశారు. ఉత్సవాల వేళ భక్తులు తమ విలువైన నగలు, పర్సులు మరియు మొబైల్ ఫోన్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే సమీపంలోని పోలీసులకు సమాచారం అందించాలని కోరడమైనది. శాంతిభద్రతల పరిరక్షణలో భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు శాఖకు పూర్తి స్థాయిలో సహకరించి, బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.



## రండి! పోలియో వ్యాధిని తరిమికొడదాం..డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

పోలియో నిర్మూలనకు కొన్ని అడుగుల దూరంలో ఉన్నామని, ఈనెల 28న జరుగునున్న పోలియో టీకాల కార్యక్రమం విజయవంతానికి కలిసి రావాలని అనంతపురం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఈబి.దేవి పిలుపుఇచ్చారు. జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 28న ఆదివారం నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా నగరంలోని డిఎంహెచ్ఓ కార్యాలయంలో గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ఐదేళ్లలోపు పిల్లలకు నూటికి నూరు శాతం మందికి పోలియో చుక్కలు వేసేందుకు వైద్య ఆరోగ్యశాఖ, శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్, పురపాలక శాఖలు సమన్వయం తో పనిచేస్తున్నాయని చెప్పారు. ఈనెల 28న పల్స్ పోలియో కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. 0-5 సంవత్సరాల మధ్య వయసున్న 2,83,430 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు 5,247 మంది సిబ్బందిని నియమించినట్లు పేర్కొన్నారు. గ్రామీణ, అర్బన్ ప్రాంతాలను కలుపుకుని మొత్తం 1,623 పోలింగ్ బూతులలో పోలియో చుక్కలు వేస్తారన్నారు. జన రద్దీ ప్రాంతాలు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లలో పోలియో చుక్కలు వేసేందుకు 58 ప్రత్యేక బృందాలు, 68 మొబైల్ టీంలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలోనూ పోలియో చుక్కలు వేసేలా చర్యలు తీసుకొన్నట్లు తెలిపారు. తొలిరోజు మిగిలిపోయిన చిన్నారులను గుర్తించేందుకు 29, 30వ తేదీల్లో గృహ సందర్శన కార్యక్రమాన్ని చేపట్టి, ప్రతి బిడ్డకు పోలియో చుక్కలు వేసే విధంగా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. తహసీల్దార్లు, ఎంపీడీఓలు, సిడిపిఓలు, స్వచ్ఛంధ సంస్థలను సమన్వయం చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యాధికారులను ఆదేశించామన్నారు. ప్రజల భాగస్వామ్యంతో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం అవుతుందని, ఐదేళ్లలోపు పిల్లలందరినీ పోలియో బూత్లకు తరలించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జిల్లాలోని వైద్యాధికారులందరికీ గురువారం జూమ్ మీటింగ్ ద్వారా శిక్షణతో పాటు సూచనలు, సలహాలు అందివ్వనున్నట్లు జిల్లా వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీకాలు అధికారి ప్రసన్న భారతి, ప్రోగ్రాం అధికారి విష్ణుమూర్తి, మలేరియా అధికారి ఓబులు, డెమో అధికారి నాగరాజు, డిప్యూటీ డెమో లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ వ్యతిరేకతపై ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం

### - యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి- సీఐ టి.నరసింహులు



ప్రజాభూమి, వేంపల్లె

యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని, సమాజాన్ని డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సీఐ. టి. నరసింహులు పిలుపునిచ్చారు. స్థానిక పట్టణంలోని వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో గురువారం మాదకద్రవ్యాల వ్యతిరేకతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సే నో టు డ్రగ్స్ నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, వాటి నివారణ మార్గాలు, యువత తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సీఐ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ టి.నరసింహులు మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు కుటుంబాలు, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. విద్యార్థులు మాదకద్రవ్యాల ప్రలోభాలకు లోనుకాకుండా చదువుపై దృష్టి సారించాలని సూచించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. ఉషశ్రీ మాట్లాడుతూ విద్యార్థుల్లో చైతన్యం కలిగించేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. మాదకద్రవ్యాలను విక్రయించడం, కొనుగోలు చేయడం, నిల్వ చేయడం, రవాణా చేయడం చట్టరీత్యా నేరమని, అలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ టి.నరసింహులు హెచ్చరించారు. పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్ విక్రయాలు, రవాణా లేదా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు భాగస్వాములై సమాజానికి మార్గదర్శకులుగా నిలవాలని సీఐ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డా. ఓబుల్ రెడ్డి, డా. సుధాకర్, డా. నాగలక్ష్మి దేవి, డా. మాధవరావు, ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్ర, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రుణ వితరణ పథకంతో బహుళ ప్రయోజనాలు

### -ఏపీజీబీ జనరల్ మేనేజర్




ప్రజాభూమి, హిందూపురం టౌన్

రుణ వితరణ పథకం ద్వారా ఖాతాదారులకు బహుళ ప్రయోజనాలు ఒనగూరుతాయని ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ జనరల్ మేనేజర్ కల్లూరి జనార్దన్ రావు పేర్కొన్నారు. ఇలాంటి పథకాలను ఖాతాదారులు సద్వినియోగం సూచించారు. గురువారం పట్టణంలోని బెంగళూరు లో రోడ్డులో గల ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఆవరణలో రుణ వితరణ పథకంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ కల్లూరి జనార్దన్ రావు మాట్లాడుతూ, ఏపీజీబీ ప్రవేశపెడుతున్న ఒక వినూత్నమైన పథకం రుణ వితరణ అన్నారు. ఈ పథకాన్ని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్థానిక బ్రాంచ్ మేనేజర్లు ప్రత్యేకంగా ఈ పథకంపై ఖాతాదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రుణ వితరణ పథకం కింద లబ్ధిదారులకు ఏపీజీబీ రూ.253 కోట్ల రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. మహిళా సంఘాల ప్రతినిధులు గ్రామీణ ప్రాంతాల్లోకి ఈ విశిష్టతను తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెస్ ఎంఈ ద్వారా రిటైల్, హౌసింగ్, విద్యా రుణాలు ఇవ్వడానికి ఏపీజీబీ ముందుకొచ్చిందన్నారు. ఇందులో భాగంగా పలువురు ఖాతాదారులు, మహిళా సంఘాలకు రుణాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం బ్రాంచ్ మేనేజర్ చంద్రశేఖర్ తో పాటు శ్రీసత్యసాయి జిల్లా పరిధిలోని ఏపీజీబీ బ్రాంచ్ మేనేజర్లు, స్థానిక మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.


## దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించాలి

### -సక్షమ్ స్థాపన దివస్‌లో బాలకృష్ణ పీఏ బాలాజీ, పాంచజన్య శ్రీనివాసులు పిలుపు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

దివ్యాంగులు తమలోని ప్రతిభను గుర్తించి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని, సమాజంలో విశిష్ట స్థానాన్ని సంపాదించగలరని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, పాంచజన్య విద్యాసంస్థల అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు పేర్కొన్నారు. దివ్యాంగుల సంక్షేమం, సాధికారత లక్ష్యంగా పనిచేస్తున్న సక్షమ్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని ఐఎంఏ హాల్‌లో నిర్వహించిన సక్షమ్ స్థాపన దివస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. సక్షమ్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వెంకటరమణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, దివ్యాంగులు బాల లత వంటి విజయవంతమైన వ్యక్తులను ఆదర్శంగా తీసుకుని తమ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు. శారీరక వైకల్యం విజయానికి అడ్డంకి కాదని, పట్టుదల, కృషి, ఆత్మవిశ్వాసం ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చన్నారు. దేశవ్యాప్తంగా అనేక మంది దివ్యాంగులు విద్య, క్రీడలు, ఉద్యోగాలు, సివిల్ సర్వీసెస్ వంటి రంగాల్లో విశేష విజయాలు సాధించి తమ ప్రతిభను చాటుతున్నారని గుర్తు చేశారు. జన్యులోపాలు, ఇతర కారణాల వల్ల పుట్టుకతోనే దివ్యాంగులుగా జన్మించిన పిల్లలను చిన్నచూపు చూడకుండా తల్లిదండ్రులు వారికి ధైర్యం చెప్పాలని, సమాజంలో ధైర్యంగా నిలబడేలా ప్రోత్సహించాలని వక్తలు సూచించారు. పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు వారి సామర్థ్యాలను వెలికి తీసే దిశగా ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. దివ్యాంగుల కోసం నిర్వహిస్తున్న విద్యాసంస్థల్లో ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు తగిన సిబ్బందిని నియమించాల్సిన అవసరం ఉందన్నారు. దివ్యాంగుల విద్య, ఉపాధి, స్వయం సమృద్ధి కోసం ప్రభుత్వాలు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా సక్షమ్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ, పట్టణంలోని ఆర్‌పీజీటీ రోడ్డులో ఏర్పాటు చేసిన సక్షమ్ దివ్యాంగ సేవా కేంద్రం ద్వారా యూడీఐడీ కార్డులు, సదరం ధ్రువపత్రాలు, రైల్వే, బస్సు పాసులు, వివిధ పోటీ పరీక్షల దరఖాస్తుల నమోదుకు సంబంధించిన సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగులకు అవసరమైన అన్ని రకాల మార్గదర్శకత్వం, సహాయ సహకారాలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. పట్టణంలోని ప్రణయ్ ఆసుపత్రి, సన్ చిన్నపిల్లల ఆసుపత్రి, విశ్వతేజ ఆసుపత్రులలో దివ్యాంగులకు ఉచిత వైద్య సేవలు అందించనున్నట్లు సంబంధిత వైద్యులు ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, యూడీఐడీ కార్డులను ముఖ్య అతిథులు పంపిణీ చేశారు. అలాగే వివిధ రంగాల్లో సేవలందిస్తున్న ప్రముఖులను, ప్రతిభ కనబరిచిన దివ్యాంగులను ఘనంగా సన్మానించారు. సేవా మందిరం అంధుల పాఠశాల విద్యార్థిని ఎంహెచ్ సాహసి ప్రదర్శించిన నృత్యం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచి సభికులను అలరించింది. ఈ కార్యక్రమంలో సక్షమ్ జిల్లా ఉపాధ్యక్షులు మిశ్రముల్, కార్యదర్శి పవన్ కుమార్, సెర్ఫ్ అధ్యక్షులు హనుమంతరెడ్డి, రోటరీ క్లబ్ సభ్యులు శ్రీధర్ గౌడ్, విజయకుమార్, వైద్యులు విశ్వనాథ్‌రెడ్డి, నరేష్‌కుమార్, అంధుల పాఠశాల వెంకటేశ్వరరావు, భవిత పాఠశాల లలిత, కరాటే మాస్టర్ రామచంద్ర, వీరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## జేఎల్‌ఎంకు అండగా నిలిచిన విద్యుత్ ఉద్యోగులు

### -కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేత



ప్రజాభూమి, హిందూపురం టౌన్

బ్రెయిన్ స్ట్రోక్‌తో అనారోగ్యానికి గురైన జూనియర్ లైన్మెన్ (జేఎల్ఎం) శ్రీనాథ్‌కు విద్యుత్ శాఖ ఉద్యోగులు అండగా నిలిచారు. శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం పట్టణంలోని వాసవీ ధర్మశాల రోడ్డులో విధులు నిర్వహిస్తున్న శ్రీనాథ్ ప్రస్తుతం చికిత్స పొందుతుండగా ఆయన కుటుంబాన్ని విద్యుత్ శాఖ ఉద్యోగులు గురువారం పరామర్శించారు. కదిరి నియోజకవర్గం ఎన్‌పీ కుంట మండలం సారగుండ్లపల్లి గ్రామానికి చెందిన శ్రీనాథ్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న సహోద్యోగులు స్వచ్ఛందంగా విరాళాలు సేకరించి రూ.75 వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన త్వరగా కోలుకుని తిరిగి విధుల్లో చేరాలని ఆకాంక్షించారు. విద్యుత్ శాఖ ఉద్యోగులు మాట్లాడుతూ, సహోద్యోగికి కష్టకాలంలో అండగా నిలవడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. శాఖలోని ప్రతి ఉద్యోగి ఒక కుటుంబ సభ్యుడేనని, భవిష్యత్తులో కూడా ఏ ఉద్యోగి కుటుంబానికి ఆపద వచ్చినా అందరూ కలిసి సహాయం అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సేవాభావాన్ని కుటుంబ సభ్యులు అభినందిస్తూ, అందించిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

### -మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆర్. నాగరాజు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

మహిళా సంఘాల సభ్యులు ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆర్.నాగరాజు సూచించారు. హిందూపురం పురపాలక సంఘం కార్యాలయంలో గురువారం తెలుగుతల్లి పట్టణ సమాఖ్య, భరతమాత పట్టణ సమాఖ్యల నెలవారీ ఈసీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్.నాగరాజు మాట్లాడుతూ, చిన్న సంఘాలు, పట్టణ సమాఖ్యలు క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తూ పంచసూత్రాలను పాటించాలని సూచించారు. ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త తయారవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా ప్రతి మున్సిపాలిటీలో 'ఈట్ స్ట్రీట్'లను ఏర్పాటు చేసి మహిళా సంఘాల సభ్యులకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఆహార పదార్థాల తయారీలో నైపుణ్యం కలిగిన మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. అలాగే ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల అభివృద్ధి పథకం (పీఎంఎఫ్ఎంఈ) కింద 35 శాతం సబ్సిడీతో లభించే రుణాలను పొందాలని కోరారు. జిల్లా పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డి. రామాంజమ్మ మాట్లాడుతూ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను స్థాపించాలనుకునే వారు తప్పనిసరిగా ఉద్యం (యూడివైఏఎం) రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. పరిశ్రమల ఏర్పాటు, రుణాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలపై ఏవైనా సందేహాలు ఉంటే జిల్లా పరిశ్రమల శాఖ ద్వారా అవసరమైన మార్గదర్శకత్వం, సహాయం అందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మెప్మా డీఎంసీ ఎల్. గంగులయ్య, కమ్యూనిటీ ఆర్గనైజర్లు ఏ. నాగేంద్ర, ఎన్. సదానంద, గంగరత్నమ్మ, జిల్లా పరిశ్రమల శాఖ ఐపీఓ ఓబులేసు, శ్రీ సత్యసాయి జిల్లా పట్టణ సమాఖ్య ఓబి విజయలక్ష్మి, సీఓలు, పట్టణ సమాఖ్య ఓబీలు, ఈసీ సభ్యులు పాల్గొన్నారు.

## రైళ్లలో చోరీలకు పాల్పడుతున్న దొంగ అరెస్ట్

### -రూ.6 లక్షలకు పైగా విలువైన ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లు స్వాధీనం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

రైళ్లలో నిద్రపోతున్న ప్రయాణికులను లక్ష్యంగా చేసుకుని ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లు తదితర విలువైన వస్తువులను చోరీ చేస్తున్న ఓ దొంగను రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి వద్ద నుంచి రూ.6 లక్షలకు పైగా విలువ చేసే పలు ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లు, చేతి గడియారాలు, ఇయర్ బడ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. రైల్వే పోలీసుల వివరాల మేరకు శ్రీ సత్యసాయి జిల్లా పరిగి మండలం కొడిగెనహళ్లి గ్రామానికి చెందిన కె. నాసిర్ ఖాన్ (30) రాత్రి వేళల్లో రైళ్లలో తిరుగుతూ నిద్రలో ఉన్న ప్రయాణికుల వద్ద నుంచి విలువైన వస్తువులను అపహరించడం అలవాటుగా మార్చుకున్నాడు. ఈ నెల 1న హంపి ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణిస్తున్న బీటెక్ విద్యార్థి జె. భార్గవ కృష్ణ తన ల్యాప్‌టాప్ బ్యాగ్‌ను కోల్పోయాడు. అందులో ఉన్న ల్యాప్‌టాప్ చోరీకి గురికావడంతో హిందూపూర్ రైల్వే పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడి కదలికలపై నిఘా పెట్టారు. గురువారం అందిన విశ్వసనీయ సమాచారం మేరకు గుంతకల్లు రైల్వే డీఎస్పీ పర్యవేక్షణలో రైల్వే ఇన్‌స్పెక్టర్ హారూన్ బాషా ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం హిందూపురం రైల్వే స్టేషన్‌లో తనిఖీలు చేపట్టింది. మూడో ప్లాట్‌ఫాంపై అనుమానాస్పదంగా సంచరిస్తున్న నిందితుడిని గుర్తించిన పోలీసులు అతడిని అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో అతడు పారిపోయేందుకు యత్నించినప్పటికీ వెంటాడి పట్టుకున్నారు. అనంతరం మహజర్ దారుల సమక్షంలో విచారించగా ధర్మవరం–హిందూపురం మధ్య రాత్రి వేళల్లో రైళ్లలో ప్రయాణిస్తూ స్లీపర్ బోగీల్లో నిద్రపోతున్న ప్రయాణికుల వద్ద నుంచి ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లు చోరీ చేసినట్లు ఒప్పుకున్నాడు. దొంగిలించిన వస్తువులను తన ఇంట్లో దాచి ఉంచి బెంగళూరులో విక్రయించేందుకు వెళ్తుండగా పట్టుబడినట్లు వెల్లడించాడు. నిందితుడి వద్ద నుంచి ఎనిమిది ల్యాప్‌టాప్‌లు, నాలుగు మొబైల్ ఫోన్లు, మూడు చేతి గడియారాలు, ఇయర్ బడ్స్‌తో పాటు ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ రూ.6 లక్షలకు పైగా ఉంటుందని పోలీసులు తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసి గుంతకల్లు ప్రత్యేక న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా న్యాయస్థానం అతడికి రిమాండ్ విధించింది. రైళ్లలో జరుగుతున్న చోరీలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయని రైల్వే పోలీసులు తెలిపారు. ప్రయాణికులు నిద్రించే సమయంలో తమ విలువైన వస్తువులను భద్రంగా ఉంచుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా లేదా ఏదైనా అనుమానాస్పద ఘటన గమనించినా వెంటనే రైల్వే సహాయ కేంద్రం 139కు సమాచారం అందించాలని సూచించారు.

## తులసి రెడ్డితో మైదుకూరు కాంగ్రెస్ పార్టీ నాయకుల భేటీ





ప్రజాభూమి, వేంపల్లె

మైదుకూరు నియోజకవర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు షేక్ మొహమ్మద్ రఫీ, షేక్ మొహమ్మద్ అమాన్ గురువారం వేంపల్లిలో రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మైదుకూరు నియోజకవర్గం, కడప జిల్లాలోని రాజకీయ పరిస్థితులపై చర్చించారు. నియోజకవర్గంలో, జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి అనుకూల రాజకీయ వాతావరణం ఉందని, రైతులు, మైనారిటీ వర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి మంచి ఆదరణ ఉందని వారు తెలిపారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావాల్సిన చారిత్రక అవసరం ఉందని, అందుకు అంకితభావంతో, పట్టుదలతో పనిచేయాలని తులసి రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

### తులసి రెడ్డికి వివాహ ఆహ్వానం

అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తోపిరెడ్డి గోపాల్ రెడ్డి తన కుమారుని వివాహానికి హాజరై ఆశీర్వదించాలని గురువారం వేంపల్లిలో డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, మహమ్మద్ రఫీ, మహమ్మద్ అమాన్ పాల్గొన్నారు.

## ఎమర్జెన్సీ ప్రజాస్వామ్యానికి చీకటి అధ్యాయం

### - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్



ప్రజాభూమి, వేంపల్లె

ప్రజాస్వామ్య దేశంలో ఎమర్జెన్సీ ఒక చీకటి అధ్యాయమని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. ఎమర్జెన్సీ సమయంలో జైలుకు వెళ్లిన జనసంఘ్ నాయకుడు బొమ్మిరెడ్డి లక్ష్మిరెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ.. 1975 జూన్ 25న అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ దేశంలో ఎమర్జెన్సీ విధించారని అన్నారు. ఆ సమయంలో భావప్రకటన స్వేచ్ఛకు భంగం కలిగిందని, పౌరుల ప్రాథమిక హక్కులు కాలరాయబడ్డాయని పేర్కొన్నారు. ఎమర్జెన్సీ కాలంలో ప్రజాస్వామ్యవాదులు, రాజకీయ నాయకులు, పాత్రికేయులు పలువురు జైళ్లకు వెళ్లారని, ప్రసార మాధ్యమాలపై ఆంక్షలు విధించారని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు జూన్ 25న ఎమర్జెన్సీ వ్యతిరేక దినంగా పాటిస్తున్నామని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేసిన వారందరికీ జోహార్లు అర్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామచంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, విశ్వనాథ రెడ్డి, దశరథ్, కార్తీక్, నారాయణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామం సందర్శించిన ఏపీ శిల్పారామం ముఖ్య కార్యనిర్వహణాధికారి స్వామి నాయుడు



ప్రజాభూమి,పులివెందుల

పట్టణంలోని శిల్పారామంను శిల్పారామం విజయవాడ ముఖ్య కార్యనిర్వహణ అధికారి స్వామి నాయుడు శిల్పారామం పులివెందులను సందర్శించి ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా శిల్పారామంలోని లాన్లను చక్కటి స్థితిలో నిర్వహిస్తున్నందుకు అభినందించారు. ఈ సందర్భంగా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సుధాకర్ శిల్పారామం అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను ముఖ్య కార్యనిర్వహణ అధికారి దృష్టికి తీసుకువచ్చారు. విలేజ్ మ్యూజియంలోని బొమ్మలు మరమ్మతులు, పెయింటింగ్ పనులు, బోటింగ్ పాండ్ చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు, యాంఫీథియేటర్ పక్కన ఉన్న పాత టాయిలెట్ బ్లాక్‌ను రెండు అందమైన గదులుగా మార్చి ఫోటో షూట్ కోసం వచ్చే వారికి డ్రెస్సింగ్ రూములుగా వినియోగించడం వంటి అంశాలను వివరించారు. దీనికి సంబంధించి తక్షణ సహాయం కోసం అంచనాలు పంపించాలని ముఖ్య కార్యనిర్వహణ అధికారి సూచించారు. పనిచేయని లైట్లను మరమ్మతు చేయించి, రాత్రి సమయాల్లో సందర్శకులకు మెరుగైన వెలుతురు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి వారాంతంలో తప్పనిసరిగా సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించాలని, చైల్డ్ ప్లే ఏరియాలో ఏవైనా మరమ్మతులు అవసరమైతే అంచనాలు సిద్ధం చేయాలని సూచించారు. ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి. స్వామి నాయుడు మాట్లాడుతూ పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, చైర్‌పర్సన్ మంజుల రెడ్డి సహకారంతో శిల్పారామం పులివెందులలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి సందర్శకుల సంఖ్య పెంచేందుకు, శిల్పారామం సుస్థిర అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిల్పారామం కడప అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శివప్రసాద్ రెడ్డి, పాల్గొన్నారు.

## ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు - పోలియో రహిత భారతం మన లక్ష్యం

### పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేద్దాం డాక్టర్ శాంత కుమార్



ప్రజాభూమి,పులివెందుల

జూన్ 28 ఆదివారం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయ డానికి ప్రతి తల్లిదండ్రులు తమ ఐదేళ్ల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయిం చాలని బాకరాపురం పట్టణ ప్రాథమిక వైద్యులు డాక్టర్ శాంత కుమార్ పిలుపునిచ్చారు. పులివెం దుల పట్టణంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆరోగ్య శాఖ అధికారులు మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శాంత కుమార్ మాట్లాడుతూ పోలియో నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. జననం నుండి ఐదేళ్ల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ద్వారా భవిష్యత్ తరాలను పోలియో వ్యాధి నుంచి పూర్తిగా రక్షించవచ్చున్నారు. గ్రామాలు, పట్టణాల్లో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాలను ప్రజలు వినియోగించుకుని తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ర్యాలీలో క్లస్టర్ అధికారి సతీష్ కుమార్, ఏఎన్ఎం సూపర్వైజర్ కృష్ణవేణి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, ల్యాబ్ టెక్నీషియన్ నరేష్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆరోగ్య శాఖ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన జనసేన సమన్వయకర్త అతికారి క్రిష్ణ

### - శ్రీకృష్ణయ్య, శ్రీహరి కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన జనసేన నాయకుడు



ప్రజాభూమి, సిద్దవటం: సిద్దవటం మండలం మాధవరం-1 గ్రామానికి చెందిన శ్రీకృష్ణయ్య, శ్రీహరి కుటుంబాలు కడప సబ్ జైలు సమీపంలోని వికలాంగుల కాలనీలో నిర్వహించిన నూతన గృహప్రవేశ కార్యక్రమానికి రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి క్రిష్ణ హాజరయ్యారు. బండి సోదరుల ఆహ్వానం మేరకు విచ్చేసిన ఆయన నూతన గృహాల్లోకి ప్రవేశించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. వారు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో కలకాలం ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అతికారి క్రిష్ణ కుటుంబ సభ్యులకు బహుమతి అందజేసి వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు. కార్యక్రమానికి హాజరైన అతిథిని శ్రీకృష్ణయ్య, శ్రీహరిలు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ శ్రీలేఖ భర్త , జనసేన పార్టీ నాయకుడు దేరంగుల శ్రీకాంత్, రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం యువజన విభాగం కార్యదర్శి అవ్వారు రవిశంకర్, మండల టిడిపి తెలుగు యువత అధ్యక్షుడు పుత్తా సుధీర్ రాయల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాష(బాబీ), సీనియర్ నాయకుడు అతికారి చిన్న వెంకటయ్య, గంగయ్య, విజయ్ తదితర జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటింటికి ఓటరు ఎన్యుమరేషన్ ఫారాలు అందేలా కృషి చేయాలి

### - బీఎల్ఏలకు చమర్తి జగన్మోహన్ రాజు సూచన



ప్రజాభూమి, సిద్ధవటం: ఇంటింటికి ఓటరు ఎన్యుమరేషన్ ఫారాలు అందేలా బీఎల్ఏ లు కృషి చేయాలని రాజంపేట నియోజ కవర్గ టీడీపీ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు సూచించారు. సిద్ధవటం టీడీపీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన బీఎల్ఏల విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూలై 15లోపు ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తి చేసి అధికారులకు అందించాలని తెలిపారు. గ్రామస్థాయిలో ప్రతి ఓటరును గుర్తించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, ఓటరు జాబితాలో అనర్హుల పేర్లు ఉంటే గుర్తించి తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో జరిగిన ఓటరు జాబితా తప్పిదాలను సరిచేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తోందని, తప్పుడు ప్రచారాలను ప్రజలకు వివరించి తిప్పికొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అబ్జర్వర్ చిట్టిబాబు, మండల అధ్యక్షుడు రాజశేఖర్, సింగిల్ విండో అధ్యక్షుడు దశరథ నాయుడు, నాయకులు, బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శీతల గంగమ్మ తల్లి 32వ వార్షికోత్సవం

### - అమ్మవారిని దర్శించుకున్న జనసేన పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలోని పార్వతీపురం గ్రామంలో వెలసిన శ్రీ శీతల గంగమ్మ తల్లి అమ్మవారి 32వ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున అమ్మవారికి జలాభిషేకం, అగ్ని హోమం, చండీ హోమం తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి కృష్ణ హాజరయ్యారు. ఆలయ సంప్రదాయాల ప్రకారం ఆయనకు ఘన స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతికారి కృష్ణ మాట్లాడుతూ శ్రీ శీతల గంగమ్మ తల్లి సత్యమైన తల్లిగా భక్తుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటుందని, అమ్మవారిని విశ్వసించిన ప్రతి ఒక్కరి ప్రయత్నాలకు ఆమె ఆశీస్సులు ఉంటాయని,అమ్మవారి అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వానికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. సకాలంలో వర్షాలు కురిసి రైతులు పంటలతో సుభిక్షంగా ఉండాలని, రైతు కుటుంబాల్లో ఆనందం, ఆర్థిక అభివృద్ధి నెలకొనాలని అమ్మవారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శ్రీలేఖ భర్త, జనసేన నాయకుడు దేరంగుల శ్రీకాంత్, టీడీపీ సీనియర్ నేత, పార్లమెంట్ మాజీ ఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య, ఏఎంసీ డైరెక్టర్ మహబూబ్ బాషా, జనసేన నాయకులు అతికారి చిన్న వెంకటయ్య, విజయ్, పసుపులేటి గంగయ్య తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.



## సర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

### - మండల తెలుగు యువత అధ్యక్షుడు: పుత్తా సుధీర్



ప్రజాభూమి, సిద్ధవటం: ఓటర్ల వెరిఫికేషన్ కార్యక్రమంలో ప్రజలంతా చురుకుగా పాల్గొని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని టీడీపీ తెలుగు యువత మండల అధ్యక్షుడు పుత్తా సుధీర్ రాయల్ పిలుపునిచ్చారు. గురువారం సిద్ధవటం మండలం భాకరాపేటలో ఆయన మాట్లాడుతూ, ప్రతి కుటుంబ సభ్యుడు తమ పేరు ఓటర్ల జాబితాలో ఉందో లేదో పరిశీలించుకుని, వివరాల్లో తప్పులు ఉంటే వెంటనే సరిచేసుకోవాలని సూచించారు. జూలై 14 వరకు కొనసాగనున్న ఈ ప్రక్రియను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దొంగ ఓట్లు, ఒకే వ్యక్తి పేరుతో పలు ప్రాంతాల్లో నమోదైన ఓట్లను గుర్తించి తొలగించేందుకు అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి వివరాలను ఆధారాలతో తొలగించాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటర్ల జాబితాలో పేరు నమోదు చేసుకోవడం ప్రజాస్వామ్య బలోపేతానికి అవసరమని తెలిపారు. యువత కొత్త ఓటర్లుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని కోరారు.

## వికలాంగుల ఇళ్ల వద్దకే రేషన్ పంపిణీ చేయాలి

### - టిడిపి ఇంచార్జ్ చమ్మర్థి జగన్మోహన్ రాజు



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని రేషన్ డీలర్ల వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించి, వికలాంగులు, దివ్యాంగుల ఇళ్ల వద్దకే రేషన్ పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని రాజంపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ చమ్మర్థి జగన్మోహన్ రాజు కోరారు. గురువారం సిద్ధవటం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విజయ్‌ను కలిసి ఈ విషయంపై వినతిపత్రం అందించారు. కొంతమంది రేషన్ డీలర్లు సమయపాలన పాటించడం లేదని, దివ్యాంగులకు ఇంటి వద్ద రేషన్ అందించడం లేదని ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న డీలర్లపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను కోరారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నియమితులైన కొంతమంది డీలర్లపై వచ్చిన ఫిర్యాదులను కూడా పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు, మాజీ ఎంపీపీ నరసింహారెడ్డి, టీడీపీ నేతలు రమణారెడ్డి, శేఖర్ రెడ్డి, పిచ్చిరెడ్డి, యువనేత తుర్ర ప్రతాప్ నాయుడు, మల్లు విజయ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మొహర్రం వేడుకలను శాంతియుతంగా నిర్వహించాలి

### - సీఐ టి. నరసింహులు



ప్రజాభూమి, వేంపల్లె

మొహర్రం పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసు కోకుండా శాంతియుత వాతావరణంలో వేడుకలను నిర్వహించాలని సీఐ టి. నరసిం హులు సూచించారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో మత పెద్దలు, పండుగ నిర్వాహకులు, వివిధ శాఖల అధికారులతో సీఐ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఐ నరసింహులు మాట్లాడుతూ మొహర్రం వేడుకల నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలు పాటించాలని, ఊరేగింపులు, ఇతర కార్యక్రమాలు ప్రశాంతంగా జరిగేలా నిర్వాహకులు సహకరించాలని కోరారు. ప్రజలందరూ పరస్పర సహకారంతో సామరస్య వాతావరణంలో మొహర్రం పండుగను జరుపుకోవాలని తెలిపారు. పండుగ సందర్భంగా భద్రతా ఏర్పాట్లపై పోలీసు సిబ్బందికి తగిన సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో పోలీసు సిబ్బంది, మత పెద్దలు, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీస్ లో ఆధార్ సేవలు పునః ప్రారంభం



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని పాత ఎమ్మెల్యే కార్యాలయం సమీపంలో ఉన్న పాత పోస్ట్ ఆఫీస్ లో ఆధార్ సేవలు పున ప్రారంభమైయ్యాయని పోస్ట్మాస్టర్ మహమ్మద్ హనీఫ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ గతంలో సాంకేతిక లోపం వలన ఆధార్ సేవలు నిలిచిపోయాయి అన్నారు. ఆధార్ సేవలు పులివెందుల ప్రజలకు అందుబాటులోకి రావడం జరిగిందన్నారు. పేరు మార్పు, ఫోన్ నెంబర్ మార్పు, ఇంటి పేరు మార్పు, ఇలాంటివన్నీ పూర్తి ఆధారాలతో చేస్తే వెంబడే మార్చడం జరుగుతుందన్నారు. వేలిముద్రలు పడని వారు కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ ప్రక్రియ ప్రతి రోజు పోస్ట్ ఆఫీస్ లో కొనసాగుతూనే ఉంటుందన్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆధార్ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. పులివెందుల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియో గం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## సంపద సృష్టిస్తానంటూ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి సర్వనాశనం చేసింది చంద్రబాబు నాయుడే

### అమరావతి అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేసింది చంద్రబాబు నాయుడే -మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి డిమాండ్

ప్రజాభూమి,పులివెందుల

సంపద సృష్టిస్తానంటూ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి సర్వనాశనం చేసింది చంద్రబాబు నాయు డే అని, ఎన్టీఆర్, వైయస్సార్, జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులను చంద్రబాబు నాయుడు అవహేళన చేస్తున్నారని, రాయలసీమను రతనాలసీమగా మార్చింది వైయస్సారే అని, పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి చూపించాలని, అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేసింది చంద్రబాబు నాయుడే అని, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం పులివెందుల పట్టణంలోని వైయస్ జగన్మోహన్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు రాష్ట్ర విభజనకు కారకుడయ్యారన్నారు. చంద్రబాబు నాయుడు హయాములో అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించాడన్నారు. అబద్ధపు హామీలతో ప్రజలను భ్రమల్లో ముంచడం చంద్రబాబు నాయుడు మానుకోవాలన్నారు. వైయస్సార్సీపీ హయాంలోనే జొన్నగిరి గోల్డ్ మైన్2023 లోనే ప్రొడక్షన్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆ రోజుల్లోనే పైలెట్ ప్రాజెక్టు కూడా విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యుండి బహిరంగ సభలో కులాల ప్రస్తావన చేయడం సిగ్గుచేటు అన్నారు. రాయలసీమ ప్రజల గొంతు కోస్తూ మా బతుకులు ఉద్ధరిస్తున్నట్టు బిల్డప్‌లు ఇవ్వడం సరికాదన్నారు. రాయలసీమ ప్రజలకు చంద్రబాబు బంగారు తొడుగులు వేస్తానని భ్రమల్లో ముంచడం మానుకుని, పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి పొలాలకు నీళ్లిచ్చి చూపించాలని ఆయన డిమాండ్ చేశారు. పక్కనే రాయచోటిలో ఉన్న హట్టి గోల్డ్ మైన్ ద్వారా ఎన్నో ఏళ్లుగా మైనింగ్ జరుగుతున్నా ఇప్పటి వరకు అక్కడి పరిస్థితుల్లో ఏం మార్పొచ్చిం దని తెలపాలన్నారు. నేరస్తుడు, సీఐ ఒకే కులమైతే చంపేయొచ్చని రాజ్యాంగంలో రాసి ఉందా? అని ప్రశ్నించారు. కూటమి ఎమ్మెల్యేల్లో 130 మందిపై 30కిపైగా కేసులున్నాయని, వారిని ఎన్‌కౌంటర్ చేశారా? అని నిలదీశారు. కూటమి ప్రభుత్వం అధికారం వచ్చాకరెండేళ్లలో వ్యవస్థలన్నీ సర్వనా శనం అయిపోయాయన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లలోనే రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అధోగతి పాలు చేసింది అన్నారు. చెప్పుకోవడానికి ఒక్క అభివృద్ధి కార్యక్రమం, సంక్షేమ పథకం లేదు లేదన్నారు. తాను ఏం చెప్పినా ప్రజలు నమ్ముతారనే భ్రమల్లో చంద్రబాబు బతుకుతున్నాడు ఆయన ఎద్దేవా చేశారు. కానీ రాష్ట్ర ప్రజలు చంద్రబాబు వేషాలను ఎప్పుడో గుర్తించారు. తగిన సమయంలో ఆయనకి, ఆయన కూటమికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు ఆయన అన్నారు. వ్యవసాయం, సాగునీటి రంగం,



పారిశ్రామిక అభివృద్ధి, సంక్షేమం.. ఇలా ఏ రంగం చూసినా చంద్రబాబు పాలనలో పడకేసిన పరిస్థితి కనిపిస్తోంది అన్నారు. చంద్రబాబు హయాంలో మొదలుపెట్టి పూర్తి చేసిన ప్రాజెక్టు ఒక్కటీ కూడా లేదని, ఆఖరుకి రాయలసీమకి ప్రాణాధారం లాంటి లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టును రేవంత్‌రెడ్డితో లాలూచీ పడి పక్కన పెట్టేసాడన్నారు. జొన్నగిరిలో ఎంత బంగారం వస్తుందో, ఎన్నేళ్లు పడతుందో, దానికి ఎంత ఖర్చవుతుందో తెలియదు అన్నారు. ఆ విషయాలను ప్రజలకు చెప్పకుండానే దాన్ని చూపించి రాయలసీమ ప్రజలకు భ్రమలు కల్పించే కార్యక్రమం చంద్రబాబు నాయుడు మొదలుపెట్టాడు అన్నారు. వాస్తవాలను రాష్ట్ర ప్రజలకు చెప్పకుండా ఏదో చేయబోతున్నట్టు ప్రజలకు అసత్యాలు చెప్పడంతో పాటు వైకాపా పార్టీ మీద బురదజల్లే కార్యక్రమమే ఇదంతా అన్నారు. ప్రజల సొమ్ముతో సభలు ఏర్పాటు చేసుకుని తిరుమల నెయ్యి కల్తీ పేరుతో దేవుడ్ని రాజకీయాల్లోకి లాగింది కూడా చంద్రబాబు నాయుడు అన్నారు. వైకాపా పార్టీ నాయకులను తిట్టడం కూటమి నాయకులు పనిగా పెట్టుకున్నారన్నారు. సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసినా, వైయస్సార్సీపీకి సంబంధం లేదని సిట్ తేల్చినా అదేపనిగా బురదజల్లడమే పనిగా చంద్రబాబు నాయుడు పెట్టుకున్నాడు అన్నారు. కల్తీ నెయ్యి ముసుగులో దేవుడి సొమ్మును హెరిటేజ్ కి దోచిపెట్టే కార్యక్రమానికి తెరలేపి అడ్డంగా దొరికిపోయి కొన్నాళ్లు సైలెంట్ గా ఉన్న వ్యక్తి చంద్రబాబు నాయుడు అన్నారు. ఇప్పుడు గాదె సాయి కృష్ణ లాకప్ డెత్ కేసులో ప్రభుత్వం దొరికిపోవడంతో కల్తీ నెయ్యి అంశాన్ని మళ్లీ తెరపైకి తేవడం జరిగింద న్నారు. చంద్రబాబు వ్యవసాయరంగాన్ని పూర్తిగా నాశనం చేశాడు అన్నారు. ధరలు లేక మామిడి రైతులు అల్లాడి పోతుంటే పట్టించుకోవడం లేదు. చంద్రబాబు దుర్మార్గ పాలన కారణంగా అన్నారు. మామిడి ధరలు లేక మామిడి తోటలను కొట్టేసు కుంటున్నారు ఆయన అన్నారు. కేసులను లెక్క చేయకుండా వైయస్సార్సీపీ పోరాడుతోంది కాబట్టే ప్రజలకు ఇప్పటికీ న్యాయం జరుగుతోంది అన్నారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువైందన్నారు.

# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

శుక్రవారం 26 జూన్ 2026


## గరుడ ధ్వజారోహణంతో ఆధ్యాత్మిక వైభవానికి శ్రీకారం

- అప్పలాయగుంటలో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు ఘనారంభం
- గోవింద నామస్మరణల మధ్య ధ్వజారోహణం -- ముక్కోటి దేవతలకు ఆహ్వానం

ప్రజా భూమి ప్రతినిధి వదమాలపేట

అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం ధ్వజారోహణ మహోత్సవంతో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. వేదఘోషలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవింద నామస్మరణల మధ్య కర్కాటక లగ్నంలో ఉదయం 08.30 నుండి 09.00 గం.ల వరకు వైఖానసాగమోక్తంగా ధ్వజారోహణ ఘట్టం శాస్త్రోక్తంగా నిర్వహించారు.

స్వామివారి సాక్షిగా గరుడ ధ్వజ ప్రతిష్ఠ

శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి సన్నిధిలో గరుత్మంతుని రూపాన్ని నూతన వస్త్రంపై లిఖించి ప్రత్యేక పూజలు నిర్వహించి ధ్వజస్తంభంపై ప్రతిష్ఠించారు. ఈ ధ్వజారోహణం ద్వారా 18 గణాలు, ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తారని ఆగమశాస్త్రాలు పేర్కొంటున్నాయి. గరుడధ్వజారోహణాన్ని దర్శించిన భక్తులకు విశేష పుణ్యఫలాలు లభిస్తాయని పురాణాలు వివరిస్తున్నాయి.

తిరుచ్చి ఉత్సవం -- ఉత్సవాలకు ముందస్తు పర్యవేక్షణ

అంతకుముందు సుప్రభాతం, విశ్వరూప దర్శనం,





తోమాల సేవ, కొలువు, అర్చన తదితర నిత్యకైంకర్యాలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తిరుచ్చి ఉత్సవం, భేరితాడనం, భేరిపూజ, నవసంధి, మాడవీధి ఉత్సవం, ఆస్థానం ఘనంగా నిర్వహించారు.

భక్తులను కరుణాకటాక్షాలతో అనుగ్రహిస్తున్న ప్రసన్న వేంకటేశ్వరుడు

ఈ ఆలయంలో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారు శంఖు, చక్రాలను ధరించి కటిహస్తం, అభయహస్త ముద్రలతో భక్తులను అనుగ్రహిస్తున్నారు. ఆలయ ప్రాంగణంలో శ్రీ పద్మావతి అమ్మవారు, శ్రీ గోదాలక్ష్మీ అమ్మవారు, గరుత్మంతుడు, శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామివారి సన్నిధులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి.

భక్తుల సౌకర్యార్థం టిటిడి విస్తృత ఏర్పాట్లు

బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు టిటిడి విస్తృత ఏర్పాట్లు చేసింది. తొమ్మిది రోజుల పాటు అన్నప్రసాద వితరణ, చలువ పందిళ్లు, తాగునీరు, మజ్జిగ, వైద్యసేవలు, పుష్పాలంకరణలు, విద్యుద్దీపాలంకరణలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా ధార్మిక ప్రవచనాలు, భక్తి సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

వేడుకగా స్నపన తిరుమంజనం

ధ్వజారోహణం అనంతరం స్వామి, అమ్మవార్లకు పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీరు, పసుపు, చందనంతో స్నపన తిరుమంజనం ఉదయం 10.15 నుండి 11.30 గం.ల వరకు నిర్వహించారు.

రాత్రి పెద్దశేష వాహనసేవ

సాయంత్రం 5.30 నుండి 6.30 గంటల వరకు ఊంజల్‌సేవ, రాత్రి 7.00 నుండి 8.00 గంటల



వరకు బ్రహ్మోత్సవాల్లో తొలి వాహనసేవ అయిన పెద్దశేష వాహనసేవ వైభవంగా జరగనుంది.

పుష్ప, విద్యుద్దీపాలంకరణలతో ఆధ్యాత్మిక శోభ

బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణం సుందరమైన పుష్పాలంకరణలు, విద్యుద్దీపాలతో కళకళలాడుతోంది. ఈ దివ్యోత్సవాల్లో అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలను పొందాలని టిటిడి భక్తులను కోరింది. ఈ కార్యక్రమంలో టిటిడి సీవీఎస్వో కె.వి. మురళీకృష్ణ, డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఎస్.ఈ. నరసింహామూర్తి, ఏఈవో దేవరాజులు, సూపరింటెండ్ శ్రీవాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ వేణుగోపాల్, ఇతర అధికారులు, అర్చకులు, శ్రీవారి సేవకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## తిరుచానూరు ఎస్ఐ సుమతికి వీఆర్ బదిలీ



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్


తిరుచానూరు పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ సుమతిపై ఫిర్యాదుదారులతో దురుసుగా ప్రవర్తించారనే ఆరోపణలు రావడంతో జిల్లా పోలీసు శాఖ చర్యలు చేపట్టింది. రెండు రోజుల క్రితం జరిగిన ఘటనపై ఉన్నతాధికారులు విచారణ నిర్వహించినట్లు సమాచారం. విచారణ అనంతరం ఎస్ఐ సుమతిని వెంటనే రిలీవ్ చేస్తూ తిరుచానూరు సీఐ సునీల్ కుమార్ చర్యలు తీసుకున్నారు. అనంతరం ఆమెను వీఆర్‌కు బదిలీ చేస్తూ తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఉత్తర్వులు జారీ చేశారు

## ఘనంగా తిరుపతి రూరల్ ఎంపీపీ మాధవరెడ్డి కుమార్తె నిశ్చితార్థ వేడుక--హాజరైన చెవిరెడ్డి కుటుంబ సభ్యులు

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి రూరల్



తిరుపతి రూరల్ మండలం ఎంపీపీ విడుదల మాధవరెడ్డి కుమార్తె శ్రీలేఖ వివాహ నిశ్చితార్థ వేడుక ఘనంగా జరిగింది. తణపల్లి రోడ్డులోని



అశోకా ప్యాలెస్ లో పీలేరుకు చెందిన హర్షవర్ధన్ రెడ్డితో జరిగిన నిశ్చితార్థంకు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఆయన సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ, చంద్రగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలు హాజరయ్యారు. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## పగలే వెన్నెల పంచాయతీ నిర్వాకం

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.



సత్యవేడు పట్టణంలో పంచాయతీ నిర్వాకం పూర్తిగా నిర్వీర్యం అయింది. పలు వీధులలో విద్యుత్ దీపాలు నిరంతరాయంగా మండుతూనే ఉంది. ఈ నిర్వాకంతో వేలకు వేలు ప్రభుత్వ ధనం, విలువైన విద్యుత్ వృధా పాలవుతుంది. అధికారుల నిర్లక్ష్య వైఖరి పంచాయతీ నిధులకు గండి కొడుతుంది. ప్రతినెల ప్రజాధనం లక్షల్లో సత్య వేడు పట్టణంలో వసూల్ అవుతున్న దాని నిర్వాకంలో సత్యవేడు మేజర్ పంచాయతీ ప్రజలకు అవసరమైన సేవలు అందించడంలో సత్ఫలితాలు రాలేకపోతున్నాయని పలువురు స్థానికులు వాపోతున్నారు. ప్రస్తుతం సత్యవేడు హరిజనవాడలో విద్యుత్ దీపాలు గత నాలుగు రోజులుగా నిరంతరాయంగా పెరుగుతూనే ఉంది. ప్రశ్నించిన వారిపై పంచాయతీ అధికారులు పలు రకాలుగా కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారు. ఉన్నత అధికారులు స్పందించి వీటిపై చర్య చేపట్టాలని పంచాయతీ పనితీరును గాడిలో పెట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## సత్యవేడులో జూలై 1న ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన




ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

సత్యవేడు మండలం చెరివి మలుపు వద్ద నడుస్తున్న హీరో మోటారు పరిశ్రమలో రెండవ దశ విస్తరణ పనులకు భూమి పూజ చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జూలై 1వ తేదీన ఇక్కడకు రానున్నట్లు సమాచారం.హీరో పరిశ్రమలో దాదాపు 600 కోట్ల రూపాయల పెట్టుబడితో విడి పరికరాలు తయారు చేసే విస్తరణ పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు భూమి పూజ చేయనున్నారు.ఈ నేపథ్యంలోనే బుధవారం సులూరుపేట ఆర్డీవో దేవేందర్ రెడ్డి హీరో కంపెనీ వద్దకు చేరుకొని ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించి వెళ్లారు.దీంతోపాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జూలై 1వ తేదీ ఉదయం రాళ్ల కుప్పం పరిసర ప్రాంతాల్లో లబ్ధిదారులకు సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ చేస్తారని తెలిసింది.అయితే దీనిపై అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది.

## ఉపాధి హామీ పథకంతో చర్చి కాంపౌండ్ కాలువకు జంగిల్ క్లియరెన్స్ -- ప్రజలకు ఊరట

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు



తిరుపతి జిల్లా వాకాడు మండలం చర్చి కాంపౌండ్ లోని టీడీపీ నాయకుడు వేము దినకర్ బాబు మరియు టీడీపీ యువనాయకుడు బల్లి హర్ష నంద దయాళ్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం ద్వారా చర్చి కాంపౌండ్ పరిధిలోని డ్రైనేజి కాలువకు జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టారు.హరిజనవాడ నుండి చర్చి కాంపౌండ్ మీదుగా వెళ్లే డ్రైన్ కాలువ పరిసర ప్రాంతాల్లో పెరిగిన పొదలు, ముళ్ల చెట్లు, చెత్తాచెదారాన్ని తొలగిస్తూ కాలువను శుభ్రపరిచారు.కాలువలో జంగిల్ పెరగడం వల్ల మురుగు నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి, స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన టీడీపీ నాయకులు ఉపాధి హామీ పథకం కూలీలతో కలిసి శుభ్రపరిచే కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని కేవైసీ ప్రెసిడెంట్ వేము దినకర్ బాబు స్వయంగా పర్యవేక్షిస్తూ పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకున్నారు. కాలువ శుభ్రపరిచే పనులతో మురుగు నీటి ప్రవాహం సక్రమంగా సాగి, పరిసర ప్రాంత ప్రజలకు ఉపశమనం కలుగుతుందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.స్థానికులు మాట్లాడుతూ, ఇలాంటి ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండి స్పందిస్తున్న నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ.11 లక్షల విరాళం



ప్రజా భూమి ప్రతినిధి తిరుమల

శ్రీవారి భక్తులకు నిత్యం ఉచితంగా అన్నప్రసాద సేవలను అందిస్తున్న టీటీడీ ఆధ్వర్యంలోని ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు గురువారం రూ.11 లక్షల విరాళం అందింది. బెంగుళూరుకు చెందిన హైషాని ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ విరాళాన్ని అందించింది. ఈ మేరకు విరాళం డీడీని తిరుమల శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో సిహెచ్. వెంకయ్య చౌదరికి సంస్థ ప్రతినిధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే శ్రీ కందికుంట వెంకటప్రసాద్, సంస్థ ప్రతినిధి శ్రీ రాఘవేంద్ర, దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లాలో చెరువులు పరిరక్షణ పక్కాగా జరగాలి...!

### రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గరాదు - ముందు జిల్లా కేంద్రంలోని ఆక్రమణలు తొలగించాలి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ఆదేశాలను పక్కాగా అమలు చేయాలి. గౌరవ అత్యున్నత న్యాయస్థానం ఉత్తర్వులను అధికారులు అమలు చేయాలి. ప్రజలను మభ్యపెట్టేలా అధికారులు ప్రవర్తించరాదు నీటి వనరులను రక్షించాలని కారణం కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లాలో చెరువుల పరిరక్షణ పక్కాగా జరగాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు, ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ కోలా కిరణ్ కుమార్, ఓబీసీ జిల్లా వైస్ చైర్మన్ బంకురు ప్రకాష్, ఏవో గంట మోహన్ రావు తదితరులు మాట్లాడుతూ గత మంగళవారం జిల్లా కలెక్టరేట్లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు చెరువులు, కుంటలు ఆక్రమణలపై ఉక్కు పాదం మోపాలని, ఎంతటి వారినైనా వదలొద్దని, కఠినంగా వ్యవహరించాలని, ఏ పార్టీ వారైనా సరే ఎంతటి రాజకీయ రికమండేషన్ లో ఉన్నా సరే వదిలిపెట్టే ప్రసక్తి లేదని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. పార్టీలకతీతంగా నిష్పక్షపాతంగా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం చెరువుల రక్షణకు అధికారులు కట్టుబడి ఉండాలని దిశా నిర్దేశం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్ర మంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో చెరువులన్నీ పక్కాగా రక్షింపబడాలన్నారు. ముఖ్యంగా జిల్లా కేంద్రంలో కోట్లాది రూపాయలు విలువ చేసే చెరువుల్లో పక్కాభవనాలు నిర్మాణాలు జరిగాయని, వాటి తొలగింపులు అధికారులు మీనమేషాలు లెక్కించడం సరికాదన్నారు. ఇటీవల దేవుడి బంధ వ్యవహారంలో జరిగిన ప్రజలను మభ్యపెట్టే పనులు చెరువులు విషయంలో మళ్ళీ జరగరాదన్నారు. బిళ్ళ బంధ, దేవుడి బంధ, కామయ్య బంధం, పాత్రుని గారి కోనేరు, నెల్లిచెరువు, లక్ష్మనాయుడు చెరువు, లంకెల చెరువు, కోదు వాని బంధం, కొత్తవలస చెరువు ఇలా పార్వతీపురం జిల్లా కేంద్రంలోని చెరువులన్నీ దాదాపు ఆక్రమణలకు గురయ్యాయి అన్నారు. రాజకీయ పలుకుబడి ఉన్న పెద్దలే పెద్దపెద్ద భవనాలు నిర్మించారన్నారు. అధికారులు రాజకీయ పలుకుబడికి లొంగకుండా రాష్ట్ర మంత్రి ఆదేశాలను, సుప్రీంకోర్ట్ ఉత్తర్వులను గౌరవించాలన్నారు. పార్వతీపురంలో ఇటీవల జరిగిన పరిణామాలు చూస్తే అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గినట్లు కనిపిస్తోందన్నారు. ఇటువంటి ఒత్తిళ్లకు లొంగకుండా ముందు జిల్లా కేంద్రంలోని చెరువుల్లో ఆక్రమణలు తొలగించాలని డిమాండ్ చేశారు. భావితరాలకు బతుకు నిచ్చే నీటి వనరుల విధ్వంసాన్ని అరికట్టాలన్నారు. గత కొంతకాలంగా చెరువులు, గెడ్డలు ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తాము అధికారుల దృష్టికి తీసుకు వెళుతున్నామన్నారు. అయినా చర్యలు శూన్యం అన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి జిల్లా కేంద్రం పార్వతీపురంతో పాటు, అన్ని చెరువులను కబ్జాదారుల కబంధాల నుండి రక్షించాలని కోరారు. నీటి వనరుల ఆక్రమణల వలన ఇప్పటికే పెద్ద పెద్ద నగరాలతో పాటు చిన్న చిన్న పట్టణాలు కూడా తాగునీటికి ఇబ్బందులు పడుతున్నాయన్నారు. చెరువులు కనుమరుగు కావడం వల్ల ఉష్ణోగ్రతలు పెరిగాయన్నారు. వర్షాలు సకాలంలో కురవడం లేదన్నారు. ప్రకృతిని కాపాడితే అది మనల్ని కాపాడుతుందన్నారు. కాబట్టి జిల్లా అధికారులు చెరువుల పరిరక్షణ పక్కాగా చేపట్టాలని కోరారు.

## ఆరురూలో ఓటరు జాబితా ప్రక్షాళనకు మహాయజ్ఞం సార్ కార్యక్రమం జోరుగా!

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.





సార్ కార్యక్రమ విజయానికి గ్రామ పార్టీ అధ్యక్షులు నెల్లమల్లి ముత్తు రాజా కీలక సహకారం ఇంటింటికీ చేరిన బీఎల్‌వోలు, బీఎల్‌ఏలు అర్హుల నమోదు కోసం ముమ్మర కసరత్తు ప్రజాస్వామ్య బలోపేతానికి ఆరురూలో ప్రత్యేక కార్యాచరణ ఓటరు సవరణ ప్రక్రియ వేగవంతం ఓటు హక్కే ప్రజాస్వామ్యానికి బలం గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు వెల్ఫేర్ అసిస్టెంట్ వెంకయ్య, మహిళా పోలీస్ ప్రవళిక ఆధ్వర్యంలో సార్ కార్యక్రమం విజయవంతం ఆరురూలో ఓటర్ల నమోదు, సవరణలకు విశేష స్పందన క్షేత్రస్థాయిలో ముమ్మర పరిశీలన సార్ కార్యక్రమంలో క్షేత్రస్థాయిలో బీఎల్‌వోలు, బీఎల్‌ఏల ముమ్మర కసరత్తు ఆరురూ గ్రామ పంచాయతీలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం జోరుగా సాగుతోంది. ప్రజాస్వామ్యానికి వెన్నెముకగా నిలిచే ఓటరు జాబితాను తప్పులులేని విధంగా రూపొందించేందుకు బీఎల్‌వోలు, బీఎల్‌ఏలు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే దిశగా కృషి చేస్తున్నారు.కొత్త ఓటర్ల నమోదు, పేర్ల సవరణ, చిరునామా మార్పులు, అనర్హుల తొలగింపు వంటి ప్రక్రియలను వేగవంతం చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. గ్రామ ప్రజలు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వివరాలను నమోదు చేసుకోవడం కార్యక్రమానికి మరింత ఊతమిస్తోంది. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ వెంకయ్య, మహిళా పోలీస్ ప్రవళిక, గ్రామ పార్టీ అధ్యక్షులు నెల్లమల్లి ముత్తు రాజా, బూత్ కన్వీనర్లు సుబ్బు తదితరులు పాల్గొని ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రతి ఓటరు పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఆరురూలో నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక కార్యాచరణ ఓటరు జాబితా ప్రక్షాళనకు కొత్త ఊపునిస్తుండగా, అర్హులైన ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో స్థానం పొందేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. గ్రామస్థుల సహకారంతో సార్ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకు ఆదర్శంగా నిలుస్తోంది.

## రైతులకు ఎరువుల కొరత ప్రభుత్వం తీర్చాలి


ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి.




ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ రామానాయుడు డిమాండ్. శ్రీకాళహస్తి తిరుపతి జిల్లాలో ఉన్నటువంటి రైతులు పెట్టుకున్నటువంటి పంటలకు ప్రభుత్వం తక్షణమే ఎరువులు అందజేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ రామానాయుడు జిల్లా ఉపాధ్యక్షులు జనమాల గురవయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మించల శివకుమార్ డిమాండ్ చేశారు నాయకులు మాట్లాడుతూ జిల్లాలో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక నానా ఇబ్బందులకు గురవుతున్నారని అప్పుచేసి పంట పెట్టుకున్న సమయానికి లేక ఎరువులు లేక ఎకరాకు 30 బస్తాలు పండించే ధాన్యం ఎరువుల కొరతతో 15 కూడా పండించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు జిల్లాలో ఉన్న ఎరువుల వ్యాపారస్తులు వారికి వచ్చిన విధంగా ఎరువులు వ్యాపారస్తులు రైతులకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు పట్టించుకోవలసిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని కొనియాడారు వ్యాపారస్తుల ప్రతి షాప్ మీద ధరలు పట్టిక ను ఏర్పాటు చేయాలన్నారు రైతుల సమస్యలపై ఈ నెల 30వ తేదీ చలో విజయవాడ కార్యక్రమానికి రైతులందరూ హాజరుకావాలని పిలుపునివ్వడం జరిగింది.

## వైకుంఠం క్యూ కాంప్లెక్స్-2లో ఆధునీకరించిన డిస్పెన్సరీ ప్రారంభం

ప్రజాభూమి ప్రతినిధి తిరుమల




శ్రీవారి దర్శనానికి విచ్చేసే భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్-2లో ఆధునీకరించిన డిస్పెన్సరీని గురువారం ప్రారంభించింది. భక్తులకు అత్యవసర వైద్య సేవలు మరింత సమర్థవంతంగా అందించేందుకు డిస్పెన్సరీలో ఈసీజీ, ఆక్సిజన్



సదుపాయం, ఆధునిక వైద్య పరికరాలు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేశారు. నలుగురు వైద్యులు, 16 మంది పారామెడికల్ సిబ్బంది సేవలందించనుండగా, 24 గంటల అంబులెన్స్ సౌకర్యం కూడా అందుబాటులో ఉంటుంది.ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, సీఎంఓ డాక్టర్ కుసుమ కుమారి, ఎస్ఎంఓ డాక్టర్ సుహర్ లత, అశ్విని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.వి. సుబ్బారెడ్డి, డాక్టర్ పద్మజ, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ఏఈవో మణి, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎరువుల అంగళ్ల దోపిడీని అరికట్టండి




ప్రజా భూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

యూరియా యాప్ రద్దు చేసి.. ఎరువుల అంగళ్ళ దోపిడీని అరికట్టాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి హేమలత డిమాండ్ చేశారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో బుధవారం రైతు సంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. హేమలత మాట్లాడుతూ శ్రీకాళహస్తిలోని ఓ ఎరువుల దుకాణంలో రూ.350 అదనంగా యూరియా పై వసూలు చేయడమే కాక రైతుకు అవసరం లేనివి అధిక ధరకు అంటగట్టారని వాపోయారు. అసలే పెట్టుబడి భారం పెరిగిపోయి, గిట్టుబాటు ధర లేక ఇబ్బంది పడుతున్న రైతులకు ఇది శరాఘాతమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎరవుల యాప్ వల్ల అక్షరాస్యత లేని రైతులు, ఒంటరి మహిళలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే యాప్ ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రీ సర్వే పేరుతో పేద రైతుల భూములన్నీ భూస్వాముల పాసు పుస్తకాల్లోకి ఎక్కిపోతున్నాయని మండిపడ్డారు. ఏ ప్రభుత్వం వచ్చినా పేదవాడు మరింత పేదోడు అవ్వడం తప్పా ఒరిగిందేమీ లేదని విమర్శించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అంగేరి పుల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కే రంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రమణయ్య, మండల అధ్యక్షులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం.. రూ.45 లక్షల విలువైన బంగారు ఆభరణాల అప్పగింత

- రూ.45 లక్షల విలువైన 300 గ్రాముల బంగారు ఆభరణాలు ఉన్న బ్యాగ్‌ను యజమానికి అప్పగించిన హోటల్ క్యాషియర్.
- డయల్-112 సమాచారంతో వెంటనే స్పందించి బ్యాగ్‌ను గుర్తించిన పోలీసులు.
- నిజాయితీకి నిదర్శనంగా నిలిచిన క్యాషియర్ శశిని సన్మానించిన జిల్లా ఎస్పీ.
- సమాజానికి ఆదర్శంగా నిలిచే విలువలను కొనియాడిన జిల్లా పోలీస్ శాఖ.

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తిరుమలలో కుటుంబ వివాహ కార్యక్రమం ముగించుకుని బెంగళూరుకు తిరుగు ప్రయాణం అవుతున్న ఓ కుటుంబం మార్గమధ్యలో అలిపిరి సమీపంలోని గరుడాద్రి హోటల్‌లో భోజనం చేసిన అనంతరం, సుమారు రూ.45 లక్షల విలువైన 300 గ్రాముల బంగారు ఆభరణాలు ఉన్న హ్యాండ్ బ్యాగ్‌ను అక్కడే మరిచిపోయి వెళ్లిపోయారు. బెంగళూరుకు చేరుకున్న తర్వాత బ్యాగ్ కనిపించకపోవడంతో బాధితుడు భరత్ కుమార్ డయల్-112కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు స్పందించి హోటల్ వద్ద విచారణ చేపట్టారు. ఈ క్రమంలో గరుడాద్రి హోటల్‌లో క్యాషియర్‌గా పనిచేస్తున్న శశి, కస్టమర్లు మరిచిపోయిన బ్యాగ్‌ను గమనించి అందులో విలువైన బంగారు



ఆభరణాలు ఉన్నాయని తెలుసుకుని, ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా అత్యంత భద్రంగా దాచిపెట్టి సంరక్షించినట్లు గుర్తించారు. పోలీసుల సమక్షంలో బ్యాగ్‌ను తెరిచి పరిశీలించగా అందులో ఉన్న సుమారు 300 గ్రాముల బంగారు ఆభరణాలు సురక్షితంగా ఉన్నట్లు నిర్ధారించారు. అనంతరం ఆ బ్యాగ్‌ను బాధితుడు భరత్ కుమార్ మరియు వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా బాధితుడు భరత్ కుమార్ మాట్లాడుతూ, తమ కుటుంబంలో జరిగిన వివాహానికి సంబంధించిన విలువైన బంగారు ఆభరణాలన్నీ ఆ బ్యాగ్‌లోనే ఉన్నాయని, బ్యాగ్ తిరిగి దొరకకపోతే కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చేదని తెలిపారు. హోటల్ క్యాషియర్ శశి చూపిన నిజాయితీతో పాటు, డయల్-112కు సమాచారం అందిన వెంటనే స్పందించి చర్యలు తీసుకున్న పోలీసుల సేవలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఘటనపై స్పందించిన తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, నిజాయితీ అనేది మనిషి సంపాదించగలిగే అత్యంత విలువైన ఆస్తి. లక్షల రూపాయల విలువైన ఆభరణాలు దొరికినా వాటిని యథావిధిగా యజమానికి అప్పగించడం గొప్ప మానవీయ విలువలకు నిదర్శనం. శశి చూపిన బాధ్యత, నిబద్ధత, నిజాయితీ సమాజంలోని ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం. ఇటువంటి వ్యక్తుల వల్లనే సమాజంలో నైతిక విలువలు మరింత బలపడతాయి. అలాగే ప్రజలకు సేవ చేయడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పని చేస్తుంది" అని పేర్కొన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ కార్యాలయంలో శశిని సాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఆమె నిజాయితీని కొనియాడుతూ ప్రశంసించారు, సమాజంలో మానవీయ విలువలు, నిజాయితీ, బాధ్యతాయుతమైన ప్రవర్తనకు ఈ ఘటన ఒక ఉత్తమ ఉదాహరణగా నిలిచిందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఏ శ్రీనివాసులు (పరిపాలన)గారు చంద్రగిరి డిఎస్పి ప్రసాద్ సిఐ మద్దయ్యాచారి వారు పాల్గొన్నారు

# తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన భారీ ఇంటి దొంగతనం కేసు 24 గంటల్లోనే ఛేదన-ముగ్గురు ముద్దాయిల అరెస్టు

**రూ.93,00,000/- విలువైన బంగారు, వెండి ఆభరణాలు, నగదు స్వాధీనం.**

**కేసును త్వరితగతిన ఛేదించిన పోలీసు బృందానికి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, అభినందనలు, రివార్డుల ప్రకటన.**

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఇంటి దొంగతనం కేసును పోలీసులు కేవలం 24 గంటలలోపే ఛేదించి, ముగ్గురు ముద్దాయిలను అరెస్టు చేసి, రూ.93,00,000/- విలువ గల చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్టు జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో అదనపు ఎస్పీ ఏ శ్రీనివాసులు (పరిపాలన) వివరాలను వెల్లడించారు. 24-06-2026 తేదీన ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 12:50 గంటల మధ్యలో, తిరుపతి రూరల్ మండలం చెర్లోపల్లి గ్రామం, తాటితోపు, వెంకటపతి నగర్‌లోని కె.ఆర్. యశోదమ్మ నివాస గృహంలో ఆమె ఇంటిలో లేని సమయంలో నిందితులు ఇంటిలోకి ప్రవేశించి బీరువా తలుపును విరగ్గొట్టి, అందులో భద్రపరిచిన గోద్రేజ్ లాకర్‌ను అపహరించారు. లాకర్‌లో సుమారు 600 గ్రాములకుపైగా బంగారు ఆభరణాలు, 1½ కిలోల వెండి వస్తువులు మరియు రూ.50,000/- నగదు ఉండగా వాటిని దొంగిలించి పరారయ్యారు. చోరీకి గురైన ఆస్తి మొత్తం విలువ సుమారు రూ.93,00,000/-గా అంచనా వేయబడింది. ఈ ఘటనపై ఫిర్యాదు అందుకున్న వెంటనే తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకొని, క్రైమ్ ఇన్‌చార్జ్





అదనపు ఎస్పీ ఎ. శ్రీనివాసులు ఆధ్వర్యంలో, చంద్రగిరి డీఎస్పీ బేతపూడి ప్రసాద్ పర్యవేక్షణలో తిరుపతి రూరల్ సీఐ మద్దయ్యాచారి మరియు ప్రత్యేక బృందాలకు నిందితులను గుర్తించి అరెస్టు చేయాలని ఆదేశించారు. దర్యాప్తులో భాగంగా నిందితులను గుర్తించిన పోలీసులు, 25-06-2026 తేదీ ఉదయం 8:00 గంటలకు తిరుపతి -- చంద్రగిరి బైపాస్ రోడ్డులోని ఒమేగా హాస్పిటల్ సమీపంలోని చెర్లపల్లి సర్కిల్ వద్ద ముగ్గురు ముద్దాయిలను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో ప్రధాన నిందితురాలు సోనియా బాధితురాలికి సమీప బంధువు కావడం, గతంలో బాధితురాలి ఇంట్లో ఉండి ఇంటి పరిస్థితులు, ఆభరణాల నిల్వ ప్రదేశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండటం వల్ల ముందస్తు పథకం ప్రకారం నంద్యాల బాబు, ఐలోని అనితలతో కలిసి ఈ చోరీకి పాల్పడినట్లు అంగీకరించింది. ముద్దాయిల వద్ద నుండి చోరీకి ఉపయోగించిన స్కూటర్, గోద్రేజ్ లాకర్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం లాకర్‌ను తెరిచి పరిశీలించగా అందులో ఉన్న బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు మరియు రూ.50,000/- నగదుతో సహా మొత్తం చోరీ సొత్తును రికవరీ చేశారు. స్వాధీనం చేసుకున్న ఆస్తి మొత్తం విలువ రూ.93,00,000/-గా నిర్ధారించబడింది. ఫిర్యాదుదారు కె.ఆర్. యశోదమ్మ, వయస్సు 59 సంవత్సరాలు, భర్త కె.ఆర్. హరి, డోర్ నెం.3-274, వెంకటపతి నగర్, తాటితోపు, చెర్లపల్లి గ్రామం, తిరుపతి రూరల్ మండలం.

ముద్దాయిల వివరాలు :

1. పూజారి సోనియా, వయస్సు 28 సంవత్సరాలు, భర్త లేట్ ఎ. శివ, డోర్ నెం.3-275/దీ, వెంకటపతి పురం, చెర్లపల్లి, తిరుపతి రూరల్ మండలం, తిరుపతి జిల్లా. 2. నంద్యాల బాబు, వయస్సు 31 సంవత్సరాలు, తండ్రి లేట్ ఎన్. తిరుపాల్, డోర్ నెం.2-102/దీ, ముత్యాలమ్మ గుడి సమీపంలో, పేరూరు గ్రామం, తిరుపతి రూరల్ మండలం, తిరుపతి జిల్లా. 3. ఐలోని అనిత, వయస్సు 26 సంవత్సరాలు, భర్త దినేష్, డోర్ నెం.6-8-కా-711, గంగమ్మ గుడి సమీపంలో, సింగాలగుంట, తిరుపతి నగరం, ప్రస్తుతం కలెక్టర్ కార్యాలయం ఎదురుగా, అనంతపురం నివాసం. ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించి, పూర్తి చోరీ సొత్తును రికవరీ చేయడంలో కీలక పాత్ర పోషించిన తిరుపతి రూరల్ సీఐ శ్రీ మద్దయ్యాచారి, ఎస్ఐలు లోకేష్ కుమార్, శ్రీరామ్, జ్యోతి మరియు సిబ్బంది లక్ష్మీ ప్రసాద్, సూర్య ప్రసాద్, ప్రశాంత్ కుమార్, రమేష్, దాసు నాయుడు, శ్రావణిలను జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, అభినందించి, ప్రశంసా పత్రాలతో పాటు రివార్డులు ప్రకటించారు.

# డ్రగ్స్‌కు నో చెప్పండి.. చిత్తూరును డ్రగ్ ఫ్రీ జిల్లాగా తీర్చిదిద్దుదాం

**1500 మంది విద్యార్థులతో భారీ అవగాహన ర్యాలీ**

ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు

అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని చిత్తూరు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో "DRUGS VODHU BRO" నినాదంతో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 1,500 మంది విద్యార్థులు, ఈగల్ టీమ్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. గాంధీ కూడలి వద్ద ప్రారంభమైన ర్యాలీ ఎంఎస్ఆర్ జంక్షన్ మీదుగా తిరిగి గాంధీ కూడలికి చేరుకుంది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును అంధకారంలోకి






నెడుతోందని, సరదాగా ప్రారంభమైన అలవాటు చివరికి బానిసత్వానికి దారితీస్తుందని హెచ్చరించారు. జిల్లాను "డ్రగ్ ఫ్రీ చిత్తూరు"గా మార్చడమే లక్ష్యంగా పోలీసులు కృషి చేస్తున్నారని, గంజాయి సహా ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మాదకద్రవ్యాల వ్యాపారులపై పీడీ యాక్ట్ నమోదు చేయడంతో పాటు సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నట్లు చెప్పారు. పాఠశాలలు, కళాశాలల సమీపంలో మాదకద్రవ్యాల విక్రయాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే డయల్-112, ప్రత్యేక హెల్ప్‌లైన్ 1972 లేదా జిల్లా పోలీస్ వాట్సాప్ నంబర్ 9440900005కు సమాచారం అందించాలని విద్యార్థులు, ప్రజలకు పిలుపునిచ్చారు.

# విద్యార్థులకు యాంటీ డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన

**గాజులమండ్యంలో పోలీసుల ప్రత్యేక కార్యక్రమం**

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట

రేణిగుంట మండలం గాజులమండ్యంలోని వి.బి.ఆర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు యాంటీ డ్రగ్స్, సైబర్ నేరాలు మరియు శక్తి యాప్ వినియోగంపై ప్రత్యేక






అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాజులమండ్యం సీఐ మంజునాథ రెడ్డి, ఎస్సై హరీష్, ఈగల్ ఇన్స్పెక్టర్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. మహిళలు, విద్యార్థినుల భద్రత కోసం రూపొందించిన శక్తి యాప్‌ను ప్రతి ఒక్కరూ డౌన్‌లోడ్ చేసుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో 100 లేదా 112 నెంబర్లకు కాల్ చేసి పోలీసుల సహాయం పొందవచ్చని వివరించారు.కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తప్పిన పెను ప్రమాదం..

**మద్యం మత్తులో లారీ డ్రైవర్ హల్‌చల్.**

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట ప్రధాన రహదారిపై,లారీ డ్రైవర్ మద్యం మత్తులో వాహనం నడుపుతూ అదుపుతప్పి రైల్వేఆసుపత్రి సూచికబోర్డు, కాంపౌండ్‌ను ఢీకొట్టిన ఘటన కలకలం రేపింది. ప్రధాన రహదారి కావడంతో ఆ సమయంలో వాహన రాకపోకలు ఎక్కువగా ఉండటంతో భారీ ప్రమాదం తప్పినట్లు స్థానికులు తెలిపారు.సమాచారం మేరకు, వేగంగా వస్తున్న లారీ ఒక్కసారిగా నియంత్రణ కోల్పోయి రహదారి పక్కన ఉన్న ఆసుపత్రి బోర్డును ఢీకొట్టి కాంపౌండ్ గోడ వద్ద ఆగిపోయింది. ఘటన సమయంలో అక్కడ బ్యాంకు,ఆసుపత్రి వద్ద ప్రజలు సంచరిస్తుండటంతో ఒక్కసారిగా భయాందోళనకు, గురయ్యారు. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో ఘటన స్థలంలో ఉన్నవారు,ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే లారీ వద్దకు చేరుకుని డ్రైవర్‌ను బయటకు తీసుకువచ్చారు. డ్రైవర్ తీవ్ర మద్యం మత్తులో ఉన్నట్లు గుర్తించిన ప్రజలు ఆగ్రహం వ్యక్తపరిచారు. మద్యం మత్తులో ఇలాంటి భారీ వాహనాలు నడిపితే, అమాయకుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని, స్థానికులు ఆవేదనవ్యక్తం చేశారు..





# మద్యం పదార్థాలపై అవగాహన సదస్సు నిర్వహించిన రాస్ సంస్థ

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

ఉదయం 11 గంటలకు కరకంబాడి రాస్ బాలాజీ బాలవికాస్ టైలరింగ్ శిక్షణాకేంద్రం నందు మద్యం మరియు ఇతర మత్తు పదార్థాలపై రాస్ పునరావసకేంద్ర మహిళా కౌన్సిలర్ ఎం.శబరిదేవి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవిడ మాట్లాడుతూ కుటుంబంలో ఎవరైనా మత్తు వెసనాలకు బానిసై తే మద్యపానం తిసుకునే వ్యక్తి శారిరక, మానసికారోగ్యాని,వారి కుటుంబ జీవితాన్ని ,జీవనాన్ని ఈ వేసనాలు దెబ్బతిస్తాయన్నారు.కావున రాస్ మత్తు వ్యసన పరుల పునరావాసకేంద్రం పాపానాయుడుపేట రాస్ అందించే ఉచిత ట్రీట్మెంట్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు." నషాముక్తభారత్ అభియాన్ "లొ భాగంగా తొమ్మిదవ రోజు అయిన ఈ రోజున మహిళలు ఆర్థికంగా రాణించాలంటే ఇంట్లో పురుషుని సహయ సహకారాలు అవసరమని ,మీ ఇంట్లో ఎవరైనా మత్తుకు బానిసై వుంటే వారిని రాసు పునరావస కేంద్రంకు తరలించి వారికి మార్చుకుంటే మీ జీవితా లు బాగుపడతాయని రాస్ పునరావాసకేంద్రం నందు క్లాసులు, కౌన్సిలింగ్ ట్రీట్మెంట్, థెరపీ ,యోగా మొదలగు సాధనాలు ద్వారా మనిషిని పరిపూర్ణ ఆరోగ్యం వంతుడుగా తీర్చిదిద్దడం రాస్ పునరావాసకేంద్ర లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాస్స్ బాలాజీ బాలవికాస్ డైరెక్టర్ రవి , రాస్ పునరావాసకేంద్ర ఉమెన్ కౌన్సిలర్ యమ్.శబరిదేవి జి ఎన్ ఎం సంగీత , పీర్ ఎడ్యుకేటర్ ఎం దామోదరం వార్డ్ బోయ్ మురళి 70 మంది మహిళా పొదుపు సభ్యురాలు పాల్గొన్నారు.




## చోకింగ్ ని గుర్తిద్దాం. ప్రాణాలనుకాపాడుదాం.

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

విక్రమ్ స్కూల్, విశ్వభారతి స్కూల్ మరియు ది స్కూల్ టీచర్ లకు చోకింగ్ పై అవగాహన సదస్సు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు శ్రీకాళహస్తి ఎంజీఎం హాస్పిటల్స్ ఆధ్వర్యంలో చోకింగ్ అవగాహనా కార్యక్రమం నిర్వహించాలనే సదుద్దేశ్యం తో గత వారం రోజులుగా శ్రీకాళహస్తి పాఠశాలల్లో ఉపాధ్యాయులకు అవగాహనా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా విక్రమ్ సక్సెస్ స్కూల్, విశ్వభారతి స్కూల్, ది స్కూల్ ల నందు ఉపాధ్యాయులకు ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తూ పిల్లలు అన్నం తినే సమయం లో అన్నవాహిక లో సమస్య తలెత్తినపుడు పిల్లలని ఆ సమస్య నుండి కాపాడుటకు తీసుకునే జాగ్రతల గురించి తెలియచేసారు. ఈ చోకింగ్ గురించి శ్రీకాళహస్తి లోని ప్రతీ పాఠశాల నందు ఉపాధ్యాయులకు ఈ చోకింగ్ అవగాహనా కార్యక్రమం నిర్వహించి పిల్లలను ప్రాణాప్రాయం నుండి కాపాడడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం. ఎంజీఎం హాస్పిటల్స్ చిన్న పిల్లల డాక్టర్ ఉమామహేశ్వర్ రావు ఈ చోకింగ్ గురించి వివరించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు ఎంజీఎం హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ చోకింగ్ అవగాహనా కార్యక్రమం శ్రీకాళహస్తి లోని ప్రతీ పాఠశాల యందు ఉపాధ్యాయులకు నిర్వహించి ప్రతీ విద్యార్థి కి అవసరమగు సమయం లో ఉపయోగపడాలనే సదుద్దేశ్యం తో ఈ చోకింగ్ అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఎంజీఎం డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ తెలియచేసారు రాబోయే రోజుల్లో మరిన్ని పాఠశాలల్లో ఈ చోకింగ్ జాగ్రతల గురించి తెలియ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం డాక్టర్లు నర్సులు. ఉపాధ్యాయులు.స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## శభాష్ చియ్యరం సుబ్రహ్మణ్యం

ప్రజాభూమి ప్రతినిధి ఏర్పేడు.

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం లో ఏర్పేడు మండలానికి సంబంధించినటువంటి కాట్రా కాయల గుంట గ్రామానికి చెందిన చియ్యారం సుబ్రహ్మణ్యం రాజకీయ పరిజ్ఞానం వచ్చినప్పటి నుంచి ఇప్పుడు ఏపీ ముఖ్యమంత్రిగా





పనిచేస్తున్న చంద్రబాబు నాయుడు మీద అభిమానంతో అదే విధంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం రాజకీయం అంటే నిదర్శనంగా నిలబడిన బొజ్జల గోపాల కృష్ణారెడ్డి వారి యొక్క కుటుంబం పై అభిమానంతో ఎన్ని పార్టీలు వచ్చినా చిన్న వయసు నుంచి గోపాలకృష్ణారెడ్డి చేసినటువంటి కార్యక్రమాలు తదుపరి ఇప్పుడు శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి చేస్తున్నటువంటి అభివృద్ధి గురించి ఆకర్షితుడై ఇప్పటివరకు కూడా పార్టీ అన్న.. నాయకులు ముందుకు పోయే విధానం అన్న.. ఇతను పుట్టినటువంటి గ్రామం నుంచి ఎన్నుకోబడ్డ నాయకులు పనితీరుపై పూర్తి విశ్వాసంతో గల్లా సురేష్ నాయుడు రాఘవేంద్ర నాయుడు. వీళ్ళ సహకారంతో పార్టీ చేస్తున్న ప్రతి కార్యక్రమానికి కార్యకర్తగా కట్టుబడి ఉండడంలో అతనికి అతనే చాటి ఇలాంటి వ్యక్తులు సమాజానికే కాదు రాబోయే రోజుల్లో రాజకీయాల్లో కూడా రాణించాలని అక్కడున్న ప్రజలు గాని ఆయన్ని చూస్తున్న వ్యక్తులు గాని కోరుకుంటున్నారు.

## బాలపల్లి నిర్వాసితులకు న్యాయం చేయాలని అధికారులకు విజ్ఞప్తి

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి.

ఆర్‌డీఓ భానుప్రకాశ్ తో జనసేన నాయకుడు నరేంద్ర దండి నిర్మాణాత్మక చర్చ రెండు వారాల్లో సమస్య పరిష్కారానికి ఆర్‌డీఓ సానుకూల హామీ రేణిగుంట--కడప జాతీయ రహదారి విస్తరణలో భాగంగా మా మండూరు పంచాయతీ పరిధిలోని బాలపల్లి గ్రామానికి చెందిన 15 కుటుంబాల నివాస గృహాలు తొలగించబడనున్న నేపథ్యంలో, వారికి తగిన న్యాయం జరిగేలా శ్రీకాళహస్తి ఆర్‌డీఓ భానుప్రకాశ్ ని మర్యాదపూర్వకంగా కలిసి విస్తృతంగా చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా 30 సంవత్సరాలకు పైగా నివాసం ఉంటున్నట్లు నిరూపించే విద్యుత్ బిల్లులు, ఇంటి పన్ను రసీదులు మరియు ఇతర సంబంధిత ఆధారాలను ఆర్‌డీఓ కి సమర్పించాం. ప్రస్తుతం ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి మాత్రమే పరిహారం అందించి, ఇంటి స్థలానికి (భూమికి) పరిహారం ఇవ్వకపోవడం ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగే అంశమని, ఇది సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. మా విజ్ఞప్తిని ఆర్‌డీఓ భానుప్రకాశ్ ఎంతో సానుకూలంగా స్వీకరించి, ఈ అంశాన్ని సమగ్రంగా పరిశీలించి రెండు వారాల్లో సమస్యకు న్యాయమైన పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



# ప్రజాభూమి

## తిరుపతి,చిత్తూరు 10

శుక్రవారం 26 జూన్ 2026


# రేపే శని త్రయోదశి

## శ్రీ ఛాయామార్తాండ శనీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

## ఉదయం 7 గంటల నుంచి స్వామివారికి తైలాభిషేకం

## :ఉంగరాల సుబ్రహ్మణ్యం శర్మ



ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం

రామచంద్రపురం మండలం రాయల చెరువు పంచాయతీ చాయాపురంలో వెలిసి ఉన్న శ్రీ ఛాయామార్తాండ శ్రీ శనీశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.. శనివారం శని త్రయోదశి (27 వ తేది) రోజున శ్రీ శనీశ్వర స్వామి ఆలయ అర్చకులు స్వామివారిని ప్రాతః కాలంలో సుప్రభాతం సేవతో మేల్కొల్పి. అనంతరం ఉదయం ఏడు గంటలకు స్వామివారికి అత్యంత ప్రీతికరమైన



తైలాభిషేకం జరుగుతుంది. తదుపరి పాలు పెరుగు నెయ్యి పంచామృతం సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకం చేస్తారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయ ధర్మాధికారి ఉంగరాల సుబ్రహ్మణ్యం శర్మ శాస్త్రృత్తంగా శని నివారణ, శాంతి హోమం, గణపతి హోమం, నవగ్రహ శాంతి నివారణ హోమం చేస్తారు. ఆలయ ప్రాంగణంలో వెలసి ఉన్న అభయ హస్త ఆంజనేయస్వామికి తమలపాకలతో ప్రత్యేక పూజలు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తారు. సర్వ దోషాలకు నివారణ అయ్యేవిధంగాభక్తులచే గోపూజ కార్యక్రమం ఉంటుంది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శని త్రయోదశి రోజున శని ప్రభావం కలిగి రాశులు మేషం మీనం కుంభం ధనస్సు సింహరాశి గల భక్తులు అష్టమ శని, అర్ధాష్టమ శని, ఏనాటి శని, శాంతి హోమం, నవగ్రహ దోష నివారణ హోమం, గణపతి హోమం, చండీ హోమం వారి వారి గ్రహ స్థితులను అనుసరించి ప్రత్యేక పూజలు చేస్తామని తెలిపారు.ముఖ్యంగా శ్రీ శనీశ్వర స్వామి వారికి 19 ప్రదక్షిణలు అత్యంత ప్రీతికరమని, శని దశ 19 సంవత్సరాలు జీవిత కాలంలో ఉంటుందని, ఆ సమయంలో మనం చేసే ప్రతి కార్యము పుణ్యదాయకమై ఉండాలని, కర్మపల దాత శనీశ్వరుని అత్యంత పుణ్యకాలమని తెలిపారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు చల్లటి పానీయాలు , అన్నదాన వితరణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు తెలియజేశారు.

# పేద విద్యార్థులకు వరం డ్రీమ్ ఇండియా ఫౌండేషన్



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

గూడూరు పట్టణంలోని సొసైటీలో ఉన్న డ్రీమ్ ఇండియా ఫౌండేషన్ కార్యాలయంలో ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు చదివే విద్యార్థిని విద్యార్థులకు ఉచిత విద్య కొరకు ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించారు అనంతరం వారి తల్లిదండ్రులతో ఫౌండేషన్ కమిటీ




సభ్యులు ఆర్థిక స్థితిగతుల గురించి అడిగి తెలుసుకున్నారు 36 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షల్లో పాల్గొన్నారు ఫౌండేషన్ నిర్వాహకులు బొమ్మిరెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించాలనే ఉద్దేశంతో 17 సంవత్సరాల క్రిందట డ్రీమ్ ఇండియా ఫౌండేషన్ ప్రారంభించడం జరిగిందని తెలిపారు ఆర్థికంగా వెనుకబడి బాగా చదువుకునే పిల్లలను ఎంపిక చేసి వారు పదో తరగతి వరకు ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో చదివించడం జరుగుతుందని ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ వరకు పొడిగించామని తెలిపారు అనేక మంది పేద విద్యార్థులు ఫౌండేషన్ ద్వారా చదువుకొని పలు ఉద్యోగాల్లో ఉన్నారని ఈరోజు 12 మంది విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని వారికి ఇంటర్మీడియట్ వరకు చదివిస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో దశరథరామిరెడ్డి, బాలకృష్ణ రాజు, నాగేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

# కూలీలు పెంచండి..

## కూరగాయల మార్కెట్ అసోసియేషన్ కు ఏఐటీయూసీ వినతి



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

గూడూరు పట్టణంలోని ఐసీఎస్ రోడ్డులో ఉన్న కూరగాయల మార్కెట్ ముఠా వర్కర్స్ గురువారం ఏఐటీయూసీ నాయకులతో కలిసి మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షులు బాబు కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కొమ్మి నారాయణ మాట్లాడుతూ పదేళ్లుగా కూరగాయల మార్కెట్ లోని ముఠా వర్కర్స్ కూలీలను పెంచలేదన్నారు. నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతూ చాలీ చాలని కూలీలతో జీవనం సాగించడం కూలీలకు భారంగా మారిందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని కూలీ ధరలను పెంచాలని కోరారు. దీనికి స్పందించిన కూరగాయల మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షులు బాబు త్వరలోనే సమావేశం ఏర్పాటుచేసి ధరలు పెంచే విషయంలో చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే సమావేశం రోజున ఏఐటీయూసీ నాయకులను కూడా ఆహ్వానిస్తామని చెప్పారు. దీంతో ఏఐటీయూసీ నాయకులు, ముఠా వర్కర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, సహాయ కార్యదర్శి షేక్ జమాలుల్లా, పట్టణ కన్వీనర్ సునీల్ యాదాల, ముఠా వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు మునిశేఖర్, పాపయ్య, వెంకటయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఏడు కోట్ల రూపాయలతో విందూరు రహదారి మరమత్తు పనులు -ఎమ్మెల్యే సునీల్ కుమార్ వెల్లడి



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

గూడూరు - విందూరు రోడ్ పనులు 7 కోట్ల రూపాయలతో ప్రారంభించి త్వరలో పూర్తి చేసి ఆ గ్రామ ప్రజల కోరికను కూటమి ప్రభుత్వం నెరవేస్తుంది- శాసన సభ్యులు మరియు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశిం సునీల్ కుమార్ వెల్లడించారు. గూడూరు రూరల్ మండలం గూడూరు నుండి విందూరు మిట్టాత్మకూరు మీదుగా వీరంపల్లి గ్రామం వరకు ఉన్నటువంటి =ఉదీ రోడ్ గుంతలతో ఉండటం వలన ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. గతంలో పలు కార్యక్రమాలకు వెళ్ళినపడు ప్రజలు ఈ రోడ్ సమస్యను మా దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే రోడ్ ప్రపోసల్స్ తయారు చేయించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా వెంటనే ముఖ్యమంత్రి వర్యులు దాదాపుగా 7 కోట్ల రూపాయలు నిధులు కేటాయించారు. రోడ్ టెండర్లు పూర్తి చేసున్నాము, మొదలు పెట్టె సమయంలో యుద్ధం వలన తారు రేట్లు పెరగడంతో రోడ్ పనులు ప్రారంభించడం ఆలస్యమైనది. ప్రస్తుతం జంగిల్ క్లియరెన్స్ పనులు పూర్తి చేసున్నాము, ఇంకో 10 రోజులలో విందూరు రోడ్ పనులు ప్రారంభిస్తామని ప్రజలకు తెలుపుతున్నాను.

# రేణిగుంట వి.బి.ఆర్ కళాశాలలో ప్రధానమంత్రి (టీ,బి ముక్త్ భారత్) అభియాన్ పై అవగాహన కార్యక్రమం



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

తిరుపతి జిల్లా కుష్టు, ఎయిడ్స్ మరియు క్షయ నివారణ అధికారిణి డాక్టర్ శైలజ మరియు రేణిగుంట మండల వైద్యాధికారిణి డాక్టర్ తేజస్విని ఆదేశాల మేరకు గురువారం 25/06/2026 వ తేదీన రేణిగుంట లోని బి.వి.ఆర్,స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాలలో "ప్రధాన మంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్" అనే 100 రోజుల పాటుగ దేశంలో జరిగుతున్న (టి,బి, ముక్త్ భారత్ )అవగాహన కార్యక్రమాన్ని హెల్త్ సూపర్వైజర్ కామరాజు నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ కామరాజు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ "టిబి ముక్త్ భారత్" అంటే "క్షయవ్యాధి (టీ బి) లేని భారతదేశం" అని అర్థం అని, భారత దేశం నుండి క్షయవ్యాధిని పూర్తిగా నిర్మూలించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు.దీని కోసం ప్రభుత్వం వ్యాధి నిర్ధారణ పరీక్షలు,ఉచిత మందులు మరియు టి.బి రోగులకు పౌష్టికాహార సహాయం కూడా అందిస్తోందని తెలిపారు.ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ ( పి ,ఎం ,టి, బి ,ఎం, బి ,ఏ) అనేది 2025-2030 నాటికి దేశం నుండి క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి భారత ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్ఠాత్మక జాతీయ కార్యక్రమంగా పేర్కొన్నారు.ఈ పథకం కింద,టీబీ రోగులకు ఉచిత చికిత్సతో పాటు, పోషకాహారం, మరియు సామాజిక మద్దతును అందించడమే ప్రధాన లక్ష్యమన్నారు. దాతలు, కార్పొరేట్ సంస్థలు, రాజకీయ నాయకులు లేదా సాధారణ పౌరులు టీబీ రోగులను దత్తత తీసుకొని, వారికి 6 నెలల నుండి 3 సంవత్సరాల వరకు అవసరమైనటువంటి పోషకాహారాన్ని అందించవచ్చునని,ఉచిత క్షయ నిర్ధారణ మరియు చికిత్సలను ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు మరియు ఆసుపత్రులలో టీబీ పరీక్షలు,మందులు పూర్తిగా ఉచితంగా లభిస్తాయని పేర్కొన్నారు.టీబీ వ్యాధి గ్రస్తులపై సమాజం ఎలాంటి వివక్ష చూపకుండా,వారికి అండగా నిలవాలని ఈ కార్య క్రమం ద్వారా ప్రభుత్వం కోరుతోందని, ప్రజలలో అవగాహన కోసం రెండు వారాలకు మించి దగ్గు,సాయంత్ర సమయం లో జ్వరం, రాత్రిపూట చెమటలు పట్టడం,బరువు తగ్గడం వంటివి టీబీ లక్షణాలు కావొచ్చని,టీబీ అనేది పూర్తిగా నయం చేయగల వ్యాధేనని, వైద్యుల సూచనల ప్రకారం మందులు వాడటం ద్వారా దీనిని పూర్తిగా తరిమి కొట్టవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో కళాశాల ప్రిపన్సిపాల్ ప్రియదర్శిని,హెల్త్ సూపర్వైజర్ కామరాజు, హెల్త్ అసిస్టెంట్ ముని వెంకటప్ప,(ఎ,ఎన్,ఎం) నళిని,ఆశాకార్యకర్తలు ఉష,కావేరి,కళాశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జాతీయ భావాలు కలిగిన వ్యక్తి కులం ఆపాదించవద్దు జనసైనికులు




ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

గూడూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక సుందర మహల్లో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో గూడూరు జనసేన పార్టీ నాయకులు ముని గిరీష్, చంద్రనీల్, నయీమ్, ఇంద్ర వర్ధన్ కుమార్ తదితరులు మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ జాతీయ భావాలు కలిగి , దేశం పట్ల భక్తి, రాష్ట్ర ప్రజల మీద మమకారం, బడుగు బలహీనవర్గాల సమస్యల కొరకు కృషి చేస్తున్న వ్యక్తి అని, ఆయనకు కులాన్ని ఆపాదించవద్దని కోరారు. ఈ రాష్ట్రంలో పవన్ కళ్యాణ్ ఆయన తీసుకున్న శాఖలలో అద్భుతంగా పనిచేస్తున్నారని, పవన్ కళ్యాణ్ కు దూరం చేయాలని వైసిపి పార్టీ పనిచేస్తుందని, కానీ, పవన్ కళ్యాణ్ ని ప్రేమించేది కేవలం కాపులు మాత్రమే కాదని బీసీలు ఎస్సీలు, ఎస్టీలు మైనారిటీలు అందరూ ప్రేమించే వ్యక్తి పవన్ కళ్యాణ్ ని, ఒక కాపు కులానికి చెందిన 23 కేసుల్లో ముద్దాయిగా ఉన్న ఒక రౌడీ షీటర్ ని వెనకేసుకుని వస్తూ, పవన్ కళ్యాణ్ని టార్గెట్ చేస్తూ మాట్లాడడం చాలా దుర్మార్గమైన చర్య అని, అసలు ఆ ముద్దాయికి పవన్ కళ్యాణ్ కి ఏమిటి సంబంధం అని, తప్పు ఎవరు చేసినా పవన్ కళ్యాణ్ క్షమించరని, ఒకవేళ సాయి కృష్ణ విషయంలో తప్పు జరిగి ఉంటే చట్టం తన పని తాను చేసుకోపోతుందని, సీఐ ను సస్పెండ్ చేశారని,, ముఖ్యమంత్రి వెంటనే సిట్ ఏర్పాటు చేశారని, ఆ సిట్ తేలుస్తుందని అన్నారు. కాపు కులానికి చెందిన వైసిపి నాయకులు అంబటి రాంబాబు, పేర్ని నాని రోజు మీడియా కొచ్చి ఒక క్రిమినల్ ని వెనకేసుకొస్తున్నారని, గత ప్రభుత్వంలో ఒక దళిత డాక్టర్ని హత్య చేసినప్పుడు ఏ రోజేనా విచారణ చేపట్టారా అని, ఎమ్మెల్సీ అనంత బాబు ఒక దళిత డ్రైవర్ ని హత్య చేసే డోర్ డెలివరీ చేస్తే విచారణ లేదని, అమర్నాథ్ అనేటువంటి యువకుడిని పెట్రోల్ పోసి తగలబెడితే విచారణ లేదని, విచారణ చేయకపోగా దోషులు బెయిల్ పై వచ్చినప్పుడు వారికి ఘన స్వాగతం పలికారని ఇలాంటి చరిత్ర వైసిపి పార్టీదని, నేరం జరిగి ఉండవచ్చు అని తెలియగానే సిట్ ఏర్పాటు చేసిన కూటమి ప్రభుత్వాన్ని మరియు పవన్ కళ్యాణ్ ని మీరా విమర్శించేది, మీకు ఆ అర్హత లేదంటూ విమర్శించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాజు, అవినాష్ శివ, వేమా భాస్కర్ చైతన్య, కనుపూరు మధు, మల్లికార్జున్, చిల్లకూరు నాయకులు జమాల్ బాషా కొట్టే రాజేష్, మణి, శ్రీను, పరశురాం, వాకాడు నాయకులు చంద్రశేఖర్, మున్నా, చిట్టమూరు నాయకులు భార్గవ్, కోట నాయకులు అల్లం బాబు, గూడూరు రూరల్ నాయకులు హుస్సేన్, పట్టణ నాయకులు చలగల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రైతుల భూ హక్కులకు మరింత భరోసా.. రాజముద్ర పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

## వేణుగోపాలపురంలో 50 మంది రైతులకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా అందజేత





ప్రజాభూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బుచ్చి నాయుడు కండ్రిగ మండలంలోని వేణుగోపాలపురం గ్రామంలో సత్యవేడు శాసనసభ్యులు శ్రీ కోనేటి ఆదిమూలం రైతులకు రాజముద్ర కలిగిన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 50 మంది రైతులకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా రాజముద్ర కలిగిన పట్టాదారు పాసు పుస్తకాలు అందజేయడం జరిగింది. ఈ పాసు పుస్తకాలు రైతుల భూ హక్కులకు చట్టబద్ధమైన గుర్తింపును కల్పించడంతో పాటు, భూ సంబంధిత లావాదేవీలు, బ్యాంకు రుణాలు మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతోందని, భూ రికార్డుల పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తోందని ఆయన తెలిపారు. రైతులు తమ భూములకు సంబంధించిన అన్ని పత్రాలను సక్రమంగా భద్రపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోఎంపీడీఓ, వెంకటరత్నమ్మ ఆర్ఐ నల్లయ్య, పంచాయతీ కార్యదర్శి, మురళి గ్రామ రెవెన్యూ సిబ్బంది, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు, రైతులు, గ్రామస్తులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# పునరుజ్జీవనానికి 'స్వచ్ఛ స్వర్ణముఖి' ఉద్యమం

## - ఆలయ ఈవో, చైర్మన్ మద్దతు కోరిన బోర్డు మెంబర్ కోలా విశాలి






ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి క్షేత్రం స్వర్ణముఖి నది కేవలం ఒక నది మాత్రమే కాదని, అది మన ప్రాంతపు ఆధ్యాత్మిక, పురాణ విశిష్టత, సాంస్కృతిక, పర్యావరణ వారసత్వానికి సజీవ చిహ్నమని 'తేజోభారత్' సంస్థాపక అధ్యక్షురాలు మరియు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం బోర్డు మెంబర్ కోలా విశాలి పేర్కొన్నారు. కాలుష్యం, ఆక్రమణల బారిన పడుతున్న పవిత్ర స్వర్ణముఖి నదిని సంరక్షించుకోవడానికి, పునరుజ్జీవింపజేయడానికి 'స్వచ్ఛ స్వర్ణముఖి' పేరిట ఒక ప్రజా ఉద్యమాన్ని ప్రారంభించనున్నట్లు ఆమె ప్రకటించారు. ఈ ప్రజా ఉద్యమానికి మద్దతు, మార్గదర్శకత్వం అందించాలని కోరుతూ శ్రీకాళహస్తి ముక్కంటి ఆలయ ఈవో బీకే వెంకటేశులు మరియు ధర్మకర్తల మండలి ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్ కు గురువారం ఆమె వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కోలా విశాలి మాట్లాడుతూ... పంచభూత స్థలాలలో ఒకటైన ప్రసిద్ధ శ్రీకాళహస్తీశ్వర ఆలయం ఈ నదీ తీరాన్నే వెలిసిందని, అలాగే ప్రపంచ ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తి కలంకారీ కళ సైతం ఈ నది నీటిపైనే ఆధారపడి వృద్ధి చెందిందని గుర్తుచేశారు. ఇంతటి ఘన చరిత్ర కలిగిన స్వర్ణముఖి నది నేడు మితిమీరిన వ్యర్థాల విసర్జన, కాలుష్యం మరియు పబ్లిక్ అవేర్నెస్ లేకపోవడం వల్ల తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గంగను ప్రక్షాళన చేసిన 'నమామి గంగే', గుజరాత్లోని 'సబర్మతి రివర్ఫ్రంట్', మూసి నది పునరుజ్జీవన ప్రయత్నాలతో పాటు ఏపీ ప్రభుత్వం గోదావరి నది సంరక్షణకు చేపట్టిన చర్యల స్ఫూర్తితోనే 'స్వచ్ఛ స్వర్ణముఖి' ఉద్యమానికి శ్రీకారం చుడుతున్నట్లు ఆమె వివరించారు. 'స్వచ్ఛ స్వర్ణముఖి' ప్రధాన కార్యాచరణ గురించి వివరిస్తూ... నదిలో కాలుష్యం ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి డాక్యుమెంట్ చేయడం... నదీ తీరాలలో క్రమబద్ధంగా పారిశుధ్య డ్రైవ్‌లు నిర్వహించి వ్యర్థాలను తొలగించడం... వ్యర్థాల సేకరణ, వర్గీకరణ కోసం వ్యూహాత్మక ప్రాంతాలలో ప్రత్యేక సౌకర్యాల ఏర్పాటు... నదీ పరివాహక ప్రాంతాల్లో స్థానిక జాతులకు చెందిన మొక్కలను నాటడం... పాఠశాలలు, కళాశాలలు, దేవాలయాలు, పబ్లిక్ ప్రదేశాలలో విస్తృత అవగాహన సదస్సులు నిర్వహించడం... యువత, భక్తులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలతో ఒక పెద్ద వాలంటీర్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడం అన్నారు. "ప్రకృతి సేవయే - సమాజ సేవ" అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని, మన పూర్వీకులు మనకు అందించిన స్వర్ణముఖి నదిని రాబోయే తరాలకు క్లీన్ అండ్ గ్రీన్‌గా అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కోలా విశాలి పిలుపునిచ్చారు. ఆలయ పర్యావరణ ప్రక్షాళన, అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపే స్థానిక ముక్కంటి ఆలయ ఈవో బీకే వెంకటేశులు, ధర్మకర్తల మండలి ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్ లు, ఈ 'స్వచ్ఛ స్వర్ణముఖి' కార్యక్రమాన్ని వారి సహాయ సహకారాలతో, దీనిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఒక మోడల్ పర్యావరణ ఉద్యమంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని ఆమె ఈ సందర్భంగా ఆలయ అధికారులను, యాజమాన్యాన్ని అభ్యర్థించారు. బిజెపి పార్టీ వారి నాయకత్వం తరఫున ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంలో భాగంగా కాగా ఈవో బీకే వెంకటేశులుకు కోలా విశాలి " ఎక్ పెడ్ మా కి నామ్" చెట్టును అందించారు. ఈ చెట్టు ఆలయ పరిసర ప్రాంతాలలో నాటిస్తే బాగుంటుందని ఆమె తెలిపారు.

# షష్టిపూర్తి మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

రామచంద్రాపురం మండలం మాజీ ఎంపీపీ అత్తూరు దామోదర్ రెడ్డి, అత్తూరు వామాక్షి దంపతుల షష్ట్యాబ్ధి పూర్తి మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్



రెడ్డి, ఆయన సతీమణి చెవిరెడ్డి లక్ష్మీతో పాటు వైఎస్సార్‌సీపీ చంద్రగిరి ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హాజరయ్యారు. ఆర్ సి పురం మండలంలోని గంగిరెడ్డిపల్లికి చేరుకున్న వారు దామోదర్ రెడ్డి, వామాక్షి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇదే సందర్భంగా దామోదర్ రెడ్డి నూతన గృహప్రవేశ వేడుక కూడా నిర్వహించడంతో అక్కడికి విచ్చేసిన పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, అభిమానులతో చెవిరెడ్డి ఆప్యాయంగా ముచ్చటిం చారు. ఆ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడిపిన కార్యక్రమం ఆత్మీయ వాతావరణం లో సాగింది.

# మండల టాపర్ తేజస్వినికి త్రిబుల్ ఐటీలో సీటు కేటాయించండి




ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, సత్యవేడు నియోజకవర్గ ఇన్చార్జి దాసరి జనార్ధన్ డిమాండ్ సత్యవేడు మండలంలో పదవ తరగతిలో టాపర్గా నిలిచిన విద్యార్థిని తేజస్విని కి త్రిబుల్ ఐటీ లో వచ్చిన సీటుకు కౌన్సిలింగ్ వెళుతున్న సందర్భంలో బస్సు ప్రమాదం జరిగినందున మానవతా దృక్పథంతో విద్యాశాఖ మంత్రి గారు స్పందించి తేజస్వినికి త్రిబుల్ ఐటీ లో సీటు కేటాయించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సత్యవేడు నియోజకవర్గ ఇన్చార్జి దాసరి జనార్ధన్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# నోటి క్యాన్సర్‌ను జయించిన మహిళ- అపోలో ప్రభుత్వ ఆసుపత్రిలో విజయవంతమైన శస్త్రచికిత్స

ప్రజా భూమి ప్రతినిధి,చిత్తూరు,
పొగాకు, ఆకు, వక్కల వినియోగం కారణంగా నోటి క్యాన్సర్ బారినపడిన ఓ మహిళకు చిత్తూరు అపోలో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించి కొత్త జీవితం ప్రసాదించారు. చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం మొగిలివారిపల్లెకు చెందిన బి. సరస్వతి (భర్త ఆనందయ్య) కొంత కాలంగా నోటి కుడి భాగంలో నొప్పి, పుండ్ల కారణంగా నమలడంలో ఇబ్బందులు ఎదుర్కొంటూ పలు ఆసుపత్రులను ఆశ్రయించారు. పరిస్థితి విషమించిన స్థితిలో ఆమె చిత్తూరు ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చారు. అపోలో వైద్యులు నిర్వహించిన పరీక్షల్లో కుడివైపు చెంప లోపలి భాగం, చిగుళ్ళు, దవడ ప్రాంతంలో కణితి ఉన్నట్లు గుర్తించారు. తదుపరి బయాప్సీ, సీటీ స్కాన్ పరీక్షల ద్వారా ఆమెకు వెల్ డిఫరెన్షియేటెడ్ స్క్వామస్ సెల్ కార్సినోమా (నోటి



క్యాన్సర్) ఉన్నట్లు నిర్ధారణ అయింది. రోగి గత అనేక సంవత్సరాలుగా పొగాకు, ఆకు, వక్కలు అధికంగా వినియోగించినట్లు వైద్యులు తెలిపారు. రోగి పరిస్థితిని సమగ్రంగా పరిశీలించిన అనంతరం నోరు, దవడ, ముఖ శస్త్రచికిత్స నిపుణుడు డాక్టర్ జయచైతన్య నేతృత్వంలోని వైద్య బృందం ప్రత్యేక శస్త్రచికిత్స నిర్వహించింది. కణితి ప్రభావిత ప్రాంతాన్ని తొలగించి అవసరమైన చికిత్స అందించారు. శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తికాగా ప్రస్తుతం రోగి ఆరోగ్యంగా కోలుకుంటూ వైద్యుల



పర్యవేక్షణలో ఉన్నారు. పొగాకు, గుట్కా, ఆకు, వక్కలు వంటి పొగాకు ఉత్పత్తుల వినియోగమే నోటి క్యాన్సర్‌కు ప్రధాన కారణమని అపోలో వైద్యులు హెచ్చరించారు. నోటిలో పుండ్లు రెండు వారాలకు మించి తగ్గకపోవడం, గడ్డలు, నోరు పూర్తిగా తెరవలేకపోవడం, నమలడంలో ఇబ్బందులు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రారంభ దశలోనే వ్యాధిని గుర్తిస్తే పూర్తిస్థాయిలో చికిత్స అందించే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఆధునిక వైద్య సదుపాయాలు, నిపుణులైన వైద్యుల సేవలు అందుబాటులో ఉన్నందున క్లిష్టమైన క్యాన్సర్ శస్త్రచికిత్సలను కూడా విజయవంతంగా నిర్వహిస్తున్నామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగనాథ్ బి.జి. తెలిపారు. పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండటంతో పాటు నోటి ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవాలని, అనుమానాస్పద లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదిస్తే ప్రాణాంతక వ్యాధిని ప్రారంభ దశలోనే అరికట్టవచ్చని ఆయన సూచించారు.

# శ్రీనివాసమంగాపురం ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

- భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాల కల్పనకు చర్యలు
- ఏఎస్ఐ అనుమతులతో అభివృద్ధి పనులు చేపడతాం : టీటీడీ జేఈవో డాక్టర్ ఏ. శరత్

ప్రజాభూమి ప్రతినిధి చంద్రగిరి
పురాణ ప్రసిద్ధి గాంచిన శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు టీటీడీ ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. ఈ మేరకు టీటీడీ జేఈవో డాక్టర్ ఏ. శరత్ గురువారం ఆలయాన్ని సందర్శించి భారత పురావస్తు శాఖ (ఏఎస్ఐ) అధికారులతో కలిసి ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, భారత పురావస్తు శాఖ ఆధీనంలోని ఈ ప్రాచీన ఆలయంలో చేపట్టే ప్రతి అభివృద్ధి పనికి ఏఎస్ఐ అనుమతి తప్పనిసరి



అని తెలిపారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా చేపట్టగల అభివృద్ధి కార్యక్రమాలను గుర్తించి, పురావస్తు శాఖ సూచనల మేరకు ప్రతిపాదనలు సమర్పించి అనుమతులు పొందనున్నట్లు వెల్లడించారు.



భక్తుల సౌకర్యాలే లక్ష్యం,

తాగునీటి సౌకర్యాల మెరుగుదల, క్యూ లైన్ల అభివృద్ధి, మెట్ల మరమ్మతులు, యాగశాల నిర్మాణం అనంతరం పోటు నిర్మాణం వంటి పలు అభివృద్ధి పనులను గుర్తించినట్లు తెలిపారు. భక్తుల రాకపోకలకు మరింత సౌలభ్యం కల్పించేలా క్యూ లైన్లను సమతలీకరించి ఒకే విధమైన ఆకృతిలో తీర్చిదిద్దేందుకు ఏఎస్ఐ అధికారులు సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. అదేవిధంగా కళ్యాణమండపం, ఆలయ ప్రాంగణంలోని ఇతర సౌకర్యాల అభివృద్ధికి సంబంధించి సమగ్ర నివేదిక సిద్ధం చేసి పురావస్తు శాఖతో సమన్వయం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనుమతులు రాగానే వేగంగా పనులు అభివృద్ధి పనులకు అవసరమైన అనుమతులు లభించిన వెంటనే వాటిని వేగంగా పూర్తి చేసి భక్తులకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని జేఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈ. మనోహరం, సీపీఆర్‌వో డా. పి. రవి, అడిషనల్ హెల్త్ ఆఫీసర్ డా. సునీల్, ఏఈవో గోపినాథ్, ఇతర అధికారులు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక దళం

- రూ.2 కోట్ల విలువైన 108 ఎర్రచందనం దుంగలు స్వాధీనం.
- అనంతపురం జిల్లా బొందలవాడ గ్రామ శివార్లలో ప్రత్యేక దాడి.
- ముగ్గురు అంతర్‌జిల్లా స్మగ్లర్లు అరెస్ట్.
- ఎర్రచందనం తరలింపునకు వినియోగించిన కారు స్వాధీనం.
- ఢిల్లీ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు విస్తరించిన స్మగ్లింగ్ నెట్‌వర్క్ వెలుగులోకి.
- ప్రతిభ కనబరిచిన టాస్క్ ఫోర్స్ సిబ్బందికి రివార్డులు ప్రకటించిన టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బరాయుడు


ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శేషాచలం రిజర్వ్ అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఎర్రచందనం అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టే లక్ష్యంతో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక దళం హెడ్ ఎల్. సుబ్బరాయుడు, మార్గదర్శకత్వంలో, ఆర్‌ఎస్‌ఏఎస్టీఎఫ్ ఎస్పీ పి. శ్రీనివాస్, అదనపు ఎస్పీ శ్రీ జె. కులశేఖర్ గారి ఆధ్వర్యంలో ప్రత్యేక ఆపరేషన్లు నిరంతరం నిర్వహించబడుతున్నాయి. ఎర్రచందనం కేసుల్లో నిందితులుగా ఉండి పరారీలో తిరుగుతున్న అంతర్‌రాష్ట్ర స్మగ్లర్లను గుర్తించి చట్టం ముందు నిలబెట్టేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి విస్తృత చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలో, 24-06-2026 సాయంత్రం టాస్క్ ఫోర్స్ సిబ్బంది మరియు అటవీ శాఖ అధికారులకు అందిన విశ్వసనీయ సమాచారంతో అనంతపురం జిల్లా నార్పల మండలం బొందలవాడ గ్రామ పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక




తనిఖీలు నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో అనంతపురం జిల్లాకు చెందిన నల్లాని నందకుమార్ (32), నల్లాని జయరామయ్య, బొట్టు రాఘవేంద్రలను అదుపులోకి తీసుకున్నారు. దర్యాప్తులో భాగంగా, పై నిందితులు ఒక ముఠాగా ఏర్పడి శేషాచలం అడవుల్లో ఎర్రచందనం చెట్లను అక్రమంగా నరికించి, వాటిని దుంగలుగా తయారు చేయించి, అధిక ధరలకు ఢిల్లీ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన ప్రధాన స్మగ్లర్లకు విక్రయించేందుకు ప్రణాళిక రచించినట్లు వెల్లడైంది. ఈ క్రమంలో నార్పల మండలం పరిధిలోని బొందలవాడ నుండి బొమ్మలాటపల్లి గ్రామానికి వెళ్లే మట్టి రహదారి సమీపంలో జయరామయ్యకు చెందిన పొలంలోని రేకుల షెడ్ పక్కన ఎర్రచందనం దుంగలను డంప్ చేసి దాచిపెట్టినట్లు గుర్తించారు. టాస్క్ ఫోర్స్ బృందం నిర్వహించిన దాడిలో మొత్తం 109 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకోవడంతో పాటు, అక్రమ రవాణాకు వినియోగించిన ఒక కారును కూడా సీజ్ చేసింది. స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలు మరియు వాహనం కలిపి సుమారు రూ.2 కోట్ల విలువ ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఈ కేసులో భాగమైన ఇతర ప్రధాన సూత్రధారులు, అంతర్‌రాష్ట్ర స్మగ్లర్లను గుర్తించి అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక దర్యాప్తు కొనసాగుతోంది. ఢిల్లీ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో ఉన్న ప్రధాన కొనుగోలుదారులు మరియు స్మగ్లింగ్ నెట్‌వర్క్‌కు సంబంధించిన వ్యక్తులపై కూడా విచారణ చేపట్టబడుతోంది. ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించి భారీ మొత్తంలో ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకోవడంతో పాటు నిందితులను అరెస్ట్ చేసిన టాస్క్ ఫోర్స్ సిబ్బందిని టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బరాయుడు, ప్రత్యేకంగా అభినందించి రివార్డులు ప్రకటించారు. శేషాచలం అడవుల్లో ఎర్రచందనం అక్రమ నరికివేత, నిల్వ, రవాణా మరియు స్మగ్లింగ్ కార్యకలాపాలపై భవిష్యత్తులో కూడా మరింత కఠిన చర్యలు కొనసాగుతాయని, అక్రమ రవాణాకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు నిర్దాక్షిణ్యంగా అమలు చేయబడతాయని అధికారులు స్పష్టం చేశారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూరిల్లు దగ్ధం

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం
రామచంద్రపురం మండలంరాయలచెరువు గ్రామంలో కన్నప్ప గారి గంగ మునిరెడ్డి పూరిల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో గురువారం దగ్ధమైంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని రాయలచెరువు





గ్రామానికి చెందిన గంగ మునిరెడ్డి గురువారం ఉదయం వ్యవసాయ పనుల నిమిత్తం సొంత పొలంలో కి వెళ్లారు. ఉదయం సుమారు పది గంటల ప్రాంతంలో ఇంటి పైకప్పు నుంచి మంటలు రావడంతో చుట్టుపక్కల వారు గుర్తించి కేకలు వేయడంతో గ్రామస్తులు మంటలను అదుపు చేయగలిగారు. ఈలోపు ఇంట్లో ఉన్న దుస్తులు బియ్యము నిత్యవసర సరుకులు వ్యవసాయ పంటలకు వినియోగించుకోవడానికి తెచ్చిన ఎరువులు పూర్తిగా కాలి బూడిదయ్యింది. మాజీ సర్పంచ్ మురగయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి గృహ నిర్మాణ నికి తమ వంతు సహాయం చేస్తామని భరోసానిచ్చారు. తమ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరారు


## అనారోగ్య బాధలు తాళలేక పురుగుల మందు సేవించి వ్యక్తి మృతి



ప్రజాభూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ
తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలం నీర్‌పాకోట వైసీ కాలనీలో అనారోగ్య సమస్యలతో తీవ్రంగా బాధపడుతున్న ఓ వ్యక్తి పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన చోటుచేసుకుంది. చికిత్స నిమిత్తం ఆసుపత్రులకు తరలించినప్పటికీ ప్రాణాలు దక్కక మరణించాడు. పోలీసుల వివరాల మేరకు, నీర్‌పాకోట వైసీ కాలనీకి చెందిన కిన్నర గణేష్ (42) గత నాలుగు సంవత్సరాలుగా రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టే వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ వ్యాధి కారణంగా కాళ్లు వాపు రావడం, తీవ్ర నొప్పితో ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉండేవాడు. ఈ క్రమంలో జూన్ 24 రాత్రి భోజనం చేసి నిద్రకు వెళ్లిన గణేష్, తెల్లవారుజామున ఇంటి ముందు వాంతులు చేసుకుంటూ కనిపించాడు. కుటుంబ సభ్యులు అడగగా, అనారోగ్య బాధలు, వైద్య ఖర్చులు భరించలేకపోవడం, కుటుంబానికి భారంగా మారాననే ఆవేదనతో పురుగుల మందు సేవించినట్లు తెలిపాడు. వెంటనే కుటుంబ సభ్యులు అతడిని శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించగా, అక్కడి వైద్యుల సూచన మేరకు తిరుపతిలోని ఎస్వీఆర్ఆర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం ఉదయం పరిస్థితి విషమించి మృతి చెందాడు. వైద్యులు గణేష్‌ను మృతుడిగా ప్రకటించారు. మృతుడి కుటుంబ సభ్యులు బి.ఎన్. కండ్రిగ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, మరణంపై ఎవరిపైనా అనుమానం లేదని, ఫిర్యాదు మేరకు స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ హరిప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని తెలిపారు

## అక్రమ సంపాదనకు పాల్పడుతున్న సంకల్ప కోచింగ్ సెంటర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి :ఎస్ఎఫ్ఐ


ప్రజాభూమి పోరుమామిళ్ల :
ప్రభుత్వ అనుమతులు లేకుండా నడుపుతున్న సంకల్ప కోచింగ్ సెంటర్ పై చర్యలు తీసుకోవాలని గురువారం పోరుమామిళ్ల మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం మండల విద్యాశాఖ అధికారి ఓబులేసు కి వినతి పత్రం అందజేసిన




ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాల సుమంత్, వీరపోగు రవి మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకున్నా మూడో తరగతి నుండి ఏడో తరగతి వరకు ఎలాంటి మౌలిక సదుపాయాలు లేని సంకల్ప కోచింగ్ సెంటర్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి అని వారన్నారు. చదువుని వ్యాపారంగా మార్చుకున్న యాజమాన్య ప్రవర్తన విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే విధంగా ఉందని వారన్నారు. ప్రభుత్వ బడుల్లో విద్యను బోధించాల్సిన ఉపాధ్యాయులే తెర వెనకాల ఉండి సంకల్ప కోచింగ్ సెంటర్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి నయవంచన చేసి వేల రూపాయలు వసూలు చేస్తున్న పరిస్థితి నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని విశ్వ ప్రయత్నాలు చేస్తుంటే మరోపక్క పోరుమామిళ్ల లో అదే ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రభుత్వ జీతం తీసుకుంటూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమ సంపాదనకు పాల్పడడం కోసం ఇలా కోచింగ్ సెంటర్ల పేరుతో వేల,లక్షల రూపాయలు దోపిడీ చేయడం నేరమని వారన్నారు.

## పోరుమామిళ్లలో ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని పరిశీలించిన బీజేపీ నాయకులు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని విజ్ఞప్తి

ప్రజాభూమి పోరుమామిళ్ల :
మండలంలోని వివిధ పోలింగ్ బూత్‌లలో కొనసాగుతున్న ఎస్ ఐ ఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమాన్ని పోరుమామిళ్ల మండల భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు



బూత్‌ల వారీగా జరుగుతున్న ఓటర్ల నమోదు, సవరణల ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. కేంద్రానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ప్రక్రియ సజావుగా సాగేందుకు బీజేపీ తరపున బూత్ లెవెల్ అసిస్టెంట్స్ బి ఎల్ ఎ 2 ఎల్లప్పుడూ పూర్తి సహకారం అందిస్తారని నాయకులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి రమణాచారి, మండల అధ్యక్షుడు నాగేంద్ర, ప్రధాన కార్యదర్శి దుల్ల శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ మోర్చా నాయకుడు తమ్మిశెట్టి రమణ, వైస్ ప్రెసిడెంట్ చెన్నయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీ యూరియా పంపిణీ చేసిన చైర్మన్ భాస్కర్ ముదిరాజ్

ప్రజా భూమి ప్రతినిధి :తొట్టంబేడు
ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు సబ్సిడీపై యూరియా అందించేందుకు తొట్టంబేడు మండలం తంగేళ్లపాలెం సింగిల్ విండో సహకార బ్యాంక్ ముందుకు వచ్చింది. శ్రీకాళహస్తి



నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు బ్యాంక్ చైర్మన్ భీమల భాస్కర్ ముదిరాజ్ తెలిపారు. గురువారం బ్యాంక్ ఆవరణలో 105 టన్నుల యూరియా, అంటే దాదాపు 2,400 బస్తాలను బ్యాంకుకు తెప్పించారు. గురువారం 260 బస్తాల యూరియాను రైతులకు పంపిణీ చేశారు.ఆన్‌లైన్,ఓటీపీ సమస్యల కారణంగా కొంత ఆలస్యమవుతున్నప్పటికీ, రైతులు సమన్వయం పాటించి యూరియా తీసుకెళ్లాలని చైర్మన్ కోరారు. ఈ సందర్భంగా రైతులకు సకాలంలో ఎరువులు అందజేయడమే మా బ్యాంక్ లక్ష్యం అని దళారుల బెడద లేకుండా, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే నాణ్యమైన యూరియాను అందిస్తున్నాం. ఖరీఫ్‌లో పంటలకు అవసరమైన ఎరువుల కోసం రైతులు ఇబ్బంది పడకుండా ముందస్తు చర్యలు తీసుకున్నాం. ప్రతి రైతు బ్యాంక్ ద్వారా అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సీఈఓ చిరంజీవిరెడ్డి, ఏఈఓ సురేందర్ రెడ్డి, బ్యాంకు సిబ్బంది రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చిన్ననాటి స్నేహితుడి గృహప్రవేశానికి హాజరైన మాజీ ముఖ్యమంత్రి

ప్రజా భూమి ప్రతినిధి
రామచంద్రపురం
ఎంత ఎత్తుకు ఎదిగినా చిన్ననాటి స్నేహాన్ని మరవని మాజీ ముఖ్యమంత్రి బిజెపి నేత నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి తన స్నేహితుడు రామచంద్రాపురం మండల మాజీ ఎంపీపీ





అత్తూరు దామోదర్ రెడ్డి నూతన గృహ ప్రవేశం ఆహ్వానానికి ముగ్దుడై హాజరయ్యారు. రామచంద్రపురం మండలం గంగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ అత్తూరు దామోదర్ దంపతుల షష్టిపూర్తి మరియు గృహప్రవేశం పండుగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమాలకు మాజీ ముఖ్యమంత్రి బిజెపి నేత నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి చిన్ననాటి స్నేహాన్ని గుర్తు చేసుకుంటూ దామోదర్ రెడ్డి దంపతులను దుస్సాలతో సత్కరించి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ఎంత ఎత్తుకు ఎదిగినా చిన్ననాటి స్నేహితులతో అత్యంత ఆప్తులుగా ఆప్యాయంగా భేదభావాలు లేకుండా ఇప్పటికీ స్నేహానికి అపూర్వమైన విలువనిచ్చే స్నేహితుడు మా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బడికి రాని పిల్లలపై ఆరా!

### ఇంటింటికి వెళ్లిన ఎంఈఓ, ముని సుబ్రమణ్యం

ప్రజా భూమి ప్రతినిధి
బుచ్చినాయుడు కండ్రిగ
తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలోని ఆది లక్ష్మయ్య గిరిజన కాలనీలో ఉన్న పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి ఎ. ముని సుబ్రహ్మణ్యం సందర్శించారు. ఈ





సందర్భంగా పాఠశాలలో పలువురు విద్యార్థులు తరచూ గైర్హాజరవుతున్న విషయాన్ని గమనించిన ఆయన, ప్రధా నోపాధ్యాయురాలు శ్రీమతి వల్లెమ్మతో కలిసి గైర్హాజరైన విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. వి ద్యార్థులను ప్రతిరోజూ క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలని, విద్యే భవిష్యత్తుకు బాటలు వేస్తుందని తల్లిదండ్రులకు వివరించారు. చదువు యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ ప్రతి విద్యార్థి తప్పనిసరిగా విద్యాభ్యాసం కొనసాగించేలా సహకరించాలని కోరారు. అలాగే విద్యార్థుల హాజరు శాతాన్ని మెరుగుపరచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రధానోపాధ్యాయురాలికి సూచించారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించిన ఎంఈఓ, విద్యార్థులకు అందజేస్తున్న శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ వివరాలను తనిఖీ చేశారు. కిట్ల పంపిణీకి సంబంధించిన అక్విటెన్స్ రిజిస్టర్లు, డెలివరీ చలానాలను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## వృద్ధుల కళ్లలో వెలుగు నింపిన గివింగ్ హాండ్స్ ఫౌండేషన్ , వాసన్ ఐ కేర్ ఆసుపత్రి

ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు
తొట్టంబేడు మండలంలోని బంగారమ్మ కాలనీ గుడి దగ్గర ఉన్న గివింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఓల్డ్ ఏజ్ హోమ్‌లో ఉచిత నేత్ర వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ డాక్టర్ ఎం. వరలక్ష్మి, ప్రెసిడెంట్ సాయి దీపిక ఆధ్వర్యంలో వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించారు. నెల్లూరు వాసన్ ఐ కేర్ హాస్పిటల్ సీనియర్ మార్కెటింగ్ మేనేజర్ కృష్ణ నరేష్, తిరుపతి వాసన్ ఐ కేర్ హాస్పిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ శ్రీనివాసులు, డాక్టర్ ఆప్తమెట్రిస్ట్ అంబిక, ఏఆర్ టెక్నీషియన్లు మంజు మరియు శ్రీదేవి పాల్గొని వృద్ధులకు




కంటి పరీక్షలు చేసి అవసరమైన వైద్య సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులు మరియు సిబ్బంది వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. వృద్ధులకు ఆరోగ్య సేవలు అందించడం ఎంతో ఆనందంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. సమాజ సేవలో భాగంగా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని చెప్పారు.

# ప్రజాభూమి

జనరల్

శుక్రవారం, జూన్ 26, 2026 **12**


# ఈ నెల 27న ఎంఎస్ఎంఈ మహోత్సవ్!

- అంతర్జాతీయ ఎంఎస్ఎంఈ దినోత్సవం రోజున మెగా మేళా
- యువ మేధకు అనుభవం తోడైతే అద్భుతాలే
- ఔత్సాహికులు, పారిశ్రామికవేత్తలు అందరూ ఒకే వేదికపైకి
- మీడియా సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:
ఈ నెల 27వ తేదీన అంతర్జాతీయ ఎంఎస్ఎంఈ దినోత్సవం సందర్భంగా ఎనికేపాడులోని ఆర్‌టీఐహెచ్ లో ఎంఎస్ఎంఈ ఉత్సవ్-2026ను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.కలెక్టర్ లక్ష్మీశ గురువారం కలెక్టరేట్ శ్రీ ఏపీఎస్ రెడ్డి హాల్‌లో ఆర్‌టీఐహెచ్-విజయ వాడ సీఈవో జి.కృష్ణన్, ఏపీ ఎంఎస్ఎంఈ ఇండస్ట్రీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి.దుర్గాప్ర సాద్, జేఆర్‌డీ టాటా ఐలా ఛైర్మన్ టి.వినోద్ బాబు, ప్రకాస స్పెక్ట్రో కాస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ టి.పార్థసారథి, జిల్లా పరిశ్రమల అధికారి ఎం.మధుతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మా ట్లాడుతూ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) రాష్ట్ర, దేశ ఆర్థికాభివృద్ధికి కీలకమైన శక్తిగా నిలుస్తున్నాయని.. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను సృష్టించి నిరుద్యోగ సమస్యను తగ్గిస్తున్నాయని పేర్కొన్నారు. స్థానిక వనరులు, నైపుణ్యాలను వినియోగించి స్వయం ఉపాధి, పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పడుతూ దేశ జీడీపీ వృద్ధిలో ఎంఎస్ఎంఈలు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయని వివరించారు. ఈ నేపథ్యంలో యువ మేధస్సును పరిశ్రమల స్థాపన దిశగా నడిపించేందుకు.. ఆసక్తి ఉన్న యువతకు, అనుభవమున్న పారిశ్రామికవేత్తలు మార్గదర్శకు లుగా నిలిచేందుకు ఈ మేళా మంచి వేదికగా నిలుస్తుందన్నారు. యువతను చైతన్యపరి చేందుకు.. వారు ఉన్నత పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా చేయిపట్టి నడిపించేందుకు ఈ మేళా ఉపయోగపడుతుందన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు తమ ఆలోచనలకు కార్యరూపమిచ్చి ఉత్పత్తులను స్టాళ్లలో ప్రదర్శించనున్నట్లు తెలిపారు. మనం ఇచ్చే గోరంత చేయూత కొండంత బలమిస్తుం దన్నారు. ఈ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాలో ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త కార్యక్రమాన్ని విజయవంతంగా అమలుచేస్తున్నామని, ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులను అభివృద్ధి చేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. ఈ మేళాలో ప్రతిఒక్కరూ భాగస్వాములై, యువతను, వారి కొత్త ఆలోచలను ప్రోత్సహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.




# రోగులకు మెరుగైన సేవలే లక్ష్యంగా పని చేయాలి

## -జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ






మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి
మచిలీపట్నం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో సేవల నాణ్యత పెంపు, పారదర్శక పరిపాలన, క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వైద్యులు, వైద్య సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వహణ, పరిపాలనా విధానాలు, సమస్యలు, రోగులకు అందుతున్న సేవలపై చర్చించారు. సమస్యలను అధికారిక మార్గాల ద్వారా పరిష్కరించుకోవాలని, ప్రతి ఫైలు ఈ-ఆఫీస్ ద్వారానే నిర్వహించాలని, మాన్యువల్ ఫైళ్లకు ఆస్కారం ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తూ రోగులకు ఉత్తమ సేవలు అందించేందుకు సమష్టిగా కృషి చేయాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో ఎవరైనా ఇబ్బందులు ఎదుర్కొంటే నేరుగా తనను కలిసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.ప్రభుత్వ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, కొనుగోళ్ల ప్రక్రియలో జెమ్ (Government e Market place–GeM), ఈ-ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్స్ ద్వారానే వ్యవహరించాలని సూచించారు. నిబంధనల ఉల్లంఘనను ఏమాత్రం సహించబోమని హెచ్చరించారు.

ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది అందరూ ఒక జట్టుగా పనిచేస్తూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ కోరారు. ఆసుపత్రి అభివృద్ధి, సిబ్బంది సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని సూచిం చారు. సమావేశంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ టి లీల ప్రసాద్, డాక్టర్ జి భానుమూర్తి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బోయిన వెంకట కృష్ణమరాజు, లింగం విజయ్, భూపతి త్రిపుర, విక్కుర్తి సాయిబాబు, ఎండి బాషి, ఇతర వైద్యులు, పరిపాలన విభాగం అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మచిలీపట్నం సరికొత్త రికార్డు..

# మంగినపూడి తీరాన 63 అడుగుల మట్టి గణనాథుడు





మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి
భారీ విగ్రహం ఏర్పాటుపై నగర ప్రముఖులతో మంత్రి కొల్లు రవీంద్ర కీలక సమావేశంమచిలీపట్నం తీర ప్రాంతం మరో చారిత్రాత్మక ఘట్టానికి సిద్ధమవుతోంది. కృష్ణా జిల్లా ప్రజల ఆరాధ్య దైవం, విఘ్నేశ్వరుని అత్యంత భారీ స్థాయిలో, పర్యావరణ హితంగా ప్రతిష్ఠించేందుకు సన్నాహాలు మొదలయ్యాయి. మంగినపూడి సముద్ర తీరాన ఏకంగా 63 అడుగుల ఎత్తు తో మట్టి గణనాథుడిని ఏర్పాటు చేయాలని నిర్ణ యించడం ఇప్పుడు స్థానికంగా ఆసక్తిని, ఉత్సా హాన్ని రేకెత్తిస్తోంది.సమన్వయంతో సాగుతు న్న ఏర్పాట్లుఈ బృహత్తర కార్యాన్ని అత్యంత వైభ వంగా, ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు మంత్రి కొల్లు రవీంద్ర ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగానే, నగ రంలోని ప్రముఖులు, భక్తులు, మరియు స్వచ్ఛం ద సంస్థల ప్రతినిధులతో ఆయన కీలక సమావే శం నిర్వహించి, కార్యాచరణను ఖరారు చేశారు.ఈ కార్యక్రమ విశేషాలు: పర్యావరణహితం: పర్యావరణానికి ఎటువంటి హాని కలగ కుండా, పూర్తిగా మట్టితోనే ఈ భారీ విగ్రహాన్ని రూపొం దించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం.
ప్రాంతీయ ప్రతిష్ఠ: 63 అడుగుల ఎత్తుతో రూపొందనున్న ఈ గణనాథుడు, మచిలీపట్నం పర్యాటక, ఆధ్యాత్మిక రంగాల్లో మరో మైలురా యిగా నిలవనుంది.
ప్రజా భాగస్వామ్యం: ఈ మహా కార్యాన్ని ప్రజలందరి సహకారంతో విజయవంతం చేయాలని, వినాయక చవితి ఉత్సవాలను అందరూ కలిసి ఘనంగా జరుపుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. "మంగినపూడి తీరంలో ఏర్పాటు చేయనున్న ఈ గణనాథుడి విగ్రహం కేవలం పూజలకు మాత్రమే పరిమితం కాకుండా, ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా మచిలీపట్నం ఖ్యాతిని పెంచుతుంది. ఈ ప్రయత్నంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి."— కొల్లు రవీంద్ర, మంత్రి.ఈ ప్రాజెక్టు పట్టణ ప్రజల్లోనే కాకుండా, చుట్టుపక్కల జిల్లాల భక్తుల్లో కూడా భారీ అంచనాలను పెంచుతోంది. వినాయక చవితి నాటికి పనులను పూర్తి చేసి, భక్తులకు కనువిందు చేసేలా అధికార యంత్రాంగం, నిర్వాహకులు సమాయత్తమవుతున్నారు.

# లక్ష్యాల సాధనకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## కలెక్టర్ డీకే బాలాజి



మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి
గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా, మరుగుదొడ్ల నిర్మాణం, అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పన వంటి కార్యక్రమాలను నిర్దేశిత గడువులో పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో గ్రామీణ నీటి సరఫరా విభాగం (ఆర్డబ్ల్యూఎస్), ఐసీడీఎస్ తదితర శాఖల అధికారులతో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా, మరుగుదొడ్ల నిర్మాణం, అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పన వంటి పలు అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంకా మిగిలి ఉన్న 10 గ్రామ పంచాయతీలకు 'హర్ ఘర్ జల్' ధ్రువీకరణ పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే డీటీయూ ఏర్పాటు చేసిన 30 గ్రామ పంచాయతీల్లో 'హర్ ఘర్ జల్' గ్రామాలుగా ప్రకటించేందుకు అవసరమైన మౌలిక లోపాలను గుర్తించి తదుపరి సమావేశానికి నివేదిక సమర్పించాలని సూచించారు.వ్యక్తిగత గృహ మరుగుదొడ్ల (ఐహెచ్‌హెచ్‌ఎల్) నిర్మాణాలను వేగవంతం చేసి పెండింగ్‌లో ఉన్న 511 మరుగుదొడ్లను వెంటనే గ్రౌండింగ్ చేసేలా ఎంపీడీవోలతో సమీక్ష నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సీఎస్‌ఆర్ నిధులతో చేపడుతున్న పనులకు సంబంధించిన బకాయి చెల్లింపులను త్వరితగతిన విడుదల చేయించేందుకు బీపీసీఎల్ సంస్థతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. మల్లం పూడి నీటి సరఫరా పథకంలో ఓహెచ్ ఎస్‌ఆర్ స్థానంలో జీఎల్ఎస్‌ఆర్ నిర్మాణానికి అవసరమైన పరిపాల నా మార్పులు వెంటనే పూర్తి చేసి టెండర్ ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశిం చారు.స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ మంజూరు చేసిన సామూహిక మరుగుదొడ్ల నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలని, ఇంకా ప్రారం భం కాని అన్ని కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌ల పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. గరాలదిబ్బ, పెద్దపట్నం, భోగిరెడ్డిపాలెం తదితర ప్రాంతాల్లో మంజూరైన సామూహిక మరుగుదొడ్ల నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని సూచిం చారు. అదేవిధంగా జిల్లాలో 100 సామూహిక ఇంకుడు గుంతల ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలను స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్‌కు వెంటనే పంపించాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు.సమావేశంలో గ్రామీణ నీటి సరఫరా విభాగం కార్యనిర్వహణాధికారి సోమశేఖర్, ఐసిడిఎస్ పిడి ఎంఎన్ రాణి, డివిజన్లు, మండలాల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



# అర్సేపల్లిలో 'రైతన్న మీకోసం'..

## ఇంటింటికీ వెళ్లిన వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి
మచిలీపట్నం మండలం అర్సేపల్లి రైతు సేవా కేంద్రం (RSK) పరిధిలో గురువారం (జూన్ 25, 2026) 'రైతన్న మీకోసం' కార్యక్రమం విస్తృతంగా జరిగింది. కృష్ణా జిల్లా జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ (జేడీఏ) జ్యోతిరమణి, అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీఏ) రమాదేవి, వ్యవసాయ అధికారి (AO) రామకుమార్, అగ్రికల్చర్ అసిస్టెంట్ పూజిత తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఉన్నతాధికారులు స్వయంగా అర్సేపల్లిలోని పలు రైతు గృహాలను సందర్శించి, 'రైతన్న మీకోసం' రంగుల కరపత్రాలను (పాంప్లెట్లను) ఇంటింటా పంపిణీ చేశారు. రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తోందని ఈ సందర్భంగా అధికారులు రైతులకు వివరించారు.ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి..ప్రభుత్వం అందించే అన్ని రకాల పథకాలకు అర్హత లభించాలంటే ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని జాయింట్ డైరెక్టర్ జ్యోతిరమణి సూచించారు. ప్రతి ఒక్కరూ తమ పరిధిలోని వ్యవసాయ అసిస్టెంట్ వద్ద రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలి.దీనివల్ల రాయితీ (సబ్సిడీ)పై విత్తనాలు, ఎరువులు, ఆధునిక వ్యవసాయ పనిముట్లు పొందడానికి వీలవుతుంది. ఎల్ నినో సవాళ్లను ఎదుర్కొందాంప్రతి 6 లేదా 8 సంవత్సరాలకు ఒకసారి ఎదురయ్యే 'ఎల్ నినో' (వర్షాభావ పరిస్థితుల) ప్రభావాన్ని రైతులంతా కలిసికట్టుగా ఎదుర్కోవాలని అధికారులు పిలుపునిచ్చారు. ఎంతటి ప్రతికూల పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని భరోసా ఇచ్చారు.ముఖ్య సూచన: తక్కువ నీటితో పండే పంటలపై రైతులు దృష్టి సారించాలని, ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా నేలలో తేమను నిల్వ ఉంచుకునేలా ప్రణాళికలు చేసుకోవాలని రైతులతో చర్చించారు.కొత్త యాప్ ద్వారా ఎరువుల కొనుగోలు..యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువుల కొనుగోలు కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విధానాన్ని అధికారులు రైతులకు వివరించారు. రైతులు 'ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్స్' (Framework for Fertilizer Sales) యాప్ ద్వారా తమకు అందుబాటులో ఉన్న షాపుల్లో ఎరువులను ఆర్డర్ చేసుకోవాలి.ఆ తర్వాత జనరేట్ అయ్యే క్యూఆర్ (QR) కోడ్‌ను సదరు షాప్ యజమానికి చూపించి ఎరువులను సులభంగా కొనుగోలు చేయవచ్చు.ఈ సందర్భంగా స్థానిక రైతులు జేడీ జ్యోతిరమణితో ముచ్చటిస్తూ.. కేంద్ర ప్రభుత్వం ఎరువుల కొనుగోలు కోసం ఈ సరికొత్త యాప్‌ను అందుబాటులోకి తీసుకురావడం చాలా సంతోషదాయకమని, దీనివల్ల సమయం వృధా కాకుండా పారదర్శకత పెరుగుతుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది, స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మొహరం వేడుకలు ప్రశాంతంగా నిర్వహించాలని

## దొరిగల్లు, నాగల గుబ్బల ప్రజలకు అవగాహన

### ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలి: సీఐ శివరాముడు

ప్రజాభూమి, ముదిగుబ్బ



శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకుమొహరం వేడుకలను జనజీవనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ముదిగుబ్బ సీఐ శివరాముడు సూచించారు. గురువారం దొరిగల్లు, నాగలగుబ్బల గ్రామాల్లో పర్యటించి గ్రామ పెద్దలు, నిర్వాహకులతో సమావేశమై పలు సూచనలు, సలహాలు అందిం చారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. మొహరం వేడుకలు సామరస్య వాతావరణంలో జర గాలని, అన్ని వర్గాల ప్రజలు పరస్పర సహకారంతో కార్యక్రమాలు నిర్వహించుకోవాలనికోరారు. వేడుకల సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరూ పాల్పడరాదని సూచిం చారు. ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమా చారం అందించాలని కోరారు. మొహరం వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు పోలీసు శాఖ అన్ని విధాలా చర్యలు చేపడుతోందని పేర్కొ న్నారు. ఎలాంటి గొడవలు, వివాదాలు లేదా శాంతిభద్రతలకు భంగం కలిగించే సంఘటనలు జరిగినా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ శివరాముడు హెచ్చరించారు. గ్రామ పెద్దలు, యువకులు పోలీసులకు సహకరించాలని సీఐ పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ ఆస్తి ధ్వంసం.. పోలీసుపై దాడి

## ప్రధాన నిందితుడు అరెస్ట్.. కోర్టుకు రిమాండ్

ప్రజాభూమి, ముదిగుబ్బ



గ్రామపంచాయతీ తాగునీటి బోరును ధ్వంసం చేయడంతో పాటు విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందిపై దాడి చేసిన వ్యక్తిని ముదిగుబ్బ పోలీసులు అరెస్ట్ చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం బ్రహ్మదేవరమర్రి గ్రామానికి చెందిన నంద్యాల చంద్ర మోహన్ ను బుధవారం అదుపులోకి తీసుకుని న్యాయస్థానంలో హాజరుపరిచినట్లు పోలీసులు తెలిపారు.పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. బ్రహ్మదేవరమర్రి గ్రామంలోని పంచాయతీ తాగునీటి బోరు వద్దకు వెళ్లిన చంద్ర మోహన్ రాళ్లతో బోరు భాగాలను ధ్వంసం చేయడమే కాకుండా విద్యుత్ వైర్లను కూడా పీకివేశాడు. ఈ ఘట నను గమనించిన గ్రామస్థులు కారణం అడగగా వారిపై దుర్భాషలాడుతూ, అడ్డుకుంటే ప్రాణాలు తీస్తానంటూ బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. గ్రామస్థుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనపై విచారణ కోసం పోలీసు సిబ్బంది చంద్ర మోహన్ ఇంటికి వెళ్లి స్టేషన్‌కు రావాలని సూచించగా, అతడు పోలీసులను దుర్భాషలాడి విధులకు ఆటంకం కలిగించినట్లు తెలిపారు. అంతేకాకుండా హెడ్ కానిస్టేబుల్ గణేష్ కుమార్‌పై దాడి చేసి గాయపరిచినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ముదిగుబ్బ పోలీస్ స్టేషన్‌లో వేర్వేరు కేసులు నమోదు చేసి నిందితుడి కోసం గాలింపు చేపట్టారు.ఇన్‌స్పెక్టర్ జి.శివరాముడు ఆధ్వర్యంలో అందిన విశ్వసనీయ సమాచారం మేరకు దొరిగల్లు గ్రామం మూడు రోడ్ల కూడలి వద్ద పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దల సమక్షంలో చంద్ర మోహన్‌ను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. అనంతరం అతడిని వైద్య పరీక్షల అనంతరం న్యాయస్థానంలో హాజరుపరిచినట్లు తెలిపారు.పోలీసుల విచారణలో చంద్ర మోహన్‌పై గతంలో కూడా కేసు నమోదై ఉన్నట్లు వెల్లడైంది. కదిరి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2017లో జరిగిన మోటార్ సైకిల్ ప్రమాదానికి సంబంధించి అతనిపై కేసు ఉన్నట్లు గుర్తించారు.ప్రస్తుతం ముదిగుబ్బ (యూజీ) పోలీస్ స్టేషన్‌లో ప్రభుత్వ ఆస్తి ధ్వంసం, బెదిరింపులు, విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై దాడి తదితర అభియోగాల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ జి. శివరాముడు తెలిపారు. పోలీసులు చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Sri Lakshmi Offset Printers, R.S. No.268/2;D.No. 8/180,Surampalli Village, Gannavaram Mandalam, Krishna district, Andhra Pradesh and Published from D.NO. 32-26-85/6, MSR Street Marutinagar, Eluru Road, Vijayawada-520004,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677



## శ్రీ త్రిముఖ ప్రసన్న దుర్గా దేవి అమ్మ వారి ఆలయానికి కంబాల ఆర్థిక సహాయం

**ప్రజాభూమి ప్రతినిధి-ఎటపాక**

మండలం పరిధిలోని నెల్లిపాక గ్రామంలో వెలసిన త్రిముఖ ప్రసన్న దుర్గా దేవి అమ్మ వారి గుడి నిర్మాణం, అభివృద్ధి పనుల కొరకు విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామ సేన అధ్యక్షులు, జగ్గంపేట బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాస్ లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.ఆ లక్ష రూపాయల చెక్కును బీజేపీ రాష్ట్ర నాయకులు నోముల రామారావు ,బీజేపీ మండల అధ్యక్షులు నలజాల శ్యామ్, టీడీపీ సీనియర్ నాయకులు కిలారి వెంకటేశ్వర్లు , టీడీపీ మాజీ మండల అధ్యక్షులు పుట్టి రమేష్ , బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి రవికుమార్ నాయుడులు ఆలయ కమిటీ అధ్యక్షులు తిరువీధుల మల్లికార్జున్ కు గురు వారం అందించడం జరిగింది.ఈ కార్యక్ర మం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

### బంధువుల ఆచూకీ కోసం పోలీసుల విజ్ఞప్తి



**ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట**

కొత్తపేట గ్రామంలోని కౌశిక రోడ్డులో ఉన్న వెంకటరత్నం టిఫిన్ సెంటర్ సమీపంలో గురువారం మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుడి పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదని పోలీసులు తెలిపారు. మృతుడిని ఎవరైనా గుర్తిస్తే లేదా అతని కుటుంబ సభ్యులు, బంధువుల వివరాలు తెలిసిన వారు వెంటనే కొత్తపేట పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు కోరారు. సమాచారం అందించడం ద్వారా మృతుడి కుటుంబ సభ్యులను గుర్తించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సంప్రదించవలసిన నంబర్: ఎస్ఐ, కొత్తపేట పోలీస్ స్టేషన్ (94409 04842). వ్యక్తి వివరాలు తెలిసిన ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## కుంతీ లక్ష్మీ నరసింహస్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవం



**ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు**

పశ్చిమ గోదావరి జిల్లా యలమంచిలి మండలం కొంతేరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ కుంతీ లక్ష్మీ నరసింహస్వామి వారి వార్షిక కళ్యాణం సందర్భంగా గురువారం మధ్యాహ్నం శ్రీ అంతర్వేది లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నుండి అంతర్వేది దేవస్థానం సూపరిండెంట్ విజయ సారథి, అర్చకులు గోవర్ధన లక్ష్మి నరసింహ రాజేష్ మరియు జూనియర్ అసిస్టెంట్ పి.రాంబాబు పట్టు వస్త్రములు శ్రీ స్వామి వారికి కొంతేరు దేవస్థానం తరపున జూనియర్ అసిస్టెంట్ నల్లం రామకృష్ణ, తాత్కాలిక అర్చకులు పూలపల్లి వేణునాథ్ కు అందించడం జరిగినది. ఈకార్యక్రమంలో గ్రామస్థులు, భక్తులు ఘన స్వాగతం పలికి పట్టు వస్త్రములను ఊరేగింపుగా దేవస్థానమునకు తీసుకువచ్చారు.

# వైభవంగా ముత్యాలమ్మ జాతర తీర్థ మహోత్సవాలు

- భారీ అన్నదాన సమారాధన కార్యక్రమం.
- లక్ష్య సాధన కోసం విద్యార్థులకు పెన్నులు పుస్తకాలు పంపిణీ.
- ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు తొగరు మూర్తి.

**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం**

రామచంద్రపురం పట్టణంలో వెలసి ఉన్న శ్రీ ముత్యాలమ్మ జాతర, తీర్థ మహోత్సవాలు ఘనంగా జరిగాయని ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు తొగరు మూర్తి తెలిపారు. ముందుగా ముత్యాలమ్మ అమ్మవారికి ఆలయంలో పూజలు నిర్వహించి జాతర ప్రారంభించారు. అనంతరం తీన్మార్ డప్పు లతో,గరగల నత్యాలతో,చిన్నారుల సంప్రదాయా కోలాటాలతో, బాణా సంచాలతో వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. ప్రతీ గడపకు అమ్మవారి ఆశీర్వాదం అందించారని మూర్తి పేర్కొన్నారు. శ్రీ ముత్యాలమ్మ ఆలయం నుంచి నుంచి రైల్వే



స్టేషన్, ఆర్టిసి కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు మీదుగా రాజగోపాల్ సెంటర్ లో ముత్యాలమ్మ ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు తొగరు మూర్తి ఇంటి వద్దకు చేరుకుని తమ కుటుంబీకులకు ముత్యాలమ్మ ఆశీర్వాదాలు అందించారని పేర్కొన్నారు.ఊరేగింపులో పాల్గొన్న భక్తులకు, ప్రజలకు మూర్తి శీతల పానీయాలు అందించారు. తీర్థం పురస్కరించుకుని ఆలయం వద్ద మధ్యాహ్నం 11 గంటల నుంచి అన్నదాన కార్యక్రమాన్ని తొగరు మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణ పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు.

**విద్యార్థులకు పెన్నులు పుస్తకాలు పంపిణీ.**



ఈ సందర్భంగా తొగరు మూర్తి మాట్లాడుతూ 2007వ సంవత్సరం నుంచి ప్రతీ సంవత్సరం ముత్యాలమ్మ తీర్థం సందర్భంగా భక్తులకు అన్నదానం చేస్తున్నానని అలాగే రామచంద్రపురం నియోజవర్గ విద్యార్థిని విద్యార్థులు వారి లక్ష సాధనలో ఉన్నత శిఖరాలు సాధించాలనే ఉద్దేశంతో సరస్వతి దేవి పూజలు నిర్వహించి పుస్తకాలు పెన్నులు అందజేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్రి గణపతి, కొమరగిరి వెంకటరమణ,రెడ్డి కృష్ణ, మద్దెల అశోక్, నరసింహమూర్తి,తొగరు బ్రహ్మాజీ,నాగబాబు,అన్యం మధు,నాగమణి లక్ష్మి అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## తుపాన్ బాదితులను అన్ని విధాలుగా ఆడుకుంటాం : రాష్ట మంత్రి కొలుసు పార్ధసారధి

**ప్రజాభూమి ప్రతినిధి - నూజివీడు**

ఇటీవల కురిసిన వర్షాలకు గాలి తుఫాన్ కు దెబ్బతిన్న ఇళ్లకు వాటి మరమ్మతులకు షెడ్ పై రేకులకు సొంత నగదు వెచ్చించి రేకుల అందిస్తానని రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు కొలుసు పార్థసారథి హామీ ఇచ్చారు. గత 21వ తేదీన నూజివీడు మండలం పాత రావిచర్ల గ్రామంలో కురిసిన వర్షాలకు గాలి తుఫానుకు దెబ్బతిన్న సుమారు. 12 ఇళ్లను సందర్శించి వాటి వివరాలను తెలుసుకొని కుటుంబ యోగ క్షేమాలు తెలుసుకొని ఇళ్ల మరమ్మత్తులకు కావలసిన రేకులను అందిస్తానని హామీ ఇచ్చిన మంత్రివర్యులకు బాధితులు తమ కృతజ్ఞతలు హర్షాన్ని వ్యక్తం చేశారు. మరియు తోపుడుబండ్లపై ఇడ్లీ వ్యాపారం, చేపల వ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న కొండ శ్రీనివాస్, పసుపులేటి తిరుమలరావు లకు తమ సొంత నగదు చెల్లించి తోపుడుబళ్లను అందజేస్తానని హామీ ఇచ్చిన మంత్రివర్యులు. బాధితులకు కావలసిన నిత్యవసర సరుకులు మరియు ప్రభుత్వం నుండి వచ్చే వివిధ పథకాలు



ఇతర సదుపాయాలు వెంటనే అందజేయాలని రెవెన్యూ అధికారులు ఆదేశించిన మంత్రి. బాధిత కుటుంబాలు ఇళ్లు నిర్మించుకోవడానికి ఆశక్తి కల్గిన వారికి వెంటనే ఇల్లు మంజూరు చేసి పక్కా ఇల్లు నిర్మించాలని అధికారులకు ఆదేశించిన మంత్రివర్యులు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కే, శ్రీనివాస్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్, వేణు,వై, శ్రీనివాస్, గ్రామ మాజీ సర్పంచ్ ఎంపీటీసీ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి ఆశీసులతో అందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలి : మంత్రి కొలుసు పార్ధసారధి



**ప్రజాభూమి ప్రతినిధి - నూజివీడు**

ముసునూరు మండలం గోపవరం గ్రామంలో నీలపాలవారి ఇలవేల్పు శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ తల్లి జాతర సందర్భంగా రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ముఖ్యఅతిథిగా హాజరు అయ్యి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా వేద పండితులు,గ్రామస్తులు ఆలయ సభ్యులు మంత్రికి ,మేల తాలాలతో ఘనస్వాగతం పలికారు. ఆలయ పెద్దలు అమ్మవారి తీర్థ ప్రసాదాలను మంత్రికి అందజేసారు. ఆలయ కమిటీ సభ్యులు, మంత్రివర్యులను ఘనంగా సత్కరించారు. అమ్మవారికి మంత్రివర్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని దేవాలయాల్లో, భక్తులతో కళ కళలాడి, దేవాలయాలకు పూర్వ వైభవం తీసుకురావాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.ఆలయ అభివృద్ధికి, సంస్కృతి సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఆలయాలు భారతీయ సంస్కృతికి, సంప్రదాయాలకు పునాదులు దేవాలయాలు ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి ఇలాంటి జాతరలు ఆధ్యాత్మిక చైతన్యం కలిసివస్తే సమగ్ర అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. రాష్ట్రంలో ప్రజలంతా అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, ప్రత్యేక పూజలు చేశామన్నారు. రాష్టంలో వర్షాలు సకాలంలో కురిసి రైతులంతా పాడి పంటలతో తుల తూగి, సుఖవంతమైన, ఆరోగ్యవంతమైన, జీవితం గడపాలని గంగమ్మ తల్లిని ప్రార్థించానన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ పాలకవర్గం సభ్యులు,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జి, రఘు, వేణు, యూ, గణేష్,కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, భక్తులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పెదవేగి ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలో అదనపు ప్లాంట్‌కు కృషి : ఎమ్మెల్యే చింతమనేని భరోసా

**ప్రజాభూమి - ఏలూరు**

పెదవేగి ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలో అదనపు ప్లాంట్ నిర్మాణం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.ఏలూరు జనసేన ఇన్‌చార్జ్ రెడ్డి అప్పలనాయుడు ఆధ్వర్యంలో ఐఎఫ్టీయూ, కార్మిక సంఘాల నాయకులు ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు.అదనపు ప్లాంట్ ఏర్పాటు ద్వారా 700 మందికి పైగా ఉపాధి అవకాశాలు కలగడంతో పాటు ఆయిల్ పామ్ రైతులకు నాణ్యమైన సేవలు, మెరుగైన ధరలు లభిస్తాయని నాయకులు తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ పనులు వేగవంతం చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం జూన్ 28న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమం పోస్టర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించి, 0--5 సంవత్సరాల చిన్నారులందరికీ పోలియో




చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు.ఇదే సందర్భంగా ఇచ్ఛాపురం నుంచి తిరుమల వరకు సైకిల్ యాత్ర చేస్తున్న దివ్యాంగ టీడీపీ కార్యకర్తను ఎమ్మెల్యే అభినందించారు.

## దేశ ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి అధ్యాయం - ఎమర్జెన్సీకి 51 ఏళ్లు: పాలూరి సత్యానందం



**ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట**

దేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఎమర్జెన్సీ ఒక చీకటి అధ్యాయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం పేర్కొన్నారు. 1975 జూన్ 25న అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ దేశంలో అత్యవసర పరిస్థితిని ప్రక టించి, 21 నెలలపాటు పౌర స్వేచ్ఛలను హరించారని విమర్శించారు. ఎమర్జెన్సీ సమయంలో రాజకీయ ప్రత్యర్థులను జైలుకు పంపడం, పత్రికా స్వేచ్ఛపై ఆంక్షలు విధించడం, ప్రజాస్వామ్య విలువలకు విఘాతం కలిగించడమే జరిగిందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడిన మహనీయులకు ఈ సందర్భంగా నివాళులర్పించారు. రాజ్యాంగంపై జరిగిన దాడిని గుర్తు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం జూన్ 25ను “సంవిధాన్ హత్యా దివస్ గా అధికారికంగా నిర్వహిస్తోందని సత్యానందం తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడటంలో ప్రజల పాత్ర ఎప్పటికీ కీలకమని ఆయన పేర్కొన్నారు.

## గంజాయి రహిత తిరుపతి జిల్లా లక్ష్యంగా పోలీసుల అవగాహన కార్యక్రమం

### డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదంతో యువతలో చైతన్యం రావాలి

**ప్రజా భూమి ప్రతినిధి-రేణిగుంట.**

రేణిగుంట జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు రేణిగుంట డిఎస్పి శ్రీనివాసరావు పర్యవేక్షణలో, ఈగల్ సెల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, గాజులమణ్యం సీఐ మంజునాథరెడ్డి, ఎస్సై హర్షిత మరియు పోలీస్ సిబ్బంది కలిసి గాజుల మన్యం పంచాయతీ పరిధిలోని విబిఆర్ కళాశాలలో గురువారం మధ్యాహ్నం మాదకద్రవ్యాల నిర్మాణంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ యువత భవిష్యత్తును దెబ్బతీసే గంజాయి, డ్రగ్స్ ,మరియు ఇతర మత్తు పదార్థాలపై తిరుపతి జిల్లా పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. యువతను మత్తు వ్యసనాల బారిన పడకుండా కాపాడడం కుటుంబాలను రక్షించడం, ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణమే కార్యక్రమాలు ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే శారీరక మానసిక ఆర్థిక సామాజిక దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదంతో యువతలో చైతన్యం తీసుకువస్తూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని ర్యాలీ నిర్వహించారు. కేవలం అవగాహన కల్పించడమే కాకుండా మత్తు పదార్థాలు వినియోగదారులను గుర్తించి వారిని తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకు రావడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను



అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మత్తు పదార్థాల వినియోగాన్ని త్వరితగతిన గుర్తించేందుకు బయో చెక్ వంటి ఆధునిక స్క్రీనింగ్ కిట్లను వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజుల మన్యం సర్కిల్ ఇన్స్పెక్టర్ మంజునాథరెడ్డి డా. మురళి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్‌లో వినతులు స్వీకరించిన మంత్రి సుభాష్



**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం**

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రామచంద్రపురంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు హాజరై తమ సమస్యలుపై 38 వినతిపత్రాలను స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రజలు వ్యక్తిగత, సామాజిక, సంక్షేమ, మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి అర్జీని స్వయంగా పరిశీలించిన మంత్రి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.ఈసంద్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి త్వరితగతిన పరిష్కారం చూపించడమే ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, వినతులను పారదర్శకంగా స్వీకరించి, వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని మంత్రి పేర్కొన్నారు. ప్రజా సమస్యల ఫిర్యాదుల విభాగం ద్వారా అందిన ప్రతి అర్జీపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం రూరల్ టీడీపీ అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు,కూటమి పార్టీ నాయకులు, వివిధ గ్రామాల నుంచి ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 45 మందికి రూ.32.2 లక్షల సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ.




**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం**

రామచంద్రపురం నియోజకవర్గంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 45 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.32.2 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్,ఆయన తండ్రి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. పేద ప్రజల సంక్షేమం, ముఖ్యంగా ఆరోగ్య పరిరక్షణ విషయంలో ముఖ్యమంత్రి సహాయనిధి కష్టకాలంలో ఆదుకునే ఆపన్నహస్తమని పేర్కొన్నారు.అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఈ సహాయం గొప్ప భరోసానిచ్చే చర్యగా మంత్రి సుభాష్ అభివర్ణించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం సహాయనిధి అందేలా కృషి కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, కూటమి పార్టీ నాయకులు, లబ్ధిదారులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ర్యాలిలో ఘనంగా గోపాల స్వామి వార్షిక దివ్య కళ్యాణ మహోత్సవం

**ప్రజాభూమి ప్రతినిధి-ఆత్రేయపురం**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ర్యాలి గ్రామంలోని శ్రీ జగన్మోహిని కేశవ స్వామి దేవస్థానం క్షేత్రపాల కులు శ్రీ రుక్మిణి సత్యభామ సమేత గోపాల స్వామి వారి వార్షిక దివ్య కళ్యాణ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గురువారం ఉదయం శ్రీ గోపాల స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక అర్చనలు నిర్వహించగా, అమ్మవారికి కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ఆగమ శాస్త్ర సంప్రదాయాల ప్రకారం స్వామి వారిని, అమ్మ వార్లను పెండ్లి కుమారుడు, పెండ్లి కుమార్తెగా అలంకరించి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం శ్రీ స్వామి వారి గ్రామోత్సవం వైభవంగా జరగనుండగా, అనంతరం అంకురార్పణ, అగ్ని ప్రతిష్ఠాపన, ధ్వజారోహణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. తదుపరి వేద మంత్రోచ్ఛారణల నడుమ శ్రీ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవం ఘనంగా జరుపబడ నుంది. కళ్యాణ మహోత్సవం అనంతరం ఆశీర్వచనం, నీరాజనం, మంత్రపుష్పం కార్యక్రమాలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయనున్నట్లు ఆలయ వర్గాలు వెల్లడించాయి. ఈ మహోత్సవాలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపా కటాక్షాలను పొందాలని ఆలయ ఛైర్మన్ మెర్ల నాగేశ్వరరావు, ధర్మకర్తల మండలి సభ్యులు కార్యనిర్వాహణాధికారి విజ్ఞప్తి చేశారు.

## మైనింగ్ క్వారీపై అధికారుల ఆకస్మిక తనిఖీ

### విచారణ పూర్తయ్యే వరకు నిలుపుదల




**ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి**

నరసింగపాలెంలో ఎం. సుధీర్‌కు చెందిన మైనింగ్ క్వారీలో అనధికార బాంబ్ బ్లాస్టింగ్ పై వచ్చిన అభియోగాల నేపథ్యంలో గురువారం మైనింగ్ విజిలెన్స్, రెవెన్యూ శాఖ మరియు పోలీసు శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. క్వారీలో జరుగుతున్న మైనింగ్ కార్యకలాపాలను క్షుణ్ణంగా పరిశీలించిన అధికారులు అభియోగాలపై ప్రాథమిక విచారణ చేపట్టారు. విచారణ పూర్తయ్యే వరకు మైనింగ్ కార్యకలాపాలను నిలిపివేయాలని ఆదేశించారు. అభియోగాలపై సమగ్ర విచారణ నిర్వహించి నివేదికను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు తహసీల్దార్ పి.ఎన్.వి. ప్రసాద్ తెలిపారు. మండల పరిధిలో ఎవరైనా చట్టవిరుద్ధంగా మైనింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మైనింగ్ శాఖ అధికారులు హెచ్చరించారు. తనిఖీల్లో ఈఈ శ్రీనివాస్, మైనింగ్ విజిలెన్స్ అధికారి కె.వి. రమణ, ఏ. శ్రీనివాస్, ఆర్ఐ యునస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

జనరల్ 14

శుక్రవారం 26, జూన్ 2026

## అక్రమ సంపాదనకు పాల్పడుతున్న సంకల్ప కోచింగ్ సెంటర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి ఎస్ఎఫ్ఐ.




ప్రజా భూమి ప్రతినిధి–పోరుమామిళ్ల

ప్రభుత్వ అనుమతులు లేకుండా నడుపుతున్న సంకల్ప కోచింగ్ సెంటర్‌పై చర్యలు తీసుకోవాలని గురువారం పోరుమామిళ్ల మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం మండల విద్యాశాఖ అధికారి ఓబులేసు కి వినతి పత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాల సుమంత్, వీరపోగు రవి మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకున్నా మూడో తరగతి నుండి ఏడో తరగతి వరకు ఎలాంటి మౌలిక సదుపాయాలు లేని సంకల్ప కోచింగ్ సెంటర్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి అని వారన్నారు. చదువుని వ్యాపారంగా మార్చుకున్న యాజమాన్య ప్రవర్తన విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే విధంగా ఉందని వారన్నారు. ప్రభుత్వ బడుల్లో విద్యను బోధించాల్సిన ఉపాధ్యాయులే తెర వెనకాల ఉండి సంకల్ప కోచింగ్ సెంటర్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి నయవంచన చేసి వేల రూపాయలు వసూలు చేస్తున్న పరిస్థితి నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని విశ్వ ప్రయత్నాలు చేస్తుంటే మరోపక్క పోరుమామిళ్ల లో అదే ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రభుత్వ జీతం తీసుకుంటూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమ సంపాదనకు పాల్పడడం కోసం ఇలా కోచింగ్ సెంటర్ల పేరుతో వేల,లక్షల రూపాయలు దోపిడీ చేయడం నేరమని వారన్నారు.

## వేర్వేరు రోడ్డు ప్రమాదం రెండు బైకులు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు



ప్రజా భూమి ప్రతినిధి–పోరుమామిళ్ల

కడప జిల్లా పోరుమామిళ్ల, కలసపాడు మండలం పరిధిలో గురువారం సాయంత్రం వేరువేరు రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మండలంలోని కాల్వకట్ట సమీపంలో వేగంగా వెళ్తున్న రెండు మోటార్ సైకిళ్లు ఒకదానికొకటి బలంగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు.

**అతివేగమే ప్రమాదానికి కారణం**

స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కాల్వకట్ట మలుపు వద్ద రెండు బైకులు అదుపుతప్పి ఒకదానికొకటి నేరుగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాద తీవ్రతకు బైకులపై ప్రయాణిస్తున్న ఇద్దరు రోడ్డుపై పడిపోయి రక్తస్రావంతో తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో కొత్తూరు గ్రామానికి చెందిన 43 సంవత్సరాల వ్యక్తి ఒకరు కాగా, మరొకరు 18 సంవత్సరాల యువకుడిగా గుర్తించారు.

**సకాలంలో స్పందించిన స్థానికులు.. బైకుపైనే ఆసుపత్రికి తరలింపు**

ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పెద్ద ఎత్తున స్పందించారు. క్షతగాత్రుల పరిస్థితి విషమంగా ఉండటంతో 108 అంబులెన్స్ కోసం వేచి చూడకుండా, మానవత్వంతో హుటాహుటిన బైకులపైనే వారిని పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి గవర్నమెంట్ హాస్పిటల్ తరలించారు. అలాగే పిడుగుపల్లి శంకవరం మధ్యన యాక్సిడెంట్ కారు మరియు ఆటో ఢీకొని గాయపడ్డ పోరుమామిళ్ళ మండలం అక్కలరెడ్డి పల్లి గ్రామానికి చెందిన జనసేన క్రియాశీలక సభ్యురాలు ఎక్కులూరి లక్ష్మీ దేవి తీవ్రగాయాలు కావడంతో ఆమెను వెంటనే పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందిస్తున్నారు.

## కడప పార్లమెంటు సమాచార సేకరణ కమిటీ సభ్యులుగా ఆలూరు ముని జగదీష్


ప్రజా భూమి ప్రతినిధి–పులివెందుల



కడప పార్లమెంటు సమాచార సేకరణ కమిటీ సభ్యులుగా పులివెందులకు చెందిన జనసేన పార్టీ నాయకులు ఆలూరు ముని జగదీష్ బాబు ఎన్నికయ్యారు. ఈ మేరకు జనసేన పార్టీ కార్యాలయం నుంచి నియామకాలు అందాయి. ఈ సందర్భంగా గురువారం జగదీష్ మాట్లాడుతూ జనసేన పార్టీ తన మీద నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు పార్టీ కోసం సాయశక్తులా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ పదవి రావడానికి సహకరించిన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, కడప జిల్లా పార్లమెంటు అబ్జర్వర్ సి. మధుసూదన్ రెడ్డి , జిల్లా లోని జనసేన నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గిత్తల పోటీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన గిత్తకు,యజమానికి సన్మానం

ప్రజా భూమి ప్రతినిధి–పులివెందుల



వేముల మండలంలోని భూమయ్యగారిపల్లె వద్ద ఉన్న గట్టు లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయ వద్ద గిత్తల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీల లో అఖండ సినిమాలో షూటింగ్ లో పాల్గొన్న గిత్త పాల్గొనడం జరిగింది. ఈ గిత్త ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది ఈ పోటీలలో. పోటీలో పాల్గొన్న అఖండ మూవీ లో గిత్తకి,గిత్త యజమానికి వేముల . జడ్పిటిసి బయపు రెడ్డి, వేంపల్లి ఇంచార్జ్ రవి , ఈసీఐఎ జనరల్ మేనేజర్ సుమన సర్కార్ , సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీలలో ప్రత్యేక ఆకర్షణ గా నిలిచిన గిత్త పాల్గొన్నందుకు చాలా ఆనందంగా ఉందని, అలాగే భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండాల ని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డి జి ఎం కిషోర్ భగత్ ,ప్రభాస్ రంజన్ , మైన్స్ మేనేజర్ శ్రీను,కోటేశ్వర రావ్ ,యు సి ఐ ల్ వాసు, ఎలవర్సన్,కృపాకర్, జె. న్ . టీ. యు. ప్రిన్సిపాల్ విష్ణు వర్ధన్ ,సాయి,వినోద్,గౌతం,సాంబశివ రెడ్డి పాల్గొన్నారు.

# రూ. 9.86 కోట్లతో 16 వ్యసన విముక్తి కేంద్రాల అభివృద్ధి

- వైజాగ్, విజయవాడ, కడపలోని కేంద్రాలను 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ'లుగా గుర్తింపు
- యుద్ధప్రతిపాదికన జిల్లాల వారీగా ఉద్యోగ ఖాళీల భర్తీ
- గడిచిన 2 నెలల్లో 57 పోస్టుల భర్తీలి
- ముగింపు దశకు చేరుకున్న మరో 123 పోస్టుల భర్తీ చర్యలు
- మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి–అమరావతి

రాష్ట్రంలోని 16 వ్యసన విముక్తి కేంద్రాలను (డి–అడిక్షన్) రూ.9.86 కోట్లతో అభివృద్ధి చేయబోతున్నామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఈ కేంద్రాల్లో అవసరమైన నిర్మాణాలు చేపట్టేందుకు, బయో–ఫీడ్ బ్యాక్ మెషిన్, ఈసీజీ మెషిన్ వంటి ఇతర సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న కేంద్రాల్లో మూడింటిని పూర్తిస్థాయిలో అన్ని సౌకర్యాలతో 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ'లుగా తీర్చి దిద్దుతామని చెప్పారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవం (శుక్రవారం, 26న) సందర్భాన్ని పురస్కరించుకుని మంత్రి శీ సత్యకుమార్ నేడొక ప్రకటన జారీచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం 25 వ్యసన విముక్తి కేంద్రాలు నడుస్తున్నాయి. మద్యం, గంజాయి, నల్ల మందు, మత్తు ఇంజెక్షన్లు తీసుకోవడం, పీల్చడం, ఇతర వ్యసనాలకు అలవాటుపడిన వారు వాటికి దూరంగా ఉండేందుకు ముందుకువస్తే ఈ కేంద్రాల్లోని వైద్యులు చికిత్స అందిస్తున్నారు. అర్హత కలిగిన వారు వ్యసనపరులకు కౌన్సెలింగ్ ఇస్తున్నారు. ఈ కేంద్రాల్లోని అవసరాలకు 346 పోస్టులు భర్తీ చేయాల్సి ఉండగా 2024 నాటికి 200కి పైగా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన అనంతరం పోస్టుల భర్తీ ప్రక్రియ మొదలైంది. ఇప్పటివరకు 57 పోస్టుల్ని భర్తీచేయగా ఇందులో వైద్యులు, కౌన్సెలర్లు, నర్సులు, వార్డు బాయ్ లు, యోగా థెరపిస్ట్, ఇతర పోస్టులు ఉన్నాయి. మరో 123 పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ల జారీ జరిగి, భర్తీ ప్రక్రియ వివిధ దశల్లో ఉంది. సాధ్యమైనంత త్వరగా ఈ నియామకాలు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఇవి కాకుండా మరో 52 పోస్టుల భర్తీకి సంబంధిన ఫైళ్లు సదరు జిల్లాల కలెక్టర్ల పరిశీలనలో ఉన్నాయి. ఈ పోస్టుల భర్తీకి కూడా నోటిఫికేషన్లు జారీ చేయాలని సదరు జిల్లాల కలెక్టర్లకు తెలియచేశామని మంత్రి తెలిపారు. ప్రతి కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ పోస్ట్ తో కలిపి 14 పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది.

కర్నూలు, తిరుపతి, గుంటూరు, శ్రీకాకుళం, నంద్యాల, తూర్పుగోదావరి, ప్రకాశం, అనకాపల్లి, పశ్చిమ గోదావరి, పల్నాడు, చిత్తూరు, శ్రీ సత్యసాయి, బాపట్ల, విశాఖ, ఎన్టీఆర్, కడపలోని వ్యసన విముక్తి కేంద్రాలను వ్యసనపరులకు అన్ని రకాల చికిత్స, కౌన్సెలింగ్ ఇచ్చేందుకు వీలుగా రూ.9.86 కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు వైద్య, ఆరోగ్య శాఖ జాయింట్ సెక్రటరీ రోణంకి గోపాలకృష్ణ తెలిపారు. ఇందులో రూ.8 కోట్లను నిర్మాణాలు, ఫర్నిచర్, ఇతర అవసరాలకు వినియోగిస్తామని తెలిపారు. మిగిలిన నిధులతో బయోఫీడ్ బ్యాక్ మెషిన్, ఇతర సౌకర్యాలు కల్పిస్తామన్నారు. బయోఫీడ్ బ్యాక్ మెషిన్ ఖరీదు రూ.2.50 లక్షలు. దీనిని వ్యసనపరుల్లో ఉండే మానసిక ఒత్తిడి, కుంగుబాటు తగ్గించేందుకు వినియోగిస్తారని తెలిపారు. ఈ నిధులు ఎక్సైజ్ శాఖలో ఉన్న 'సెస్' ఫండ్ నుంచి వస్తాయని తెలిపారు. విశాఖపట్నం, విజయవాడ, కడపలోని కేంద్రాలను 'సెంటర్ ఫర్ ఎక్సలెన్సీ'లుగా గుర్తించే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని తెలిపారు. ఈ కేంద్రాలను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీగా గుర్తిస్తే అక్కడ మరిన్ని సదుపాయాలు సమకూరతా యన్నారు. ఇతర కేంద్రాల నుంచి ఉన్నత చికిత్స నిమిత్తం బాధితులను విజయవాడ, విశాఖ కడప కేంద్రాలకు పంపుతారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన అనంతరం గంజాయి విక్రయాలపై ఉక్కుపాదం పెట్టింది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2025–26)లో ఓపీ ద్వారా 44,860 మంది ఉచితంగా సేవలు పొందారని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ విష్ణువర్ధన్ తెలిపారు. అలాగే 3,255 మంది ఇన్‌పేషెంట్లుగా చేరారు. 2026–27 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి మే వరకు ఓపీ ద్వారా 12,161, ఐపీ ద్వారా 1,018 మంది సేవలు పొందారని తెలిపారు. వీరిలో గంజాయి అలవాటు నుంచి బయటపడేందుకు చికిత్స కోసం వచ్చిన వారు 253 మంది ఉన్నారని తెలిపారు. 2025–26లో ఓపీ ద్వారా కర్నూలు జిల్లాలో అత్యధికంగా 5,222 మంది చికిత్స పొందారు. తిరుపతి, గుంటూరు, శ్రీకాకుళం, పాడేరు, రాజమహేంద్రవరం, కాకినాడ ఆసుపత్రుల్లోని కేంద్రాల ద్వారా గత ఆర్థిక సంవత్సరంలో 4వేల నుంచి 3వేల మధ్య చికిత్స పొందారు.

# వ్యాపారవేత్తలుగా ఎదగాలనే సంకల్పమే విజయానికి తొలి అడుగు

- జిల్లా కలెక్టర్ డీకే బాలాజి
- నేషనల్ ఎస్సీ ఎస్టీ హబ్ ఆధ్వర్యంలో వ్యాపారవేత్త ఆశావహులకు అవగాహన కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి–మచిలీపట్నం




వ్యాపారవేత్తలుగా ఎదగాలనే సంకల్పమే విజయానికి తొలి అడుగని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ పథకాలు, రుణాలు, సబ్సిడీలను సద్వినియోగం చేసుకుని యువత, మహిళలు స్వయం ఉపాధి రంగంలో ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి పిలుపునిచ్చారు. వ్యాపార ఆలోచనతో పాటు పట్టుదల, నిరంతర కృషి ఉంటే చిన్న స్థాయి ప్రయత్నాలు సైతం పెద్ద విజయాలుగా మారుతాయని ఆయన పేర్కొన్నారు.గురువారం మచిలీపట్నం నగరంలోని ఎన్ కన్వెన్షన్ హాల్లో నేషనల్ ఎస్సీ–ఎస్టీ హబ్ ఆధ్వర్యంలో వ్యాపారవేత్త ఆశావహులకు పరిశ్రమల ఏర్పాటు, ప్రభుత్వ పథకాలు, రుణాల మంజూరు, మార్కెటింగ్ తదితర అంశాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశం, సమాజం, ఒక ప్రాంతం అభివృద్ధి చెందాలంటే విద్యతో పాటు వ్యాపార స్ఫూర్తి కూడా ఎంతో అవసరమని అన్నారు. మన దేశంలో ప్రతిభ, అవకాశాలు ఉన్నప్పటికీ వ్యాపారవేత్తలుగా మారాలనే ఆలోచన చాలామందిలో లేకపోవడం ప్రధాన సమస్య అని కలెక్టర్ అన్నారు. ఉద్యోగాలకే పరిమితం కాకుండా కొత్త ఉత్పత్తులు, సేవలను అందిస్తూ ఇతరులకు ఉపాధి కల్పించే దిశగా యువత ముందుకు రావాలని సూచించారు. వ్యాపారవేత్తగా మారాలనే సంకల్పం వచ్చిన క్షణం నుంచే విజయానికి సగం దూరం చేరుకున్నట్టేనని పేర్కొన్నారు. అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ పెట్టుబడులు, నైపుణ్యాలు, మార్కెట్ అనుసంధానం ద్వారా ప్రగతి సాధించవచ్చున్నారు.వ్యాపారం ప్రారంభించేందుకు పెద్ద పెట్టుబడులు లేదా ఉన్నత విద్య మాత్రమే అవసరం కాదని, సంకల్పం, కృషి, పట్టుదల ముఖ్యమని చెప్పారు. ముంబైలో ఏడుగురు మహిళలు చిన్న స్థాయిలో ప్రారంభించిన లిజ్జత్ పాపడ్ సంస్థ నేడు వేల కోట్ల టర్నోవర్ కలిగిన సంస్థగా ఎదిగిన విషయాన్ని ఉదాహరణగా వివరించారు.జిల్లాలో వ్యాపారవేత్తలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. వ్యాపార ఆలోచనలు కలిగిన మహిళలు, యువతను గుర్తించి వారికి రుణాలు, శిక్షణ, మార్కెటింగ్ అవకాశాలు కల్పించేందుకు 'బయ్యర్––సెల్లర్ మీట్స్' నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రారంభంలో 200 మందితో చేపట్టాలని భావించిన ఈ కార్యక్రమానికి ప్రస్తుతం 738 మందికి పైగా ఆసక్తి చూపుతున్నారని వెల్లడించారు. వ్యాపారంలో సవాళ్లు సహజమని, విఫలమయ్యామనే భయంతో వెనుకడుగు వేయకుండా నిరంతరం ప్రయత్నిస్తే తప్పక విజయాన్ని సాధించవచ్చని అన్నారు.పీఎంఈజీపి, పీఎంఎఫ్ఎంఈ వంటి పథకాల ద్వారా ప్రభుత్వం భారీ రాయితీలు, సబ్సిడీలు, రుణ సదుపాయాలు అందిస్తున్నదని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం 'వన్ ఫ్యామిలీ –– వన్ ఎంట్రప్రెన్యూర్' లక్ష్యంతో ప్రతి కుటుంబంలో కనీసం ఒక వ్యాపారవేత్తను తయారు చేయాలని కృషి చేస్తున్నదన్నారు. వ్యాపార ఆలోచనలు కలిగిన వారికి అవసరమైన మార్గదర్శకత్వం, రుణాలు, మార్కెట్ అనుసంధానం వంటి సహాయ సహకారాలను ప్రభుత్వం అందించడానికి సిద్ధంగా ఉందని, అయితే వ్యాపార ప్రణాళిక రూపొందించి ముందడుగు వేయాల్సింది యువత, మహిళలేనని కలెక్టర్ స్పష్టం చేశారు. అవకాశాలను అందిపుచ్చుకుని స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఐసీసీ సౌత్ జోన్ ప్రెసిడెంట్ రామారావు, నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ వి సురేష్ బాబు, నేషనల్ ఎస్సీ ఎస్టీ హబ్ ఏపీ తెలంగాణ జీఎం ఎస్ సురేష్, బీడీఎల్ డీజీఎం మెహర్ రత్నాకర్, ఎంఎస్ఎమ్ఈ డిఐ చంద్రమౌళి, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఆర్ వెంకట్రావు, ఆశావాహ వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ నుండి ప్రభుత్వ పాఠశాలల్లో లక్షకు పైగా విద్యార్థుల చేరిక

- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, అభ్యసన ఫలితాలపై దృష్టి సారించాలి
- ప్రాథమికోన్నత పాఠశాలల్లో గరిష్ట సామర్థ్యానికి విద్యార్థుల ప్రవేశాలు
- ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజుల నియంత్రణపై అధ్యయనం చేయండి
- సెప్టెంబర్ 5 నుంచి 9,10 తరగతి విద్యార్థులకు ఏఐ ట్యూటర్ విధానం
- పాఠశాల విద్యపై సమీక్షలో మంత్రి నారా లోకేష్

ప్రజాభూమి ప్రతినిధి–ఉండవల్లి

ప్రభుత్వ పాఠశాలల్లో ఈ ఏడాది విద్యార్థుల హాజరు, అభ్యసన ఫలితాలపై దృష్టిసారించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో పాఠశాల విద్యపై అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని ప్రైవేటు స్కూళ్లనుంచి... ప్రభుత్వ పాఠశాలలకు ఈ ఏడాది 1,06,000 వేల మంది విద్యార్థులు కొత్తగా ప్రవేశాలు పొందారని ఈ సందర్భంగా అధికారులు వివరించారు. ముఖ్యంగా ప్రాథమికోన్నత పాఠశాలలు 7,620 ఉండగా.. 3,515(46.13%) పాఠశాలల్లో గరిష్ట సామర్థ్యం మేర విద్యార్థుల ప్రవేశాలు పొందారని చెప్పారు. విద్యారంగంలో సంస్కరణల ఫలితంగానే విద్యార్థుల ప్రవేశాలు పెరిగాయన్నారు. ఈ ఏడాది 159 పాఠశాలలు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలుగా రూపాంతరం చెందాయని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజుల నియంత్రణపైనా సమావేశంలో చర్చించారు. అధిక ఫీజుల నియంత్రణకు ఇతర రాష్ట్రాలు అవలంబిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. ఈ ఏడాది సెప్టెంబర్ 5 నుంచి ఫేజ్–1 కింద 175 లీప్ పాఠశాలల్లో 9,10 తరగతుల విద్యార్థులకు మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులకు సంబంధించి ఏఐ ట్యూటర్ విధానాన్ని ప్రి పైలట్ ప్రాజెక్ట్ గా చేపట్టనున్నట్లు అధికారులు వివరించారు. భవిష్యత్ లో క్లిక్కర్స్ కు ఏఐ ట్యూటర్ ను అనుసంధానించాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు. ఐఈఆర్ పీఎస్ రెగ్యులరైజేషన్, హై స్కూల్ ప్లస్ లలో గెస్ట్ లెక్చరర్ల రిక్రూట్ మెంట్ అంశంపైనా సమావేశంలో చర్చించారు.

త్వరలో అమరావతిలో సెంట్రల్ లైబ్రరీ నిర్మాణానికి శంకుస్థాపన

అమరావతిలో స్టేట్ సెంట్రల్ లైబ్రరీతో పాటు విశాఖలో డిస్ట్రిక్ట్ సెంట్రల్ లైబ్రరీ, మంగళగిరిలో స్కిల్ ఎక్స్ లెన్స్ సెంటర్ ఏర్పాటుపైనా సమావేశంలో చర్చించారు. ఇందుకు సంబంధించిన భవన నమూనాలను మంత్రి పరిశీలించి పలు సూచనలు చేశారు. వచ్చే నెలలో అమరావతిలో స్టేట్ సెంట్రల్ లైబ్రరీకి శంకుస్థాపనకు ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు వివరించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి (ఇన్ ఛార్జి) శ్యామలరావు, పాఠశాల విద్య డైరెక్టర్ తమీమ్ అన్సారియా, విద్యా మౌలిక సదుపాయాల సంస్థ ఎండి దీవెన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సజావుగా సర్ ప్రక్రియ..

- బీఎల్‌వోల ద్వారా 11,88,794 ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి–విజయవాడ



ప్రజాస్వామ్య వ్యవస్థ స్ఫూర్తికి అనుగుణంగా జిల్లాలో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను నిష్పక్షపాతంగా, సజావుగా జరుగుతోందని.. ఇంటింటి సర్వేలో పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లాలో సుశిక్షితులైన 1,792 మంది బీఎల్‌వోలు ఉన్నారని.. వీరిద్వారా ఇంటింటిని సందర్శించి ఎన్యూమరేషన్ ఫారాలు అందజేస్తున్నట్లు, నింపిన ఫారాలను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు మొత్తం 11,88,794 (69.38 శాతం) ఎన్యూమరేషన్ ఫారాలు అందజేయడం జరిగిందన్నారు. తిరువూరులో 1,76,205 (84.43 శాతం), విజయవాడ పశ్చిమ 1,31,176 (51.05 శాతం), విజయవాడ సెంట్రల్ 1,48,739 (53.54 శాతం), విజయవాడ తూర్పు 1,35,731 (50.32 శాతం), మైలవరం 2,24,230 (78.63 శాతం), నందిగామ 1,88,305 (90.76 శాతం), జగ్గయ్యపేట 1,84,408 (88.85 శాతం) మేర ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేసినట్లు వివరించారు. అదేవిధంగా జిల్లా మొత్తంమీద 1,10,805 ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ పూర్తయినట్లు తెలిపారు. బీఎల్‌వోలు, అధికారులు ఈసీఐ నియమనిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించాలని, ఎలాంటి ప్రభావాలకు తావులేకుండా నిష్పక్షపాతంగా నిబద్ధతతో సర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేయడంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. అర్హులను ఓటరు జాబితాలో ఉండేలా చేయడంతోపాటు అనర్హులు, మృతులు, శాశ్వతంగా వలసవెళ్లిన వారు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల పేర్లు ఉండటం వంటి వారి ఓట్లను తొలగించి స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన ఓటర్ల జాబితా లక్ష్యంగా చేపట్టిన ఈ సర్ ప్రక్రియలో ప్రజలు చైతన్యవంతంగా పాల్గొనాలని.. ఎన్యూమరేషన్ ఫారాలను నింపి సంబంధిత బూత్‌స్థాయి అధికారులకు త్వరితగతిన అందజేసి, ఈ బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు.